సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 27 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 297
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం బ. దశమి సా.4.15 వరకు, పుష్యమి తె.4.38, వర్జ్యం మ.12.05 నుంచి 1.44 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.19 నుంచి 1.07 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



● మెటల్స్, ఆటో స్టాక్స్ మద్దతుతో పుంజుకున్న మార్కెట్లు ● 666 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 212 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

5 లో

## తిరుపతి జిల్లాలో మాలి బృందం పర్యటన



● ఆగ్రో ఎకాలజీ నిపుణులతో పాటు మాలి వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు ● 70 శాతం వరి పంట సాగులో ఉంది ● మిగిలిన 30% వేరుశనగ మామిడి కూరగాయ పంటలు రసాయనాలపై శిక్షణ

6 లో

## లక్ష కోట్లు ఖర్చు పెట్టినా కూలిపోయింది

● నెల రోజుల్లో హెల్త్ కార్డులు ● కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలు ఎందుకు పెరిగాయి ● 1, 47,000 కోట్లతో కడితే ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు ● కాళేశ్వరం కట్టడం పూర్తయింది, కూలడంకూడ పూర్తయింది ● ఇరిగేషన్ ఇంజనీర్లు క్రింది స్థాయి వరకు వెళ్లడం లేదు ● ఇరిగేషన్ అధికారులపై కీలక వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా.. అది కళ్ల ముందే కూలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జలసౌధలో ఏఈఈలకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం, దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి గురువారం పాల్గొన్నారు.



2 లో

### శిక్ష తప్పదు



● రిటైర్ అయినా రికవరీ చేయిస్తా ● అధికారులను హెచ్చరించిన కేటీఆర్

7 లో

### ప్రతి మహిళకూ గృహహింస చట్టం



6 లో

● మతం, సామాజిక నేపథ్యంతో సంబంధం లేదు ● ప్రతి మహిళ హక్కులను పరిరక్షిస్తుంది ● వర్తిస్తుందని స్పష్టం చేసిన సుప్రీం ధర్మాసనం

## ఆకాంక్షలు నెరవేర్చేలా పరమ్ రుద్ర

● సైన్స్ ఆవిష్కరణలు, టెక్నాలజీ అభివృద్ధికే కాదు ● పరమ్ రుద్ర సూపర్ కంప్యూటర్లను ఆవిష్కరించిన ప్రధాని మోడీ ● వాన రాకను పక్కాగా చెప్పే అర్కా, అరుణిక ● ఇకపై మరింత కచ్చితత్వంతో వాతావరణ సూచనలు ● ఎక్కడ ఎంత వాన పడుతుందో గంటల ముందే పక్కాగా వెల్లడించే అవకాశం



6 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## ఆపరేషన్ 'మూసీ'జోరు

● ఆక్రమణలు తొలగించిన వెంటనే సుందరీకరణ పనులపై ప్రభుత్వం దృష్టి ● మూసీ నిర్వాసితుల గుర్తింపు కోసం కొనసాగుతున్న సర్వే ● పునరావాసం కోసం పేదల వివరాల సేకరించే పనిలో పడ్డ అధికారులు

ఆపరేషన్ మూసీ పనులు జోరందుకున్నాయి. మూసీ ప్రక్షాళనపై రాష్ట్ర సర్కార్ స్పీడ్ పెంచింది. మూసీ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించిన వెంటనే సుందరీకరణ పనులపై ప్రభుత్వం దృష్టిసారించింది.



7 లో

## హైడ్రా దూకుడు పేదలపై వద్దు

● 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇళ్లు అక్రమమని అంటే ఎలా ● సర్కార్ వారి ఇళ్లు కూడా కూల్చివేస్తే ఆ బాధ ఎవరికి చెప్పుకోవాలి ● రుణ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవద్దు ● సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ

సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. హైడ్రా దూకుడు పేదలపై కాకుండా బాధితులతో చర్చించండని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఇతర భాగస్వామ్య పక్షాలను పరిగణలో తీసుకోండని, 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇళ్లు అక్రమమని సర్కార్ కూల్చివేస్తే వారి బాధ ఎవరికి చెప్పుకోవాలన్నారు కిషన్ రెడ్డి. అక్రమంగా భూములు అమ్మినవారినీ బాధ్యులను చేయాలి,



2 లో

## త్వరలో తెలంగాణలో మరో ఎన్నిక




● కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల పోటాపోటీ ● కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ గ్రాడ్యుయేట్ సెగ్మెంట్‌పై పార్టీల నజర్

వివరాలు-7లో

### అంతా ఇంతే!




కార్డుల గ్యారంటీ అంటే ఇదేనేమో

## కమలా హారిస్‌దే విజయం



● 11వ సారి అమెరికన్ బ్రహ్మం జోస్యం ● వాస్తవరూపం దాల్చిన లిచ్ట్‌మాన్ వేసిన 10 అంచనాలు

వివరాలు-6లో

## తెలంగాణలో రెండు రోజులు వానలు

● కొన్ని చోట్ల తేలికపాటి, మరికొన్ని చోట్ల భారీ వర్షాలు ● అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ కేంద్రం



7 లో

తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని హెచ్చరించింది.

## బీసీ కుల సంఘాల బహుజన వాదానికి పద్మశాలీలు ముందడుగు



3 లో

● తెలంగాణ రాష్ట్రంలో చివరి సీఎం రేవంత్ రెడ్డే ● కుల గణన ప్రక్రియ ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రమే నిర్వహించాలి ● 2028లో బీసీలే ముఖ్యమంత్రి ● స్థానిక సంస్థల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు పెంచాలి ● బీసీల హక్కుల సాధనకై ఆర్. కృష్ణయ్య రాజీనామా చారిత్రాత్మకం ● బడుగుల అడుగులకై నాడు బాపూజీ మొదలు నేడు పద్మశాలి సమాజం ముందుంటుంది

## కర్ణాటకలో సీబీఐ విచారణకి చెక్



6 లో

● సీబీఐకి సమ్మతిని విత్ డ్రా చేసుకున్న కర్ణాటక ప్రభుత్వం ● ముడా స్కామ్ వేళ కేబినెట్ కీలక నిర్ణయం ● సీఎం సిద్ధరామయ్యపై విచారణకు ఆదేశించిన కోర్టు ● సీబీఐతో దర్యాప్తు చేయాలని బీజేపీ డిమాండ్ ● బీజేపీ డిమాండ్ నేపథ్యంలో కేబినెట్ కీలక నిర్ణయం

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
27 సెప్టెంబర్ 2024


# దేశవ్యాప్తంగా ఓపిఎస్ అమలు చేయాలి

- సోమనాథం కమిటీ రిపోర్టును బహిర్గతం చేయాలి
- ఎన్. ఎం.ఓ.పి.యెస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఆధ్వర్యంలో ఆగస్టు 24న కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిన ఏకీకృత పెన్షన్ విధానం యూపీఎస్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ గురువారం దేశవ్యాప్తంగా 400 కు పైగా జిల్లాల్లో పెన్షన్ ఆక్రోష్ మార్చ్ పేరిట నిరసనలు వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లో ఉద్యోగ ఉపాధ్యాయులు తమ నిరసనను నల్ల బ్యాడ్జీ లద్వారా, విరమకాల సమయంలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని బీమా భవన్ లో ఎన్ ఎం ఓ పి ఎస్ సెక్రటరి జనరల్ స్థిత ప్రజ్ఞ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ ఉద్యోగి తన ఉద్యోగ జీవితంలో నెలసరి జీతం నుంచి 10 శాతాన్ని ,అదేవిధంగా ప్రభుత్వం వాటా 18.5% మొత్తం 28.5% ఎన్.పీ.ఎస్ ట్రస్ట్ కు జమ చేయాల్సి ఉంటుంది.

ఉద్యోగి రిటైర్ ఐనప్పుడు తన ప్రాన్ అకౌంట్ లో జమ కూడిన మొత్తాన్ని ఎన్. పి.యెస్ ట్రస్ట్ సరెండర్ చేస్తేనే, తర్వాత తనకు 48-50 శాతం బేసిక్ తో కూడినటువంటి పెన్షన్ లభిస్తుంది.

ఇది ఉద్యోగి తన సామాజిక భద్రత ను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఈ యూ.పి.యెస్ విధానం వల్ల ఏర్పడుతుందని, ఉద్యోగి తన యవ్వనన్నంత దార పోసిన ఉద్యోగ జీవితం ప్రజా సేవ సర్వీస్ రంగానికి ఉపయోగిస్తే, కుటుంబానికి పెన్షన్ తో సామాజిక భద్రత ఇవ్వాల్సిన ప్రభుత్వం, పెన్షన్ కొనుక్కునే విధంగా తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యుపిఎస్ విధానానికి మూలమైన సోమనాథన్ కమిటీ రిపోర్టును బహిర్గతం చేయాలని ,పబ్లిక్ డొమైన్లో ఈ రిపోర్టును ఉంచాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఆర్టిఐ ద్వారా కమిటీ రిపోర్ట్ అడగగా, సమాధానంగా బహిరంగపరచలేము అనేటువంటి సమాధానం ఆర్థిక శాఖ ఇవ్వడం ఉద్యోగ ఉపాధ్యాయులని విస్మయానికి గురిచేసిందని స్థితప్రజ్ఞ అన్నారు.



## లక్ష కోట్లు ఖర్చు పెట్టినా..
# కాళేశ్వరం కూలిపోయింది

- నెల రోజుల్లో హెల్త్ కార్డులు
- సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా.. అది కళ్ల ముందే కూలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జలసౌధలో ఏఈఈలకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం, దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి గురువారం పాల్గొన్నారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటే మొత్తం సాగునీటి పారుదల శాఖే ఉండదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల భావోద్వేగం వ్యవసాయం, నీరు. సాగునీటి పారుదల శాఖలో పని అంటే ఉద్యోగం కాదు.. ఓ భావోద్వేగం. ఇంజినీర్లు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లాలి. ప్రజల సమస్యలు తెలుసుకోవాలి" అని రేవంత్ సూచించారు. ప్రజలందరికీ నెల రోజుల్లోనే హెల్త్ కార్డులు అందజేస్తామని రేవంత్ వెల్లడించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేయబోతున్నాం. ప్రజల మెడికల్ హిస్టరీ వైద్యులకు అందుబాటులో ఉండేలా చూస్తాం. క్యాన్సర్‌తో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందరికీ వైద్యం అందేలా చూడటం మనందరి బాధ్యత. వైద్య ఖర్చుల్లో ఎక్కువగా టెస్టులే ఉంటున్నాయి. క్యాన్సర్ మహమ్మారితో చాలా మంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. మహమ్మారి చికిత్స పేదలకు భారమవుతోంది. రాష్ట్రంలో క్యాన్సర్ వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎవరైనా ఆసుపత్రికి వెళ్తే తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోగ్య గుర్తింపు కార్డులు లేకపోవడం వల్లే తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. అందుకే రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజ్ చేసేందుకు చర్యలు తీసుకున్నాం" అని రేవంత్ తెలిపారు.

# హైడ్రా దూకుడు పేదలపై వద్దు

- 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇళ్లు అక్రమమని అంటే ఎలా
- సర్కార్ వారి ఇళ్లు కూల్చివేస్తే ఆ బాధ ఎవరికి చెప్పుకోవాలి
- రుణ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవద్దు
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. హైడ్రా దూకుడు పేదలపై కాకుండా బాధితులతో చర్చించండని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఇతర భాగస్వామ్య పక్షాలను పరిగణలో తీసుకోండని, 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇళ్లు అక్రమమని సర్కార్ కూల్చివేస్తే వారి బాధ ఎవరికి చెప్పుకోవాలన్నారు కిషన్ రెడ్డి. అక్రమంగా భూములు అమ్మినవారినీ బాధ్యులను చేయాలి, వారి పై చర్యలు తీసుకోవాలని, రాత్రికి రాత్రి కట్టుబట్టలతో రోడ్డునపడేస్తే వాళ్ల బతుకులు ఏమై పోతాయన్నారు. పాలకుల, అధికారుల అవినీతి, ఓటుబ్యాంకు రాజకీయాల కారణంగా పేదలు, మధ్యతరగతి ప్రజల నుంచి దళారులు దోచుకున్నారని, అన్ని అనుమతులున్న భవనాలను నేలమట్టం చేయడం బాధకరమన్నారు కిషన్ రెడ్డి.

జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ ఇచ్చే అనుమతులను తప్పు అని హైడ్రా ఎలా నిర్ణయిస్తుందని, మూసీ పరివాహ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వేలాది మంది జీవనోపాధి ఇక్కడే ఉంటుందన్నారు. దుందుడుకు విధానాలతో ముందుకు వెళ్లవద్దని లేఖలో రేవంత్ కు సూచించారు కిషన్ రెడ్డి. అంతేకాకుండా బ్యాంకులకు, బ్యాంకింగ్ యేతర ఆర్థిక సంస్థలు రుణ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవద్దు. కూల్చివేతలతో ప్రజలు ఆందోళనలో ఉన్నారని లేఖలో పేర్కొన్న కిషన్ రెడ్డి. ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలితో గందరగోళానికి గురవుతున్నారు. అధికారులు ఎలాంటి ప్రకటనలు జారీ చేయకుండా ఆదేశాలివ్వాలని కోరిన కిషన్ రెడ్డి. మీరు తీసుకునే నిర్ణయం అందరికీ న్యాయం జరిగేలా ఉండాలని రేవంత్ కు సూచించిన కిషన్ రెడ్డి. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందని పక్షంలో అవకాశం ఉన్నచోట పేదలు తమ కష్టాన్ని దారబోసి ఇళ్లను నిర్మించుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేసిన మోసానికి గురయ్యారు. సహజ న్యాయసూత్రాలను ప్రభుత్వం పాటించడం లేదు. ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను మేం సమర్థించం. ఆక్రమణలపై, అక్రమ నిర్మాణాలపై. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా చర్యలు ఉండాలన్నదే మా ఉద్దేశ్యం. హడావుడి చేసి, నిత్యం వార్తల్లో ఉండేందుకే ప్రభుత్వం అక్రమ నిర్మాణాల కూల్చివేతలు.' అని కిషన్ రెడ్డి అన్నారు.


# ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ రేవంత్ సారూ?

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ఆరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వాటిలో కొన్ని అమలు చేసి మరికొన్ని పెండింగ్లో పెట్టింది. ఒకరకంగా చెప్పాలంటే మహిళల ఓట్లతోనే పాలనా పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్, వారికి ఎన్నికల సందర్భంలో ఓ ముఖ్యమైన హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే ఆడబిడ్డల పెండ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టింది. మహాలక్ష్మి పథకం కింద రూ.లక్ష, తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2500, పింఛన్ రూ.4000 ఇస్తామని పలు సందర్భాల్లో హస్తం పార్టీ ప్రకటించింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మిన ఆడబిడ్డలు ఆ పార్టీకి అధికారం కట్టబెడితే 9 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు మహాలక్ష్మి పథకం హామీ అమలు దిశగా అడుగులు వేయలేదు. ఇటీవల డిసెంబర్ 7 తర్వాత మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నా. ఏ మూలనో మహిళలకు నమ్మశక్యం కావడం లేదు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అంటే గడిచిన 10 నెలల కాలంలో వేలాది మంది ఆడబిడ్డల వివాహాలు జరిగాయి. మరి వారందరికీ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తరా అనే సందేహాలు కలుగుతున్నాయి. ఇటు నగదు, అటు బంగారం అంటే ఆర్థిక భారంతో కూడుకున్నది అని, అసలే బంగారం రేటు విపరీతంగా పెరుగుతున్నదని, వీటన్నిటిని భరిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందన్నది అనుమానమేనని రాజకీయ విశేషకులు అంటున్నారు.

ఏదో మార్పు వస్తుందని తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెంవేరుస్తుందని ఆ పార్టీని గెలిపిస్తే ఇప్పుడు మొత్తానికే హామీల ఉసెత్తడం లేదని ఆడబిడ్డలు మండిపడుతున్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అని చెప్పి దానినీ తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారని, కేవలం ఆర్డినరీ, ఎక్స్ప్రెస్లలో తప్ప కనీసం సూపర్ లగ్జరీ బస్సుల్లో అమలు చేయడం లేదని, ఈ పథకాన్నేతూతూ మంత్రంగా అమలు చేస్తున్న కాంగ్రెస్.. ఆర్థికంగా మరింత భారమయ్యే పథకాలను అమలు చేస్తుందా? అని పెదవి విరుస్తున్నారు. అసలే ఆడబిడ్డల పెళ్ళంటే ఆర్థిక భారంతో కూడుకున్న వ్యవహారం. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పడం వారిలో భరోసా నింపింది. సుమారు లక్షన్నరకు పైగా వరకు ప్రభుత్వం నుంచి వస్తాయన్న నమ్మకం కుదిరింది. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా మహాలక్ష్మి పథకం ఉసెత్తకపోవడం నిరుపేద తల్లిదండ్రుల్లో అసహనానికి కారణమవుతున్నది. మహాలక్ష్మి పథకంలో ఇంకో అతి ముఖ్యమైనది రూ.2500 పథకం.. దీని కేసం పేద యువతులు, గ్రుహిణులు వేయికండ్లతో ఎదురు చూస్తున్నారు. నిరుపేద కుటుంబాల్లో పుట్టిన యువతులు తమ తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కాకూడదని, అటు గ్రుహిణులు ఈ పథకం తమ కుంటుంబానికి చేదోడువాదోడుగా ఉంటుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

# తెలంగాణ దేవాదాయ శాఖ అలర్ట్

## ఆలయాల్లో తనిఖీలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ అయిన నేపథ్యంలో తెలంగాణ దేవాదాయ శాఖ అప్రమత్తం అయ్యింది. రాష్ట్రంలో పలు ప్రధాన ఆలయాల్లోని లడ్డూల నాణ్యతపై టెస్టులు చేపట్టింది. ప్రముఖ దేవాలయాల్లోని నెయ్యి, ఇతర పదార్థాల శాంపిల్స్‌ను అధికారులు ల్యాబ్‌కు పంపించారు. అన్ని టెంపుల్స్‌లో తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇకపై ప్రసాదాల తయారీకి విజయ నెయ్యి, పాలనే వాడాలని ఆర్డర్ పాస్ చేసింది దేవాదాయశాఖ. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కావడంతో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. అన్ని ఆలయాల్లో తనిఖీలు చేపట్టాలని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. లడ్డూలు, పులిహోర తయారీలో వాడే నెయ్యి, యాలకుల పొడి, జీడిపప్పు, చక్కెర పాకం, బూందీ ఇతర ముడి సరుకుల నాణ్యతను పరిశీలించాలని అధికారులను తెలంగాణ దేవాదాయ శాఖ ఆదేశించింది. దేవాదాయ శాఖ ఆదేశాలతో ఈవోలు ఆలయాల్లో తనిఖీలు చేపట్టారు. నెయ్యి శాంపిల్స్‌ను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. కొన్ని ఆలయాల్లో ప్రత్యేకంగా టెస్టింగ్ కమిటీల ఆధ్వర్యంలో లడ్డూలను తయారుచేస్తున్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, బాసర, హనుమకొండ భద్రకాళి ప్రసాదాల్లో వినియోగిస్తున్న నెయ్యి, ఇతర పదార్థాలను పరీక్షల కోసం ఇప్పటికే హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు అధికారులు పంపించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రసాదంలో వినియోగిస్తున్న నెయ్యి శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్‌లోని చర్లపల్లిలోని ల్యాబ్‌కు తరలించారు. యాదాద్రిలో పదేళ్లుగా మదర్?డెయిరీ నెయ్యి వాడకం జరుగుతోంది. నెలకు సుమారు 20 వేల నుంచి 25 వేల కిలోల నెయ్యిని వినియోగించడం జరుగుతుంది. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ప్రత్యేక కమిటీని నియమించారు. కాగా తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటన ఎంతటి దుమారం రేపిందో అందరికీ తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. వైసీపీ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. తిరుమలలో కల్తీ నెయ్యి వాడకం, తిరుమలలో అపచారాలు జరిగాయని, అధికార దుర్వినియోగం జరిగిందని తదితర ఆరోపణలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థను( సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సిట్ ప్రత్యేక అధికారిగా గుంటూరు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని సర్కార్ నియమించింది. సిట్ కమిటీలో సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు కొంతమంది పోలీస్ అధికారులకు చోటు కల్పించారు.

## బీసీ కుల సంఘాల బహుజన వాదానికి
# పద్మశాలీలు ముందడుగు

- తెలంగాణ రాష్ట్రంలో చివరి సీఎం రేవంత్ రెడ్డే 2028లో బీసీలే ముఖ్యమంత్రి :తీన్మార్ మల్లన్న
- కుల గణన ప్రక్రియ ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రమే నిర్వహించాలి :ఆర్ కృష్ణయ్య
- స్థానిక సంస్థల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు పెంచాలి: ఈటెల
- బీసీల ఐక్యతను బలగం సినిమాలోని కుటుంబంతో పోల్చిన తీన్మార్ మల్లన్న
- బీసీల హక్కుల సాధనకై ఆర్ కృష్ణయ్య రాజీనామా చారిత్రాత్మకం :యల్ రమణ
- బడుగుల అడుగులకై నాడు బాపూజీ మొదలు నేడు పద్మశాలి సమాజం : బోల్ల శివ శంకర్
- బీసీల ఐక్యత కోసం అన్ని కుల సంఘాలతో జేపీసీ ఏర్పాటు కుల సంఘాల తీర్మానం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ కుల సంఘాల సమైక్యతకు బహుజన వాదానికి పద్మశాలీల ముందడుగు హర్షనీయమని , బడుగుల అడుగులకై నాడు బాపూజీ మొదలు నేడు యావత్ పద్మశాలీల సమాజం కదం తొక్కడం ఉద్యమానికి ఊపిరిఅని బీసీరాజకీయ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల ఐక్యవేదిక ప్రముఖులు ముక్తకంఠంతో పేర్కొన్నారు గురువారం హైదరాబాద్ నారాయణగూడ పద్మశాలి భవనంలో అఖిలభారత పద్మశాలి రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ కుల సంఘాల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎమ్మెల్సీ ఎల్ రమణ, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, లతో పాటు 103 కుల సంఘాలకు పైగా ప్రతినిధులు, పద్మశాలి కుల పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యతకు జాయింట్ యాక్షన్ కమిటీ (జేపీసీ) ని ఏర్పాటు చేయాలని వారంతా తీర్మానం చేశారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఓసిల చివరి సీఎం రేవంత్ రెడ్డి అని రాబోయే 2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు బీసీల రాజ్యాధికారం కోసం బీసీ నాయకులంతా ఐక్యం కాకుంటే బలగం సినిమాలోనీ కుటుంబంల ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు క్షోభిస్తుందని అన్నారు రానున్న ఎన్నికల్లో బీసీ ఓట్లు లేకుండా ఓసీలు గెలుస్తారా అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే రానున్న ఎన్నికల్లో ఓసీలు నాకు ఓట్లు వేయకండి, మీరు కూడా నాల సవాల్ చేస్తారా బీసీ ఓట్లు లేకుండా మీరు గెలుస్తారా అంటూ ఓసి నాయకులకు వేదిక మీద నుండి రాజకీయ సవాల్ విసిరార్. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా బీసీలకు రాజ్యాధికారం దక్కలేదని ఒక్క మారు బీసీ ముఖ్యమంత్రి కాలేదని రాజ్యమేలుతున్నదంత ఓసి లేనని విమర్శించారు.1952 నుండి 2023 వరకు ఐదు మంది బీసీలే ఎమ్మెల్యేలు కావడం బీసీల దౌర్భాగ్యం అని నేడు అసెంబ్లీలో 14 మంది ఓసి మహిళలు ఉన్నారని, ఇప్పటికైనా బీసీలంతా మేల్కొనాలని బీసీల రాజ్యాధికారం కోసం ఐక్యమై పోరాడుదాం అని తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. కులగణన ప్రక్రి యను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిర్వహిం చుకుంటే మంచిదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొన్ని కులాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కేటగిరిలో ఉన్నాయని, ఓ రాష్ట్రంలో ఓసీ అనుకున్న కులం మరో రాష్ట్రంలో బీసీగా పరిగణిం చబడుతున్నందున, జనగణన సంపూర్ణం గా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టి కులాల వారీగా లెక్కలు బయటకు తీయాలని అభిప్రాయపడ్డారు. అలా చేస్తే కోర్టులు కూడా అడ్డు చెప్పే ఆస్కారం ఉండదని, తమిళనాడు ఇష్యూ గురించి చదివిన వ్యక్తిగా చెబుతున్నానన్నారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లా డుతూ.. ప్రస్తుతం మతం, కులం, జాతీయత దాస్తే దాగేవి కావని, ఎవరు ఒప్పు కున్నా ఒప్పుకోకపోయినా ఈ దేశంలో ఇంకా కులం అనేది ఉన్నదనేది వాస్తవమన్నారు. అణగారిన జాతుల హక్కుల కోసం ఆర్. కృష్ణయ్య చేస్తున్న పోరాటాన్ని అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఈటల డిమాండ్ చేశారు. ఈ డిమాండ్కు తాము సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని పార్టీలు మొదట బీసీలకు సముచిత స్థానం కల్పించి చూపించాలన్నారు. తనకు తెలిసి ఈ దేశంలో మొట్టమొదటి సారి ఓబీసీల కేంద్ర మంత్రుల సంఖ్య ఎక్కువ ఉన్నది నరేంద్ర మోడీ కేబినెట్ లోనేనని చెప్పారు. తెలంగాణలో ఇప్పటివరకు ఓబీసీ ముఖ్యమంత్రి కాలేకపోయారన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే తాము ఓబీసీ వ్యక్తిని సీఎం చేస్తామని మోడీ ప్రకటన చేశారని ఈటల గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధనకై ఆర్ కృష్ణయ్య రాజీనామా చారిత్రాత్మకమని ఎమ్మెల్సీ ఎల్ రమణ పేర్కొన్నారు. బీసీల హక్కుల సాధన కోసం అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ నిర్మాణం చేసిన భవనంలో తొలి అడు గువేయడం హర్షణీయమన్నారు, బీసీ హక్కుల సాధన కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బడుగుల ఆత్మగౌరవం కోసం తన పదవిని సైతం తృణప్రాయంగా విడిచిపెట్టిన మహనీయులు కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఆయన ఆశయ సాధనలో మేము సైతం పద్మశాలీలమని ఆయన పేర్కొన్నారు . బీసీల ఐక్యత కోసం నేడు ఏర్పాటు చేసిన సదస్సు తొలి నాంది అని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున బీసీ సదస్సులు ఏర్పాటు చేసి రాజ్యాధికారం దిశగా అడుగులు వేద్దామని బీసీ కుల సంఘ నేతలకు పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధికార ఉద్యమానికి బీసీలంతా ఐక్యం కాకుంటే బాపూజీ ఆత్మకు శోభిస్తుందని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి పేర్కొన్నారు. బీసీల ఐక్యత సాధన కోసం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారని ఆయన ఆశయ సాధనే ధ్యేయంగా పద్మశాలీలంతా బీసీ ఐక్య సాధన లో ముందు ఉంటారని ఆయన పేర్కొన్నారు. బీసీల రాజ్యాధికార ఆశయ సాధనకై పద్మశాలీలంతా ఐక్యతతో కలిసి పోరాడుదాం అని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా ఐక్యంగా ఉండి తమ వాటా సాధించుకుందామని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 103 కుల సంఘాలకు పైగా బీసీ సంఘాలు సమిష్టిగా ఉండి మన హక్కులు సాధించుకుందామని ఆయన పేర్కొన్నారు. 13 కుల సంఘాలకు పైగా పాల్గొన్న కుల సంఘాల నేతలు బీసీల రాజ్యాధికారం కోసం ఒక జేపీసీని ఏర్పాటు చేద్దామని తీర్మానం చేశారు నాయకులంతా బీసీల అణిచివేతకు గురవుతున్నారని బీసీలంతా ఐక్యంగా ఉండి బీసీ రాజ్యాధికార సాధన కోసం కృషి చేద్దామని వారంతా పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముందు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలు సాధించుకుందామని నినాదాలు చేస్తూ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవ్వారి భాస్కర్, వాసాల రమేష్ , బోనం పుర్మిల వనం, దుశ్శాంతల గుంటక రూప కందగట్ల బిక్షపతి, వనం విశ్వనాథం గుర్రం శ్రవణ్ జే ల్లా నరేందర్, బిల్ల దీపిక బొమ్మ ప్రవల్లిక కొక్కుల దయానంద్, మెతుకు సత్యం, సినిమా హీరో వైభవ్, డాక్టర్ మమత, బొమ్మ అమరేందర్, చిన్ని రాకేష్, విజయలక్ష్మి 103 పైగా కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువత భవిత కోసం
# ప్రత్యేక చర్యలు

- ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలు ఏర్పాటు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రదినిధి: తెలంగాణ యువత భవిత కోసం తమ ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. నిరుద్యోగులకు నైపుణ్య విద్య అందించడానికి ఈ ప్రభుత్వం స్కిల్ యునివర్సిటిని ఏర్పాటు చేసిందని ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి జిల్లా కేంద్రములో కూడా స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ 4.0 (స్వల్పకాలిక శిక్షణ) పథకం కింద "స్వచ్ఛత హి సేవా" ఈవెంట్ ను నిర్వహిస్తోంది. గురువారం నాడు యూసుఫ్ గూడ లో జరిగిన "ప్రభుత్వ స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను ఆకర్షించే అగ్రగామి గమ్యస్థానంగా తెలంగాణాను తీర్చిదిద్ది, స్థానికంగాను, విశ్వవ్యాప్తంగాను, సులభంగా ఉద్యోగాలు పొందడానికి కావలసిన ప్రపంచ స్థాయి నైపుణ్యాలను తెలంగాణా యువకుల్లో పెంపొందించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం అని ఇప్పటికే ఈ దిశగా పలు చర్యలు చేపట్టమన్నారు. ఈ ధ్యేయంతో తెలంగాణా ప్రభుత్వం హైదరాబాద్ లో పబ్లిక్ -ప్రైవేటు భాగస్వామ్యంతో "తెలంగాణా నైపుణ్యాలవిశ్వవిద్యాలయాన్ని" స్థాపించిది. ఈ విశ్వవిద్యాలయంలో వివిధ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పే 17 రకాల సర్టిఫికెట్, డిప్లమో, డిగ్రీ కోర్సులను ఏర్పాటు చేసిందని, ఉద్యోగార్జనే ఏకైక లక్ష్యంగా ఈ కోర్సుల బోధనాంశాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మారుస్తున్నామని, ఇందుకు అనుగుణంగా తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకురాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుందన్నారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందగా, ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందేవిధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. 2,324 కోట్ల రూపాయల వ్యయంతో ఐటీఐలను ఏటీసీలుగా మార్చబోతున్నామని ప్రకటించారు. ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయన్నారు. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో తప్పనిసరి



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, డివిజన్, మండల, అధికారులకు ఈరోజు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం ఫైనల్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని కాంగ్రెస్ సర్కార్ ఆదేశించింది. అక్టోబర్ 7వ తేదీలోపు అన్ని ప్రభుత్వ కార్యాల యాల్లో ముఖ్యమంత్రి కొత్త ఫోటో ఏర్పాటు చేయాలని కోరింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, డివిజన్, మండల అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఫోటో నమూనాను కూడా విడుదల చేస్తూ ప్రభుత్వం కార్యాలయాల్లో సీఎం పెట్టా లని తెలిపింది. ఇప్పటికే కొందరు నాయకులు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో లేదనే వాదనపై ప్రభుత్వం స్పందించింది. దీంతో వచ్చే నెల 7వ తేదీ వరకు గడువు ఇస్తూ ఆదే శించింది. అన్ని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కొత్త ప్రభు త్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తి అయిన ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేకపోవడం గమనార్హం.ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అన్ని ప్రభుత్వ కార్యాయాల్లో సీఎం ఫోటో ను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ అక్టోబర్ 7వరకు గడువు ఇచ్చింది.

# పౌరుషానికి ప్రతీక చాకలి ఐలమ్మ

## ఎమ్మెల్యే మదన్‌మోహన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మహిళల ఆత్మాభిమానానికి, ఆత్మగౌరవానికి, తెగువకు ప్రతిరూపం చాకలి ఐలమ్మ పని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం గాంధారీ మండలం పోతంగల్ కలాన్ గ్రామం నందు జరిగిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలపై తిరుగుబాటు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను పోరాట స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు.

## డీజే సౌండ్స్, టపాసుల వాడకంపై
# సీపీ కీలక సమావేశం

- డీజే శబ్దాలపై ఫిర్యాదులు వస్తున్నట్లు వెల్లడి
- అభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్న సీపీ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ర్యాలీలలో డీజే, టపాసులు వాడటంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. నగరంలో డీజేల విషయంలో త్వరలో గైడ్ లైన్స్ జారీ చేస్తామని డీజీపీ జితేందర్ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో... నగర సీపీ ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ... డీజే శబ్దాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, వీటితో వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. డీజే శబ్దాలు ఎక్కువ అవుతుండటంతో గుండె అదురుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నట్లు చెప్పారు. గణేశ్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీలో విపరీతంగా డీజే నృత్యాలు చేస్తున్నారని, పబ్బుల్లో డ్యాన్సులు చేసినట్లే ర్యాలీల్లోనూ చేస్తున్నారని తెలిపారు. డీజే శబ్దాలను కట్టడి చేయాలని చాలా ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు.

అందుకే వివిధ వర్గాలను సమావేశానికి ఆహ్వానించినట్లు చెప్పారు. అందరి నుంచి అభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. నివేదికను పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. డీజే శబ్దాలను అదుపు చేయకుంటే ఆరోగ్యాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు అధికారులు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్, బీఆర్ఎస్ సహా వివిధ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణను సాధించుకున్నాం

తెలంగాణ బ్యూరోప్రతినిధి : హక్కుల సాధన కోసం రజాకార్లు, దొరలను ఎదురించిన గొప్ప ప్రజాస్వామికవాది, వీరవనిత చాకలి ఐలమ్మఅని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జనగామ కలెక్టర్, పార్టీ కార్యాలయంలో ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అత్యంత వెనుక బడిన కులంలో జన్మించిన ఐలమ్మ తన వీరోచిత పోరాటంతో తెలంగాణ బహుజన వర్గాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఐలమ్మ ప్రజా స్వామిక పోరాట స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు.

శ్రీవారికి జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా

# మాధవీలత తిరుపతి దర్శనం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకంపై తెలంగాణ బీజేపీ మహిళా నేత, ఫైర్ బ్రాండ్ మాధవీలత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. హిందువులు పవిత్రంగా స్వీకరించే శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వాడారంటే అది అత్యాచారం కిందకే వస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా వెంకటేశ్వరస్వామికి జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా తిరుమలకు వెళ్లాలని ఆమె నిర్ణయించారు. అందులో భాగంగానే సహచర భక్త బృందంతో కలిసి మాధవీలత తిరుమలకు బయలుదేరారు. వందేభారత్ రైలులో బీజేపీ మహిళా నేత హైదరాబాద్ నుంచి తిరుమలకు పయనమయ్యారు. వేంకటేశ్వరస్వామికి జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా నడక మార్గంలో తిరుమలకు చేరుకుని స్వామివారిని బీజేపీ నేత దర్శించుకోనున్నారు. సహచర భక్త బృందంతో కలిసి ఆ గోవిందుడి నామం జపిస్తూ శ్రీనివాసుడి పాటలు పాడుతూ భజన చేస్తూ వందేభారత్‌తో రైలులో మాధవీలత తిరుమలకు బయలుదేరారు. మరోవైపు తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటనను ప్రతీఒక్కరూ వ్యతిరేకిస్తున్న పరిస్థితి. తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర ప్రకంపనలు రేపింది. ప్రతీ ఒక్క హిందువు, హిందూ సంఘాలు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారి ప్రసాదాన్ని హిందువులు పరమ పవిత్రంగా భావిస్తారు. అటువంటి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిపారని నిర్ధారణ అవడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు సంస్థను(సిట్) కూడా ఏర్పాటు చేసింది. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 11 రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టారు. అక్టోబర్ 1న పవన్ తిరుమలకు వెళ్లి దీక్షను విరమించనున్నారు. అలిపిరి మెట్ల మార్గన తిరుమలకు వెళ్లి.. స్వామి వారిని దర్శించుకుని దీక్షను విరమించనున్నారు.



పవర్(స్టార్)ఫుల్

# డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

● నేటితో ఆయన మంత్రి బాధ్యతలు స్వీకరించి 100 రోజులు పూర్తి ● 4 శాఖలతో పరిపాలనానైపుణ్యంలో ఆయన స్టైలే వేరు ● సంతృప్తికరంగా పంచాయతీ, గ్రామీణం, అటవీశాఖల పనితీరు ● పల్స్ సర్వేద్వారా 82.51 లక్షల కుటుంబాలకు ఇంటికే నీటిపంపిణీ ● గ్రామాల్లో పెద్ద ఎత్తున మంచినీటి పథకాల పునరుద్ధరణ ● 8 నెలలుగా పెండింగ్ ఉన్న వాటర్‌సప్లై కార్మికుల జీతాల విడుదల ● 100 రోజుల్లోనే 368 కి.మీ బీటీరోడ్ల విస్తరణ, 19 వంతెనల నిర్మాణాలు పూర్తి ● ముందెన్నడూ లేనిరీతిలో స్వాతంత్ర్య సంబరాలకు పంచాయతీల వ్యయపరిమితి పెంపు ● ఒకేరోజు 13,326 గ్రామసభలతో ప్రపంచ రికార్డు నమోదు ● విజయవంతమైన ప్లాంటేషన్ డ్రైవ్‌తో 2,383 హెక్టార్లలో మొక్కలు ● కేంద్రం నుంచి ఏపీకి 11 కొత్త నగర వనాలు మంజూరు ● పవన్‌కళ్యాణ్ నూరురోజుల నిజాయితీ పాలనకు ఇవే సాక్ష్యాలు ● సక్సెస్‌ఫుల్ వ్యూహాల్లో పవన్‌కళ్యాణ్ ఒకేఒక్కడంటున్న జాతీయ మీడియా

అమరావతి: పవర్‌స్టార్‌గా ప్రజల్లో ప్రత్యేకస్థానం సంపాదించుకున్న జనసేన అధినేత, పిఠాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కొణిదెల పవన్‌కళ్యాణ్ ఇప్పుడు పవర్‌ఫుల్ డిప్యూటీ సీఎంగా అందర్నీ అకర్షిస్తున్నారు. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో పక్కనే డిప్యూటీ సీఎంగా పవన కళ్యాణ్ చిత్రపటం కనిపించడం జాతీయ మీడియాలోనూ ఇప్పుడు పవన్ పేరు మార్మోగుతుంది. ప్రస్తుతం దేశంలోనే ఇంత పవర్‌ఫుల్ డిప్యూటీ సీఎం వేరెవ్వరూ లేరు. రాజకీయాలకే పనికి రాడన్న వ్యక్తి.. రాష్ట్ర రాజకీయాలన్నింటినీ మెలిపెట్టి మలుపు తిప్పేశారు. రాజకీయాలంటే సినిమాలు కాదని ఎగతాళి చేసిన వారికి ముచ్చెమటలు పెట్టించి మూలన కూర్చునేలా చేశారు. జాతీయ రాజకీయాల్లోనూ ప్రాధాన్యత కల్గిన నాయకునిగా పవన్ కళ్యాణ్ ఎదిగారు. డబుల్ ఇంజిన్ సర్కారంటే ఏమిటో అనేది ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఆయన ప్రత్యక్షంగా చూపిస్తోన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవశాలిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా.. ప్రజాబలం కలిగిన నాయకుడిగా పవన్ రెండో ఇంజన్‌గా ఏపీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోన్నారు. డిప్యూటీ సీఎం పదవితో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి 4 కీలక శాఖలు స్వీకరించిన పవన్ కళ్యాణ్.. మంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటితో 100 రోజులు పూర్తయ్యాయి.

**మాటల్లో.. చేతల్లో ప్రజాకర్షణగా పవన్ స్టైల్...**

రాజకీయ దిగ్గజం.. పరిపాలన అనుభవం ఉన్న నారా చంద్రబాబు వద్ద నేర్చుకోవాలనే తపన నాకుంది. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించగల సత్తా ఒక్క చంద్రబాబుకే ఉంది. వారి స్ఫూర్తిగా నేను గ్రామీణాభివృద్ధికి కృషి చేసి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మార్పులు చేయడమే నా లక్ష్యం.. అని మైసూరావారిపల్లె గ్రామ సభలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. అన్నం పెట్టే రైతు బాగుంటే అన్నీ బాగుంటాయని, గ్రామాలు పచ్చగా ఉంటే మనమంతా హాయిగా ఉంటామని వారి నోట విన్నాం. బూతులు తిట్టే ప్రభుత్వం కాకుండా గోతులు పూడ్చే ప్రభుత్వం ప్రజలు ఎన్నుకున్నారని .. ఆ దిశగా పరిపాలనాపరంగా రాష్ట్రంలో సమూల మార్పు కోసం గడచిన వందరోజుల పాలనాకాలంలో పవన్‌కళ్యాణ్ పనిచేసి మాటలు, చేతల్లోనూ నిరూపించుకున్నారు.

**ధ్వంసమైన వ్యవస్థల్ని బ్రతికిస్తూ...**

గత వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ పూర్తిస్థాయిలో ధ్వంసం చేసింది. అలాంటి వ్యవస్థలన్నింటినీ మళ్ళీ బ్రతికించి బలోపేతం చేసేందుకు పవన్ కళ్యాణ్ పూనుకున్నారు. తనకు అప్పగించిన శాఖల ద్వారా గ్రామాల స్థాయి నుంచే మార్పులు జరగాలని ఆయన ఆశిస్తూ ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే ఆయన శాఖలపరంగా సమీక్షల్లోనూ ఐఏఎస్, ఐపీఎస్‌లతో కొన్ని అంశాలపై లోతుగా విశ్లేషిస్తున్నారు. 2047 కల్లా భారతదేశం సూపర్ పవర్ అవ్వాలంటే వికసిత్ ఆంధ్రప్రదేశ్‌ను మనం తీర్చిదిద్దుకోవాలని జిల్లాల కలెక్టర్లకు పవన్‌కళ్యాణ్ పదేపదే చెబుతున్నారు.

**చరిత్ర సృష్టించిన గ్రామసభలు...**

దేశంలో ముందెన్నడూ ఎరుగని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు ఒకేసారి 13,326 గ్రామ సభలు నిర్వహించి రూ.4,500 కోట్ల జాతీయ ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేయించి చరిత్ర సృష్టించారు. ఇందుకుగాను వరల్డ్ రికార్డ్సు యూనియన్ వారు స్వయంగా ఇక్కడకొచ్చి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ గారికి సర్టిఫికేట్, అవార్డును అందించడం గర్వించదగ్గ విషయం. 10 వేల గ్రామ పంచాయతీల్లో ప్రారంభించిన ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. స్వచ్ఛభారత్ మిషన్, ఇతర పథకాల కింద నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లను ఓడిఎఫ్ ప్లస్ కింద నిర్వహిస్తున్నారు.

**పల్స్ సర్వే ద్వారా ఇంటింటి కుళాయి నీరు...**

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ఇంటింటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని పంపిణీ చేసే లక్ష్యంగా పల్స్‌సర్వే నిర్వహించారు. అన్నిచోట్లా కలిపి మొత్తం 82.51 లక్షల కుటుంబాల సర్వే నేపథ్యంలో కుళాయి కనెక్షన్ ఉన్న కుటుంబాలు 49.17 లక్షలు అని తేలగా.. లబ్ధిదారులు ఉనికిలో లేని (అనధికార) కనెక్షన్‌లు కూడా ఉన్నట్లు గుర్తించారు. ఈ సర్వే ద్వారా మొత్తం 24.72 లక్షల కుటుంబాలకు వారి ఇళ్లకే కుళాయిల ఏర్పాటు ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించే పనులు చేపట్టి పూర్తిచేశారు.

**సురక్షిత మంచినీటి పథకాల నిర్మాణాలు...**

ఇటీవల కురిసిన భారీవర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పలుచోట్ల మంచి నీటి పథకాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. 835 ఆవాసాలకు ఉపయోగపడే 790 గ్రామ నీటిపథకాలు, 193 భారీ నీటి పథకాలను పునరుద్దరణ జరిగింది. రూ.54.48 లక్షల వ్యయంతో 6 జిల్లాల్లో (కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ఏలూరు) వరద బాధితులకు 30.39 లక్షల మంచి నీటి బాటిళ్లు అందించారు. ఆయా జిల్లాల్లో వరద బాధితులను ఆదుకునేందుకు వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేయడమే కాకుండా రూ.16.28 కోట్లతో తాత్కాలిక పునరుద్ధరణ పనులు, రూ. 527.23 కోట్లతో శాశ్వత నీటి ఎద్దడి నివారణ పనులు చేపట్టాలని అంచనాలు రూపొందించి నిధులు మంజూరు చేశారు.

**530 కార్మికులకు 8నెలల పెండింగ్ జీతాలిప్పించిన పవన్...**

అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు కింద



పనిచేసే 536 మందికి గత ప్రభుత్వం జీతాలు విడుదల చేయకుండా పెండింగ్ పెట్టింది. ఈ నేపథ్యంలో వారంతా నేరుగా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసి తమకు 8 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని.. మంచి నీటి పంపిణీ కష్టంగా ఉందని మొరపెట్టుకున్నారు. వారి ఫిర్యాదులపై అప్పటికప్పుడు స్పందించిన ఆయన ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు. కార్మికులకు అందాల్సిన రూ.30 కోట్ల జీతాలను అప్పటికప్పుడు విడుదల చేయించారు.

**శరవేగంగా రోడ్లు, వంతెనల నిర్మాణాలు...**

గ్రామాల అభివృద్ధి ప్రధానంగా రోడ్ల విస్తరణతోనే కనిపిస్తుందని.. గత ప్రభుత్వం మాదిరిగా ఏమాత్రం పట్టించుకోకుండా గుంతల రోడ్లు కనిపించరాదని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చాలా సందర్భాల్లో అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా ఏపీ రూరల్, నాబార్డు సాయంతో 157 చోట్ల పనులు పూర్తి చేసి 368.05 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లను వేయించడం జరిగింది. అదేవిధంగా పీఎంజీఎస్‌వై పథకం కింద 6 రోడ్లు, 12 వంతెనల పనులు సైతం ప్రస్తుతం కొనసాగుతూ ఉన్నాయి.

**పెరిగిన పంచాయతీ సర్పంచుల ఆత్మగౌరవం...**

డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చేతికి గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు రావడంతో పంచాయతీల సర్పంచులకు ఎక్కడాలేని ధైర్యం వచ్చింది. గత ప్రభుత్వంలో సర్పంచులకు ఏమాత్రం విలువనివ్వకపోవడం .. తాము కేవలం ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోయామని వాపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అలాంటిది, పవన్‌కళ్యాణ్ మంత్రి కాగానే పంచాయతీ సర్పంచుల అధికారాలకు పూర్వం వైభవం కలిగించారు. 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు విడుదల చేయడంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ సంబరాలను ప్రతీ పంచాయతీలో జరుపుకునేందుకు మునుపటి వ్యయపరిమితిని అనూహ్యంగా పెంచుతూ సంచలనాత్మక నిర్ణయానికి పవన్‌కళ్యాణ్ శ్రీకారం చుట్టారు.

**42 లక్షల కుటుంబాలకు చేతినిండా ఉపాధిపనులు...**

గత ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులను సైతం దారిమళ్లించిన వైనం తెలిసిందే. అదే కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో కూలీజనాలకు చేతినిండా పని దొరుకుతుంది. పవన్‌కళ్యాణ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా సుమారు 42.01 లక్షల కుటుంబాలకు చెందిన 66.20 లక్షల మంది వేతనార్థులకు రూ.17.26 కోట్ల రోజుల వేతన ఉపాధిని అందించారు. 70,046 మంది వికలాంగులకు , 1,04,352 కుటుంబాలకు 100 రోజుల వేతన ఉపాధిని కల్పించారు.

**అటవీశాఖ ద్వారా హడలెత్తించిన నిర్ణయాలు...**

అటవీశాఖ ద్వారా వన్యప్రాణుల సంరక్షణతో పాటు సామాజికవన సంరక్షణ బాధ్యతలను డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సమర్థంగా నిర్వహిస్తున్నారు. అంతరాష్ట్రాల సహకారంతో కర్ణాటక, ఆంధ్రా సరిహద్దు సమస్యల వివాదాలను ఆయన పరిష్కరించారు. కుమ్మీ ఏనుగుల తరలింపు, పట్టుకోవడం, గ్రామాల్లో చొరబడినప్పుడు వాటిని కట్టడి చేయడం వంటి వ్యవహారాల్లో రెండు రాష్ట్రాల సమన్వయంతో శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఎకో టూరిజం, ఐటీ జ్ఞానబదిలీల్లో పక్క రాష్ట్రాల సహకారం అవసరమని సమన్వయ సమావేశాలు తరచూ జరపాలన్నారు. ముఖ్యంగా ఎర్రచందనం, ఇతర అటవీ సంపదను అక్రమంగా నరికివేసి తరలింపు చేసే మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్టప్రణాళిక రూపొందించారు. గడచిన 100 రోజుల కాలంలో 87 ఎర్రచందనం కేసులు నమోదయ్యాయి.

**ప్రజాసేవలో ఆయనొక కూలీ...**

సమాజానికి మంచి చేయాలనే తపన. ప్రజలకు మేలు కలగాలనే ఆలోచన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ది. అధికారం చేతుల్లోకి వచ్చిందని ఏమాత్రం విర్రవీగని వైనంతో.. గతంలో మాదిరిగా ఆవేశాన్ని కూడా పూర్తిగా తగ్గించి సంయమనవైఖరితో పరిపాలనను నెట్టుకొస్తున్నారు. గత ప్రభుత్వాల తప్పిదాలపై.. ప్రస్తుత కూటమి ప్రభుత్వ విధానాల కొనసాగింపు తదితర అంశాల్లో పవన్‌కళ్యాణ్ వ్యవహరిస్తోన్న తీరు ప్రజలను విపరీతంగా ఆకర్షిస్తోంది. తానొక సామాన్యుడి మాదిరిగానే ఇటీవల వరదబాధితులను ఆదుకునేందుకు ఒకేసారి రూ.6 కోట్ల విరాళం అందివ్వడం.. యువత, గ్రామీణ జనంకు అందుబాటులో ఉపాధి దక్కాలంటే నైపుణ్య సర్వే చేయాలని సూచించడం వంటి ఆలోచనలు మేధావుల్ని సైతం ఆశ్చర్యపరుస్తున్నాయి. మొత్తానికి ప్రజాసేవలో నేనొక కూలీని మాత్రమే అని అంటున్న పవన్‌కళ్యాణ్ దేశం గర్వించదగ్గ నేతగా విశ్లేషకుల అభిప్రాయం.

# ఆక్వారంగ అభివృద్ధికి, వైరస్ నివారణకు పెద్దపీట వేస్తాం

● ఆక్వా రంగంలో వైరస్‌ను ఆహార కాలుష్యాన్ని నివారించే ప్రాజెక్టు ఏర్పాటుకు తొలి అడుగు : రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ ● కోస్తా జిల్లాల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసిన అమెరికా కంపెనీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: లక్షలాదిమంది ఆక్వా రైతులను వైరస్ బారి నుంచి కాపాడటం, ఆహార కాలుష్యాన్ని నివారించే నిమిత్తం రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న స్టార్టప్ ను కోస్తా ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు తొలి అడుగులు పడ్డాయి. అమెరికాకు చెందిన సైబస్ బయోటెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ఈరోజు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చాంబర్ నుంచి అమెరికాలో ఉన్న మంత్రితో వర్చువల్ గా సమావేశమయ్యారు. సైబస్ బయోటెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ప్రతిపాదన మేరకు కోస్తా ప్రాంతంలో ఆ సంస్థను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన చర్చల్లో లక్షలాదిమంది ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన వాతావరణ కాలుష్యం, వైరస్ ప్రభావము, ఆహార కాలుష్యాన్ని ఈ టెక్నాలజీ ద్వారా నివారించి అక్వా రంగం ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఆక్వా హెచ్చరీలు, ఫిష్ పాండ్ల స్థాయిలోనే వైరస్ ను నివారించవచ్చని, ప్రస్తుతం ఒకచోట వైరస్ సోకితే ఆ ప్రాంతమంతా వైరస్ బారిన పడి ఆక్వా రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ప్రాథమిక స్థాయిలోనే వైరస్ ను నివారించవచ్చని దీనివల్ల కోట్లాది రూపాయల విదేశీ మార్గద్రవ్యం ఆదా అవుతుందని తెలిపారు. సైబస్ బయోటెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న సీక్ లేబరేటరీస్ అనే స్టార్టప్ కంపెనీ యుయస్ ఏ లోని సాల్ట్ లేక్ సిటీలో ఉందని, వీరి ప్రయోగాలు విజయవంతమై వాటిపై పేటియం సైతం పొందినట్లు సైబర్స్ టెక్నాలజీ ప్రతినిధులు తెలియజేశారు. దేశంలోనే అత్యంత విదేశీ మారకద్రవ్యాన్ని అర్జిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోస్తా తీర ప్రాంతంలో వీరి ద్వారా ఈ టెక్నాలజీ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తే లక్షలాది మంది ఆక్వా రైతులకు లాభం చేకూరుతుందని, తద్వారా వేల కోట్ల రూపాయల విదేశీ మార్గ ద్రవ్యాన్ని ఆదా చేయవచ్చని వారు తెలియజేశారు. దీనిపై స్పందించిన మంత్రి తాను అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఈ విషయంపై సమగ్రంగా అధ్యయనం చేసి, వీరికి అవసరమైన చోట రాష్ట్ర ప్రభుత్వం నుంచి భూ కేటాయింపులు చేస్తామని తద్వారా రాష్ట్రంలో లక్షలాది మంది రైతులను ఆదుకునేందుకు ముందడుగు పడుతుందని రాష్ట్ర, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. లక్షలాది మంది ఆక్వా రైతులను ఆదాయాల బాట నడిపించే ఈ ప్రాజెక్టుకు పెద్ద పేట వేస్తామని మంత్రి తెలిపారు. ఈ వర్చువల్ సమావేశంలో అమెరికా నుంచి మంత్రి శ్రీనివాస్ పాల్గొనగా, సైబస్ బయోటెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున ఆ సంస్థ డైరెక్టర్లు రవీంద్రనాథ్ కోలనుకుదురు, అనంత్ నగేష్, రమేష్ వెంకటరామన్, బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ క్రైగ్ విలియం మోసమాన్, టెక్నికల్ డైరెక్టర్ మడిసేన్ ఫైపర్ తోపాటు మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES UNDER THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED ("SEBI ICDR REGULATIONS"). INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES ON THE MAIN BOARD OF THE STOCK EXCHANGES (AS DEFINED IN THE DRHP) IN COMPLIANCE WITH CHAPTER II OF THE SEBI ICDR REGULATIONS. NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA

**PUBLIC ANNOUNCEMENT**

(Please scan this QR Code to view the DRHP)

MOURI TECH®

**MOURI TECH LIMITED**

Our Company was incorporated on December 19, 2005, at Hyderabad, Andhra Pradesh, India as 'MOURI Soft Solutions Private Limited', a private limited company under the Companies Act, 1956, pursuant to a certificate of incorporation issued by the Assistant Registrar of Companies, Andhra Pradesh at Hyderabad. Our Board further approved the change in the name of our Company from 'MOURI Soft Solutions Private Limited' to 'MOURI Tech Private Limited' by their resolution dated January 4, 2012, which was thereafter approved by the Shareholders through their special resolution dated January 25, 2012 and a fresh certificate of incorporation, under the Companies Act, 1956, was issued by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad on January 31, 2012. Thereafter our Company was converted to a public limited company pursuant to a special resolution passed by the Shareholders of our Company on June 6, 2024 and the name of our Company was changed to 'MOURI Tech Limited' and a fresh certificate of incorporation consequent upon conversion to a public limited company dated July 4, 2024 was issued by the Central Processing Centre, Manesar. For details of changes in our name and the Registered Office, *see "History and Certain Corporate Matters – Brief history of our Company" and "History and Certain Corporate Matters – Changes in the registered office of our Company"* on page 228.

**Registered Office:** 6-3-83, 3rd floor, Loukya Towers, Mallampet Road, Bachupally, Hyderabad 500 090, Telangana, India.
**Corporate Office:** Vaishnavi's Iconic, SY No. 62, Unit 1A, 1st floor and Unit 4A, 4th floor, Madhapur, Hyderabad 500 081, Telangana, India; **Contact Person:** Chiranjeevi Raju Dharma, Company Secretary and Compliance Officer; **Telephone:** 040-67254104; **E-mail:** cs@mouritech.com; **Website:** www.mouritech.com; **Corporate Identity Number:** U72200TG2005PLC048486

**OUR PROMOTERS: ANIL REDDY YERRAMREDDY AND SUJAI PATURU**

**INITIAL PUBLIC OFFERING OF [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH ("EQUITY SHARES") OF MOURI TECH LIMITED ("COMPANY" OR THE "ISSUER") FOR CASH AT A PRICE OF ₹ [●] PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹ [●] PER EQUITY SHARE) (THE "OFFER PRICE") AGGREGATING UP TO ₹ 15,000 MILLION, COMPRISING A FRESH ISSUE OF [●] EQUITY SHARES AGGREGATING UP TO ₹ 4,400 MILLION ("FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF [●] EQUITY SHARES (THE "OFFERED SHARES") AGGREGATING UP TO ₹ 10,600 MILLION ,COMPRISING [●] EQUITY SHARES BY SUJAI PATURU AGGREGATING UP TO ₹ 6,150 MILLION, [●] EQUITY SHARES BY ANIL REDDY YERRAMREDDY AGGREGATING UP TO ₹ 3,160 MILLION AND [●] EQUITY SHARES BY SRINIVASU RAO SANDAKA AGGREGATING UP TO ₹ 1,290 MILLION (COLLECTIVELY, THE "SELLING SHAREHOLDERS") AND SUCH EQUITY SHARES OFFERED BY THE SELLING SHAREHOLDERS ("OFFER FOR SALE", AND TOGETHER WITH THE FRESH ISSUE, THE "OFFER").THE OFFER WILL CONSTITUTE [●]% OF OUR POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL. OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS, MAY CONSIDER ISSUE OF SPECIFIED SECURITIES AS MAY BE PERMITTED UNDER THE APPLICABLE LAW, AGGREGATING UP TO ₹ 880 MILLION PRIOR TO FILING OF THE RED HERRING PROSPECTUS WITH THE ROC ("PRE-IPO PLACEMENT"). THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, WILL BE AT A PRICE TO BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS. IF THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, SHALL NOT EXCEED 20% OF THE SIZE OF THE FRESH ISSUE.**

**IF THE PRE-IPO PLACEMENT IS COMPLETED, THE FRESH ISSUE SIZE WILL BE REDUCED TO THE EXTENT OF SUCH PRE-IPO PLACEMENT, SUBJECT TO THE OFFER COMPLYING WITH RULE 19(2)(B) OF THE SECURITIES CONTRACTS (REGULATION) RULES, 1957, AS AMENDED ("SCRR"). PRIOR TO THE COMPLETION OF THE OFFER, OUR COMPANY SHALL APPROPRIATELY INTIMATE THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT, PRIOR TO ALLOTMENT PURSUANT TO THE PRE-IPO PLACEMENT, THAT THERE IS NO GUARANTEE THAT OUR COMPANY MAY PROCEED WITH THE OFFER OR THE OFFER MAY BE SUCCESSFUL AND WILL RESULT IN LISTING OF THE EQUITY SHARES ON THE STOCK EXCHANGES. FURTHER, RELEVANT DISCLOSURES IN RELATION TO SUCH INTIMATION TO THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT (IF UNDERTAKEN) SHALL BE APPROPRIATELY MADE IN THE RELEVANT SECTIONS OF THE RED HERRING PROSPECTUS AND PROSPECTUS.**

**THE OFFER INCLUDES A RESERVATION OF [●] EQUITY SHARES, AGGREGATING TO ₹ [●] MILLION (CONSTITUTING [●]% OF THE POST OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY) FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES (THE "EMPLOYEE RESERVATION PORTION"). THE OFFER LESS THE EMPLOYEE RESERVATION PORTION IS HEREINAFTER REFERRED TO AS THE "NET OFFER". THE OFFER AND THE NET OFFER SHALL CONSTITUTE [●]% AND [●]%, RESPECTIVELY, OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY. OUR COMPANY IN CONSULTATION WITH THE BOOK RUNNING LEAD MANAGERS, MAY OFFER A DISCOUNT OF UP TO [●]% (EQUIVALENT OF ₹ [●] PER EQUITY SHARE) TO THE OFFER PRICE TO ELIGIBLE EMPLOYEES BIDDING UNDER THE EMPLOYEE RESERVATION PORTION ("EMPLOYEE DISCOUNT").**

**THE FACE VALUE OF EQUITY SHARES IS ₹10 EACH. THE OFFER PRICE IS [●] TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES. THE PRICE BAND, THE MINIMUM BID LOT SIZE AND THE EMPLOYEE DISCOUNT (IF ANY) WILL BE DECIDED BY OUR COMPANY IN CONSULTATION WITH THE BRLMS AND WILL BE ADVERTISED IN ALL EDITIONS OF [●], AN ENGLISH DAILY NEWSPAPER, [●] EDITIONS OF [●], (A HINDI DAILY NEWSPAPER) AND ALL EDITIONS OF [●], (A TELUGU DAILY NEWSPAPER, TELUGU BEING THE REGIONAL LANGUAGE OF TELANGANA, WHERE OUR REGISTERED OFFICE IS LOCATED), EACH WITH WIDE CIRCULATION, AT LEAST TWO WORKING DAYS PRIOR TO THE BID/ OFFER OPENING DATE AND SHALL BE MADE AVAILABLE TO THE STOCK EXCHANGES FOR UPLOADING ON THEIR RESPECTIVE WEBSITES IN ACCORDANCE WITH THE SEBI ICDR REGULATIONS.**

In case of any revision in the Price Band, the Bid/ Offer Period shall be extended for at least three additional Working Days after revision of the Price Band, subject to the total Bid/Offer Period not exceeding 10 Working Days. In cases of force majeure, strike or similar unforeseen circumstances, our Company in consultation with the BRLMs, for reasons to be recorded in writing, extend the Bid / Offer Period for a minimum of one Working Day, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. Any revision in the Price Band, and the revised Bid/ Offer Period, if applicable, shall be widely disseminated by notification to the Stock Exchanges by issuing a public notice and also by indicating the change on the websites of the BRLMs and at the terminals of the Members of the Syndicate and by intimation to Self-Certified Syndicate Banks ("SCSBs") Designated Intermediaries and the Sponsor Bank(s), as applicable.

The Offer is being made in terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended (the "**SCRR**"), read with Regulation 31 of the SEBI ICDR Regulations. The Offer is being made through the Book Building Process and in accordance with Regulation 6(1) of the SEBI ICDR Regulations wherein not more than 50% of the Net Offer shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers ("**QIBs**") and such portion, (the "**QIB Portion**"), provided that our Company in consultation with the BRLMs may allocate up to 60% of the QIB Portion to Anchor Investors and the basis of such allocation will be on a discretionary basis, in consultation with the BRLMs, in accordance with the SEBI ICDR Regulations (the **"Anchor Investor Portion"**), of which one-third shall be reserved for domestic Mutual Funds, subject to valid Bids being received from the domestic Mutual Funds at or above the price at which allocation is made to Anchor Investors (**"Anchor Investor Allocation Price"**). In the event of under- subscription or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares shall be added to the QIB Portion (other than the Anchor Investor Portion) (**the "Net QIB Portion"**). Further, 5% of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to Mutual Funds only, subject to valid Bids being received at or above the Offer Price, and the remainder of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIBs (other than Anchor Investors), including Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price. Further, up to [●] Equity Shares aggregating to ₹ [●] million will be available for allocation to Eligible Employees, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 15% of the Net Offer shall be available for allocation to Non-Institutional Investors (**"Non-Institutional Category"**) of which one-third of the Non-Institutional Category shall be available for allocation to Bidders with an application size of more than ₹ 0.20 million and up to ₹ 1.00 million and two-thirds of the Non-Institutional Category shall be available for allocation to Bidders with an application size of more than₹ 1.00 million and under-subscription in either of these two sub-categories of the Non- Institutional Category may be allocated to Bidders in the other sub-category of the Non-Institutional Category in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 35% of the Net Offer shall be available for allocation to Retail Individual Investors (**"Retail Category"**), in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received from them at or above the Offer Price. All potential Bidders (except Anchor Investors) shall mandatorily participate in this Offer only through the Application Supported by Blocked Amount (**"ASBA"**) process and shall provide details of their respective bank account (including UPI ID (defined hereinafter) in case of UPI Bidders (defined hereinafter) in which the Bid Amount will be blocked by the Self Certified Syndicate Banks (**"SCSBs"**) or pursuant to the UPI Mechanism, as the case may be. Anchor Investors are not permitted to participate in the Anchor Investor Portion through the ASBA process. Further, Equity Shares will be allocated on a proportionate basis to Eligible Employees applying under the Employee Reservation Portion, subject to valid Bids received from them at or above the Offer Price. For details, see "***Offer Procedure***" on page 531 of the DRHP.

Pursuant to Regulation 26(1) of the SEBI ICDR Regulations, the DRHP filed with Securities and Exchange Board of India ("SEBI") shall be made available to the public for comments, if any, for period of at least 21 days, from the date of filing by hosting it on the website of SEBI at www.sebi.gov.in, on the websites of the Stock Exchanges i.e., BSE at www.bseindia.com, NSE at www.nseindia.com where the equity shares are proposed to be listed, the websites of the BRLMs, i.e. Nuvama Wealth Management Limited at www.nuvama.com, ICICI Securities Limited at www.icicisecurities.com and JM Financial Limited at www.jmfl.com and the website of our Company at www.mouritech.com. Our Company hereby invites the public to give their comments on the DRHP filed with SEBI, with respect to disclosures made in the DRHP. The members of public are requested to send a copy of their comments to SEBI, to the Company Secretary and Compliance Officer of our Company and/or the BRLMs at their respective addresses mentioned herein below. All comments must be received by SEBI and/or our Company and/or the BRLMs and/or the Company Secretary and Compliance Officer of our Company at their respective addresses mentioned herein below in relation to the Offer on or before 5:00 p.m. on the 21st day from the aforesaid date of filing the DRHP with SEBI.

Investments in equity and equity-related securities involve a degree of risk and Bidders should not invest any funds in the Offer unless they can afford to take the risk of losing their investment. Bidders are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, Bidders must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares in the Offer have neither been recommended, nor approved by the SEBI, nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the Draft Red Herring Prospectus. Specific attention of the Bidders is invited to "***Risk Factors***" on page 33 of the DRHP.

Any decision to invest in the Equity Shares described in the DRHP may only be made after the red herring prospectus ("**Red Herring Prospectus**") has been filed with the RoC and must be made solely on the basis of such Red Herring Prospectus as there may be material changes in the Red Herring Prospectus from the DRHP.

The Equity Shares, when offered through the Red Herring Prospectus, are proposed to be listed on the main board of BSE and NSE.

For details of the main objects of the Company as contained in its memorandum of association, see "***History and Certain Corporate Matters***" on page 228 of the DRHP.

The liability of the members of the Company is limited. For details of the share capital, capital structure of the Company and the names of the signatories to the memorandum of association and the number of shares subscribed by them see "***Capital Structure***" on page 93 of the DRHP.

| BOOK RUNNING LEAD MANAGERS | | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|---|
| nuvama | ICICI Securities | JM FINANCIAL | LINK Intime |
| **Nuvama Wealth Management Limited**<br>801- 804, Wing A, Building No 3 Inspire BKC, G Block Bandra Kurla Complex, Bandra East Mumbai 400 051<br>**Telephone**: +91 22 4009 4400<br>**Email:** MouriTech@nuvama.com<br>**Investorgrievanceemail:** customerservice.mb@nuvama.com<br>**Website:** www.nuvama.com<br>**Contact Person:** Lokesh Shah<br>**SEBI Registration No.:** INM000013004 | **ICICI Securities Limited**<br>ICICI Venture House, Appasaheb Marathe Marg, Prabhadevi, Mumbai – 400 025, Maharashtra, India<br>**Telephone:** +91 22 6807 7100<br>**Email:** mouritech.ipo@icicisecurities.com<br>**Investorgrievanceemail:** customercare@icicisecurities.com<br>**Website:** www.icicisecurities.com<br>**Contact Person:** Namrata Ravasia / Harsh Thakkar<br>**SEBI Registration No.:** INM000011179 | **JM Financial Limited**<br>7th Floor, Cnergy Appasaheb Marathe Marg, Prabhadevi Mumbai 400 025 Maharashtra, India<br>**Tel:** +91 22 6630 3030<br>**E-mail:** mouritech.ipo@jmfl.com<br>**Investor grievance e-mail:** grievance.ibd@jmfl.com<br>**Website:** www.jmfl.com<br>**Contact Person:** Prachee Dhuri<br>**SEBI Registration No.:** INM000010361 | **Link Intime India Private Limited**<br>C-101, 1st Floor, 247 Park Lal Bahadur Shastri Marg, Vikhroli West Mumbai 400 083 Maharashtra, India<br>**Telephone:** +91 810 811 4949<br>**E-mail:** mouritech.ipo@linkintime.co.in<br>**Investor grievance e-mail:** mouritech.ipo@linkintime.co.in<br>**Website:** www.linkintime.co.in<br>**Contact Person:** Shanti Gopalkrishnan<br>**SEBI Registration No.:** INR000004058 |

*All capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the DRHP.*

For **MOURI TECH LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Chiranjeevi Raju Dharma
Company Secretary and Compliance Officer

Place : Hyderabad
Date : September 26, 2024

**MOURI TECH LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offer of its Equity Shares and has filed the DRHP dated September 25, 2024 with SEBI and with the Stock Exchanges. The DRHP shall be available on the website of SEBI at www.sebi.gov.in, on the websites of the Stock Exchanges i.e., BSE at www.bseindia.com, NSE at www.nseindia.com, on the websites of the BRLMs, i.e. Nuvama Wealth Management Limited at www.nuvama.com, ICICI Securities Limited at www.icicisecurities.com and JM Financial Limited at www.jmfl.com and on the website of our Company at www.mouritech.com. Potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see the section titled "***Risk Factors***" on page 33 of the DRHP. Potential investors should not rely on the DRHP filed with SEBI for making any investment decision.

The Equity Shares offered in the Offer have not been and will not be registered under the U.S. Securities Act of 1933, as amended (the "**U.S. Securities Act**") or any state securities laws in the United States, and unless so registered may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state securities laws. Accordingly, such Equity Shares are being offered and sold (i) outside of the United States in offshore transactions in reliance on Regulation S under the U.S. Securities Act and the applicable laws of the jurisdiction where those offers and sales occur; and (ii) within the United States to "qualified institutional buyers" (as defined in Rule 144A under the U.S. Securities Act), pursuant to the private placement exemption set out in Section 4(a) of the U.S. Securities Act.

CONCEPT

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
27 సెప్టెంబర్ 2024



సంపాదకీయం
editpage@suryaa.com

అతి చిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారిన పడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరియైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణ జ్ఞానం కోల్పోయి చెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం (మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీజనకులకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం.కాయకష్టం చేస్తూ తాము తిని తిన గానక తమ పిల్లల ఉన్నత, ఉజ్వల భవిష్యత్తు కోసం వారికి చక్కటి విద్యాబుద్ధులు చెప్పించడం కోసం పైసా పైసా కూడబెట్టి వారి చేతికి అందిస్తే వారు ఆ పైసలతో సినిమా, షికార్లు అంటూ ఎడాపెడా ఖర్చు చేస్తూ వారి విద్యాభ్యాసాన్ని అటకెక్కించడం ఏ మేరకు భావ్యమో ఒక్కసారి యువత విచక్షణాజ్ఞానంతో ఆలోచించాలి. అలాకాకుండా చదువు మీద ఏ మాత్రం ధ్యాస పెట్టకుండా ఆడింది ఆటగా పాడింది

## మత్తుకు బానిస అవుతున్న యువత!

పాటగా మీ ఇష్టనుసారంగా వ్యవహరిస్తూ పోతే మాత్రం ఇటు మీ బంగారు భవిష్యత్,అటు మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న కోటి ఆశలు ఆడి ఆశలుగా మారి బూడిద లో పోసిన పన్నీరులా మిగిలిపోవడం తథ్యం.కాబట్టి మద్యపానం,ధుమపానం అనే ఈ రెండు దుర్గుణాలకు,మహమ్మారులకు ఎలాంటి పరిస్థితుల్లో బలి కాకుండా మల్లి మనం కాపాడుకుంటే చాలు మన జీవితం ఉన్నంతలో ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోతుంది ఆ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలా కాకుండా పొరపాటున ఈ రెండు విష గుళికల బారిన పడ్డామంటే ఇక మన అమూల్య జీవితం కుక్కలు చింపిన విస్తరే అనే మా ట సత్య దూరం కాదు. ఏదిఏమైనా మధుపానం(మద్యపానం ), ధుమపానం అనే ఈ అత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత ఉజ్వల భవిష్యత్తుకు ఓక శనిలా పట్టిన చీడపు రుగులు, రాబందుల్లా, పిశాచుల్లా పీక్కుతినే అతి క్రూరమైన స్వభావం వీటి స్వంతం. అలాగే పొరపాటున, దురదృష్టవశాత్తు ఈ రెండు శాపగ్రస్తం ,కుడిబండ వంటి వీటికి లొంగిపోతే యువత తమతో పాటు ఈ ఆరోగ్యకరమైన సమాజాన్ని సైతం భ్రష్టుపట్టించిన వారవుతారు. కాబట్టి ఇప్పటికైనా నిద్రావస్థలో వున్న యువత ఆత్ తొందరగా మేల్కొని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని కాస్తంత బాధ్యతతో మెలగుతూ ఈ రెండు భయంకరమైన విష సర్పాల,క్రూర మృగాల వంటి ధుమపానం, మద్యపానం వంటి వాటికి ఆమడ దూరంలో వుంటూ తమ విలువైన కెరీర్ ను అభివృద్ధి చేసుకుంటే మాత్రం నేటి యువత అటు తమ జీవితాలను చక్కబెట్టుకోవడంతో పాటు ఇటు ముమ్ముందు ఈ దేశాన్ని, వారి తల్లిదండ్రులను సైతం ఉద్ధరించిన వారవుతారు. జయ జయహో నేటి యువత! వారి ఉజ్వల భవిష్యత్ అత్యంత తేజోవంతంగా ఓక వెలుగు వెలగాలి!అందుకు ఈ సభ్య సమాజం యావత్తు తీవ్ర కృషి సల్పాలి!

## అదానీ పవర్ కాంట్రాక్టుల కోసం సాగిలపడుతున్న బీజేపీ రాష్ట్రాలు

మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి అత్యంత సన్నిహిత మిత్రుడు అదానీ అన్నది అందరికీ తెలిసిందే. ఆయన సొంత పవర్ కంపెనీలకు ఆర్థికంగా లాభాలు చేకూర్చటం కోసం కేంద్రం ప్రభుత్వం తోడ్పాటుతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఒకరితో ఒకరు పోటీలు పడటం చిత్రంగా ఉంది. ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాలు రాజస్థాన్, మహారాష్ట్ర తాజా విద్యుత్ టెండర్లకు సంబంధించి 'ది రిపోర్టర్స్ కలెక్టివ్' ఓ సంచలన వార్తా కథనాన్ని ప్రచురించింది.దీనిని అనుసరించి చూస్తే... అదానీ పవర్ కంపెనీల ఉత్పత్తి సామర్థ్యం ఎంత మేరకు ఉందో ముందుగా తెలుసుకొని మరీ టెండర్ నియమాలను ఆ మేరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధం చేశాయని ఆ నివేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది.

**అదానీ పవర్ కంపెనీలకు లాభం తెచ్చే నియమాలు:** రాబోయే పాతిక సంవత్సరాల విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మధ్యే టెండర్లకు ప్రకటనలు జారీ చేశాయి. సోలార్, థర్మల్ ఇలా రెండు పవర్ ప్లాంట్లను నిర్వహించే కంపెనీలే ఈ బిడ్ లో పాల్గొనాలని నియమాలలో ఒక మెలిక పెట్టాయి. 6,600 మెగావాట్ల విద్యుత్తులో 5 వేల మెగా వాట్లు సోలార్ ప్లాంట్ల నుంచి మిగతాది థర్మల్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.కాగా 11,200 మెగావాట్ల విద్యుత్తులో 8 వేల మెగా వాట్ల విద్యుత్తు సోలార్ ప్లాంట్ల నుంచి, మిగతాది థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి ఉత్పత్తి జరిగేలా రాజస్థాన్ ప్రభుత్వం కూడా నిబంధనలు విధించింది. అయితే అసలు మెలిక ఇక్కడే ఉంది. దేశంలో చాలా తక్కువ కంపెనీలు మాత్రమే సోలార్,థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నాయి.అందులోనూ ఇంత సామర్థ్యంతో అదాని కంపెనీలు మినహా మరి ఇతర కంపెనీలు విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదని పారిశ్రామిక నిపుణులు చెపుతున్నారు. అదానీ గ్రూప్ కంపెనీలకు మేలు చేకూర్చటానికే ఇలాంటి నియమ,నిబంధనలు తీసుకొచ్చినట్లు విపక్షాలు,విద్యుత్ శాఖా నిపుణులు అరోపిస్తున్నారు. **నిపుణులు అనుమానాలు బలపడ్డాయి:** పవర్ ప్రాజెక్టులకు సంబంధించి సాంకేతిక నిపుణులు అనుమానం వ్యక్తం చేసినట్లుగానే మహారాష్ట్రకు చెందిన 6,600 మెగావాట్ల పవర్ కాంటాక్ట్ ను అదానీపవర్ కంపెనీ దక్కించుకుంది. అలాగే రాజస్తాన్ బిడ్డింగులో అదానీ కంపెనీ ముందంజలో ఉంది.కాగా, మహారాష్ట్ర,రాజస్థాన్ ప్రభుత్వాలు రూపొందించిన టెండర్లలో అన్ని నిబంధనలు, అంతర్గత విషయాలూ మక్కీకి మక్కీ ఒకేలా ఉండటం అందర్నీ ఆశ్చర్యపరిచింది.అదానీ కంపెనీలకు ఆర్థిక లబ్ధి చేకూర్చడానికే ఇలా టెండర్ల నియమాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాయని 'రిపోర్టర్స్ కలెక్టివ్' మండిపడింది. **విదేశీ ఒప్పందాలూ అదానీకి అనుకూలమే.** ఒక పక్క శ్రీలంక లోనూ, బంగ్లాదేశ్ లోనూ స్వయంగా ప్రధాన మంత్రి హోదాలో ఉండి నరేంద్ర మోదీ తన ప్రియ మిత్రుడు అదానీకి ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చటానికి ఆయా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చారనే ఆరోపణలు వచ్చిన విషయం బహిరంగ రహస్యమే.ఈ విషయాలను స్వయంగా ఆయాదేశాల అధికార వర్గాలే వెల్లడించాయి. ఈ గుట్టు రట్టు కావటంతో మన ప్రభుత్వ ఒత్తిడితో తర్వాత మాటమార్చారు. అయినా మన ప్రధాన మంత్రి గత పదేళ్ళలో ఏ దేశానికి పర్యాటనకు వెళ్ళినా... లేదా ఆయా దేశాధి నేతలు మనదేశాన్ని సందర్శించినా వర్తక,వాణిజ్య ఒప్పొందాలు కుదుర్చుకోవడం, ఎం.ఓ.ఏ.ల రాతకోతలు చేసుకోవడం సర్వసాధారణం. అయితే ఈపర్యటనల వల్ల అత్యధిక వ్యక్తిగత లబ్ధి చేకూరింది అదానీ కంపెనీలకేనని విపక్షాల,బిజినెస్ వర్గాల నుండి మొదటి నుండి ఆరోపణలు వస్తున్నాయి.ఇటీవల బంగ్లాదేశ్ లోనూ,శ్రీలంకలోనూ ప్రభుత్వాలు మారడంతో అదానీ పవర్ కంపెనీల ఒప్పందాలపై ఆయా ప్రభుత్వాలు సమీక్షచేయనున్నాయి. ఈ సంధికాలంలో అదానీ పవర్ కంపెనీలకు నష్టం రాకుండా కేంద్రం ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.అదానీ విషయంలో సెబీలో జరిగిన అవకతవకలపై విమర్శలు, సెబీ ఛీఫ్ పే ఆరోపణలు ఎన్ని వచ్చినా మోదీ ప్రభుత్వం తన దూకుడు తగ్గించలేదు. ఇలా ఒక వ్యక్తి ప్రయోజనాల కోసమో, లేదా మరికొంత మందికో లబ్ధిని చేకూర్చటం రాజ్యాంగ విహితం కాదు.

**విపక్షాలే ఈ—ఆరోపణల నిగ్గు తేల్చాలి:** ఈ వర్తక,వ్యాపార లొసుగులు విపక్షాలు అధికారంలోకి వచ్చి నిష్పాక్షిక విచారణ జరిపిస్తేనే గానీ సత్యాలు ఏమిటో బయట పడతాయి. అంతదాక బీజేపీకి కేంద్రంలో మిత్రపక్షాల సహకారం ఉన్నంత కాలం అన్ని ఆరోపణలు తాత్కాలికంగా మరుగున పడతాయి.అధికారం ఎవరికీ శాశ్వితం కాదు.ప్రస్తుతం మహా అయితే రెండు రోజులు మీడియాలో చర్చ పేరుతో రచ్చ జరగుతుంది అంతే.

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అగ్ర రాజ్యాల సరసన భారత్

● దేశ విలువలను పెంచే ప్రయత్నం చేస్తున్న ప్రధాని ● రష్యా ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని నిలువరించే ప్రయత్నాలు
● ప్రధాని ప్రయత్నాలపై సర్వత్రా ప్రశంసలు ● అమెరికా భారత్ తొ కలిసి ఆనేక రంగాలలో ముందుకు
● నాయకత్వ లక్షణాలు దిరత్వం చతురత విలక్షణత్వం వీరత్వం పుష్కలం

శ్రిష్టి శేషగిరి
9290652632



ఏదేశమేగినా.. ఎందుకాలిడినా. అంటూ దూసుకుపోతున్న మోడీ. దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తున్న గొప్ప నాయకుడు.మోడీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లిన గొప్ప ప్రదనులో అగ్రగణ్యుడు. గతంలో ఎందరో ప్రధానులు దేశ ఖ్యాతిని విదేశాల కు తీసుకెళ్లినా మోడీలా ప్రత్యేకతని చేయలేదు. తన మొదటి సారి ప్రధాని పదవి చేపట్టిన నాటి నుండి నేటి వరకు అనగా మూడోసారి ప్రధాని అయ్యిన తరువాత ఎన్నో విదేశీ పర్యటనలు చేశారు మోడీ. ముఖ్యంగా అమెరికాకు అనేక సార్లు పయనించి భారత్ అమెరికా దేశాల నడుమ దూరాన్ని చేరిపేశారు.అటు అమెరికాకు గొప్ప మిత్రుడి గా ఉంటూ దేశ విలువలను పెంచే ప్రయత్నం చేశారు. వీసాల సరళీకరణ నుండీ భారతీయుల ఉద్యగకవకాశల వరకు అనేక అంశాల గురించి చర్చించి రెండు దేశాల నడుమ వారధిని పటిష్ఠం చేశారు. శక్తివంతంగా అర్ధికంగా ఎంతో గొప్ప పేరున్న అమెరికా భారత్ తొ కలిసి అనేక రంగాలలో ముందుకు నడిచేందుకు సిద్ధమైంది.దీని వెనక మోడి కృషి ఎంతో ఉంది అనడంలో అతిశయోక్తి లేదు .గత పది సంవత్సరాల క్రితం అమెరికా కి భారత్ కి నడుమ ఎంతో దూరం ఉండేది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సైతం అంతంత మాత్రంగానే ఉండేవి. అమెరికా అధ్యక్షుడి పక్కన నిలబడే సాహసం ధైర్యం ఎవరికీ ఉండేది కాదు.

అటువంటి తరుణంలో మోడీ ఆ దురాలను హద్దులను చెరిపేశారు. అందరినీ కలుపుకు పోతూ తన దైన శైలిలో అధ్యక్షుడికి చెరువైనారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు మోడి ఆప్త మిత్రుడైనాడు. ఇరువురు ఒకరి భుజం పై మరొకరు చేతులు వేసుకునే బంధాన్ని అనుబంధాన్ని పెంచే ప్రయత్నం చేశారు మోడీ. ఒక దేశ ప్రధాని గా అయన ఇటివల కాలంలో శాంతి చర్చలకు శ్రీకారం చుట్టారు. గత కొన్ని ఏళ్లుగా రష్యా ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని నిలువరించే ప్రయత్నాలు సైతం చేసి ఇరు దేశాల ప్రజల అభిమానాన్ని చాటుకున్నారు. దేశంలొ వివాదాస్పద రామమందిరాన్ని ప్రశాంతంగా అహింసారహితం గా నిర్మించి దేశ వ్యాప్తంగా హిందువుల అభిమానాన్ని చూరగొన్నారు. మోడీ ఎం చేసినా ముందు చూపు లేకుండా చేయరు. అయన ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముందు అవి వివాదాస్పద గా ఉన్నా భవిష్యత్తులో అవి దేశాభివృద్ధిలో కీలకం అయ్యాయి. నాటి పెద్ద నొట్ల రద్దు నుండీ జీ స్ టీ, నేటి జమిలీ వరకు అన్నీ సంచలనాత్మక నిర్ణయాలు. ఈ నిర్ణయాలను ప్రతిపక్షాలు ఎంతగా విభాందించినా విమర్శించినా ఆయన తన దైన శైలిలో ముందుకు వెళ్ళారు. ప్రజల మన్ననలను పొందారు. ఉగ్రవాదులను నియంత్రణలో తనదైన ముద్ర వేశారు నరేంద్ర మోడీ. శక్తివంతమైన రక్షణా వ్యవస్థను ఏర్పాటు చేసి సైనికులకు ఆధునిక పరికరాలను అందించారు. ఉగ్రవాదాన్ని అనిచేసే చట్టాల్ని కూడా అయన హయాంలో ప్రవేశపెట్టి ఉగ్రవాదాన్ని ఆనిచేసే గట్టి కృషి చేశారు.

దేశంలొ రక్షణా వ్యవస్థను బలోపేతం చేయడానికి విదేశాల నుంచి ఆధునిక యుద్ధ పరికారాల్ని దిగుమతి చేసుకుని దేశానికి రక్షణ కవచం తొడిగారు. ఇటీవల అమెరికాలో ఐరసా సర్వ సభ్య సమేశాలలో పాల్గొన్నారు మోడి. ఉగ్రవడంతో ప్రపంచ శాంతికి ముప్పు వాటిల్లుతుందని వ్యాఖ్యానించారు. యుద్దాల తొ కాదు మానవత్వం తొ గొప్ప విజయాలు సాధించిన భారత దేశం గొప్పదన్నారు. ఒక భూగోళం అంటే విశ్వం ఒక కుటుంబం అని అయన నిందించి అగ్రదేశ నేతల ప్రశంశలు అందుకున్నారు. విదేశాలలో మన దేశ పరువు ప్రతిష్టలు తీసే విధంగా. కొందరు నేతలు మాట్లాడం మనం అనేక మార్లు గమనించాం. కానీ ప్రధాని ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని. అనే విధంగా నడుచుకుని దేశ కీర్తిని ఇమడింప చేశారు. తన మూడో సారి ఎన్నికల నిర్వహణ లో ఎంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో టిడిపి జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి విజయ సాధించారు. ఆంధ్ర ప్రదేశ్ నుండీ ఏకంగా పదకొండు మంది పార్లమెంటు సభ్యులను గెల్పించారు. ఆ రాజనీతి చతురత వల్ల కుటమి సహకారంతో మూడో సారి ముచ్చటగా ప్రధాని పీఠం మీద ఆశీనులైనారు. మోడిలో ఒక నాయకత్వ లక్షణాలు దిరత్వం చతురత విలక్షణత్వం వీరత్వం పుష్కలంగా ఉన్నాయి. వీటి ఆధారంగా చేసుకుని అయన మూడు సార్లు ముఖ్య మంత్రి మూడు సార్లు ప్రధాన మంత్రి పదవులను కైవసం చేసుకున్నారు.

# మరో ప్రపంచ యుద్ధాన్ని ఐరాస ఆపగలదా?

● 20వ శతాబ్దం మానవాళిని అతలాకుతలం చేసింది ● సమస్యల పరిష్కారానికి ఒక బహుముఖీన అంతర్జాతీయ సంస్థ అవసరం
● ఐ.రా.స. సాధారణ సభలో సభ్యత్వం కలిగి ఉంటుంది ● సర్వప్రతినిధి సభలో ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించిన అన్ని దేశాలకు సభ్యత్వం
● ప్రాదేశిక సమగ్రత కాపాడడం, యుద్ధభయాన్ని తొలగించడం, శాంతిని నెలకొల్పడం ఎనిమిది అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి

రామ కిష్టయ్య సంగన భట్ల
9449595494



అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఐక్య రాజ్య సమితి దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21 తేదీన జరుపుకుంటాయి. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది.1981లో సెప్టెంబర్ 21న ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశం ప్రారంభ సందర్భంగా కోస్టారికా సమర్పించిన తీర్మానం ప్రకారం ప్రతి ఏటా సెప్టెంబర్ 21ని ప్రపంచ శాంతి దినంగా జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది. తొలి ప్రపంచశాంతి దినాన్ని 1982 సెప్టెంబర్ లో నిర్వహించారు . 2002 లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 21 వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవ నిర్వహణకు శాశ్వత తేదీగా ప్రకటించడం జరిగింది . ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి , మానవ హక్కులపై సమష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. 20వ శతాబ్దం మానవాళిని అతలాకుతలం చేసింది. 1930 నాటి మహామాంద్యం వల్ల ఐరోపాలో నియంతలు అధికార పీఠాలు అధిరోహించారు. ఆపై సంభవించిన రెండో ప్రపంచ యుద్ధం, మానవాళి చరిత్రనే రక్తాక్షరాలతో లిఖించింది. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి ఒక బహుముఖీన అంతర్జాతీయ సంస్థ అవసరమని ప్రపంచ నాయకులు భావించారు. ఆ భావనకు ఒక రూపం కల్పించారు. తరవాత అదే ఐక్యరాజ్య సమితిగా ఆవిర్భ వించింది. నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించుటలో విఫల మగుటచే దానికి ప్రత్యామ్నాయంగా 1945లో ఐక్యరాజ్య సమితి స్థాపించ బడింది. ప్రతి సభ్య దేశమూ ఐ.రా.స. సాధారణ సభలో సభ్యత్వం కలిగి ఉంటుంది. ఐ.రా.స. చార్టర్ 2వ ఛాప్టర్ 4వ ఆర్టికల్ ప్రకారం ఏదైనా దేశానికి ఐ.రా.స. సభ్యత్వం రావాలంటే ఐ.రా.స. భద్రతా సభ ఆమోదంపై, ఐ.రా.స. సాధారణ సభ తీర్మానం జరగాలి. నియమాల ప్రకారం సంపూర్ణ స్వాధిపత్యం ఉన్న దేశాలు మాత్రమే సభ్యత్వానికి అర్హత కలిగి ఉంటాయి. కాని ఐ.రా.స. ఏర్పాటు సమయంలో చేరిన నాలుగు ఆరంభ సభ్య దేశాలకు (బెలారస్, భారత దేశం, ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్) అప్పటికి సంపూర్ణ స్వాతంత్ర్యం లేదు. అంతే కాకుండా భద్రతా సభ ఆమోదం ఉండాలన్న నిబంధన కారణంగా మాంటివిడియో కన్వెన్షన్ ప్రకారం స్వాధిపత్యం కలిగిన కొన్ని దేశాలు కూడా, మరి కొన్ని ఐ.రా.స. సభ్య దేశాలు వ్యతిరేకించిన కారణంగా ఐ.రా.స. సభ్యత్వం కలిగి లేవు. 1945లో ఐ.రా.స. ఏర్పడినప్పుడు 51మంది సభ్య దేశాలున్నాయి. వాటిలో 49 దేశాలు ఇప్పటికీ సభ్యులుగా ఉన్నాయి. లేదా వారి సభ్యత్వం వేరే దేశాలకు సంక్రమిం చింది. ఉదాహరణకు సోవియట్ యూనియన్ సభ్యత్వం రష్యాకు సంక్రమించింది. ప్రస్తుతము 193 దేశాలు ఐక్యరాజ్య సమితిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. ఐక్యరాజ్య సమితిలో ప్రధానంగా 6 అంగాలు ఉన్నాయి. సర్వప్రతినిధి సభలో ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించిన అన్ని దేశాలకు సభ్యత్వం ఉండగా, భద్రతా మండలిలో 15 దేశాలకు మాత్రమే సభ్యత్వం ఉంటుంది. అందులో 10 దేశాలు రెండేళ్ళ కోసారి ఎన్నిక ద్వారా సభ్యత్వం పొందగా, మరో 5 దేశాలు శాశ్వత సభ్య దేశాలు. అవి: అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. దీని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుట్టెర్స్. ఐక్యరాజ్య సమితి స్థాపించబడిన అక్టోబరు 24వ తేదీని ప్రతి సంవత్సరం ఐక్యరాజ్య సమితి దినోత్సవంగా పాటిస్తారు. రెండవ ప్రపంచ యుద్ధం జరుగు తున్న సమయంలోనే 1941 ఆగస్టులో అమెరికా అధ్యక్షుడు థియోడార్ రూజ్వెల్ట్ , బ్రిటిష్ ప్రధాని విన్స్టన్ చర్చిల్ అట్లాంటిక్ సముద్రంలో ఒక ఓడలో సమావే శమై కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అట్లాంటిక్ ఛార్టర్ అంటారు. ప్రాదేశిక సమగ్రత కాపాడడం, యుద్ధభయాన్ని తొలగించడం, శాంతిని నెలకొల్పడం, నిరాయుధీ కరణ వంటి ఎనిమిది అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. ఈ ఒప్పందమే తరువాత ఐక్య రాజ్య సమితి సిద్ధాంతాలకు మౌలిక సూత్రాలుగా గుర్తింపు పొందినది. తరువాత 1944లో వాషింగ్టన్ లోని డంబార్టన్ ఓక్స్ వద్ద జరిగిన సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా ప్రతినిధులు ఐ.రా.స. ప్రకటన పత్రం ముసాయిదాను తయారు చేశారు. 1945 ఫిబ్రవరిలో యాల్టా సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా నేతలు ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం ఒక అంతర్జాతీయ సంస్థను స్థాపించాలని తీర్మానం చేశారు. శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో 1945 ఏప్రిల్ 25నుండి జూన్ 26 వరకు జరిగిన అంతర్జాతీయ సమా వేశంలో 51 దేశాల ప్రతినిధులు పాల్గొని ఐక్య రాజ్య సమితి ఛార్టర్పై సంతకాలు చేశారు. 1945 అక్టోబరు 24న న్యూయార్క్ నగరంలో ఐక్య రాజ్య సమితి లాంఛనంగా ప్రారంభమైంది. యుద్ధాలు జరగకుండా చూడటం, అంతర్జాతీయ తగాదాలను శాంతి యుతంగా పరిష్కరించడం, దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడం, అంతర్జాతీయ బాధ్యతలను అన్ని దేశాలు గౌరవించే టట్లు చేయడం, సాంఘిక అభివృద్ధి సాధించి, మానవ జీవితాలను సుఖమయం చేయడం తదితరాలు సమితి ఆశయాలు. అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్వెల్ట్ 'యునైటెడ్ నేషన్స్' అనే పదాన్ని తొలిసారి ప్రవేశ పెట్టాడు. ఐరాస పతాకాన్ని 1947 అక్టోబరు 20న ఆమోదించారు. ఈ పతాకం లేత నీలం, తెలుపు రంగుల్లో ఉంటుంది. పతాకం మధ్యలో ఐరాస చిహ్న మైన ప్రపంచ పటం రెండు ఆలివ్ కొమ్మల మధ్య ఉంటుంది. ఆలివ్ కొమ్మలు శాంతికి చిహ్నం. ఐరాసకు ఆరు అధికారిక భాషలున్నాయి అవి చైనీస్, ఇంగ్లిష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్, అరబిక్.

ఐక్యరాజ్య సమితికి 6 ప్రధానాంగాలు ఉన్నాయి. సర్వ ప్రతినిధి సభ, సచివాలయం, ధర్మకర్తృత్వ మండలి, ఆర్థిక, సాంఘిక మండలి, అంతర్జాతీయ న్యాయస్థానం (అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తి పదవిని నలుగురు భారతీయులు చేపట్టారు.1.బెనగళ్ నరసింగరావు, 2. కె.నాగేంద్రసింగ్, . రఘునందన్ స్వరూప్ పాఠక్, 4. దల్వీర్ భండారీ (ప్రస్తుతం కొనసాగుతున్నారు.) ఐక్యరాజ్య సమితి స్థాపించిన నాటి నుండి నేటి వరకు 79 సంవత్సరాల కాలంలో ప్రపంచ శాంతికి దోహదం చేసే ఎన్నో కార్యకలాపాలను నిర్వహించింది. ఐతే ప్రపంచాన్ని వణికిస్తున్న తీవ్రవాదాన్ని నివారించడంలో సమితి విఫలం అయ్యింది. ఐక్యరాజ్య సమితిలోని అగ్ర రాజ్యాల ఆధిపత్యం కొనసాగు తుండటం చిన్న దేశాలకు శాపంగా మారుతున్నది. అగ్ర రాజ్యాల చేతిలో ఉన్న ఐరాస తన లక్ష్యాలను నెరవేర్చలేక పోతున్నది. కాలం గడుస్తున్న కొద్దీ ఐరాస బలహీన పడుతున్నదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. 79 ఏళ్ళ పాటు ప్రపంచ శాంతికి అవిరళమైన కృషి చేసిన ఐరాస మరో ప్రపంచ యుద్ధం రాకుండా చూడాలి. ఆ దిశగా కృషి చేస్తూ, మానవాళిని కాపాడ గలదని మనసారా ఆశిద్దాం.

# ప్రచారానికి పరిమితమైన రైతు సంక్షేమ పథకాలు

● రైతులకు చేరువ చేయడంలో ప్రభుత్వం ఉదాశీనత వైఖరి పనికి రాదు ● భూసారం పై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.
● భూమి పైన తేనెటీగ లేకపోతే మానవ మనుగడ అంతరించి పోతుందన్న జ్ఞానం ● సేంద్రీయ వ్యవసాయానికి పెద్ద ఎత్తున పెంపొందించాలి
● కరువు జిల్లాల్లో శీతలీకరణ గిడ్డంగులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైనారు

డా. ముచ్చుకోట . సురేష్ బాబు
9989988912




మంచి వ్యవసాయ ఫలసాయ పద్ధతులను రైతులకు చేరువ చేయడంలో ప్రభుత్వం ఉదాశీనత వైఖరి పనికి రాదు. గత పది సంవత్సరాలుగా హార్టికల్చర్ హబ్ గా రూపాంతరం చెందిన రాయలసీమ జిల్లాలో మంచి దిగుబడి, చీడ పీడలకు శాశ్విత పరిష్కారం, సేంద్రియ సాగు, నీటి వనరులపై, భూసారం పై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. రాయలసీమలో కమర్షియల్ క్రాప్స్ చీని, బొప్పాయి, దానిమ్మ,జామ, అరటి, సపోటా, కళింగర, దోస విస్తారంగా పండిస్తున్నారు. మూడు సంవత్సరాల కిందట కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధు క్రాంతి పథకం భ్రాంతి గా మిగిలిపోయింది. భూమి పైన తేనెటీగ లేకపోతే మానవ మనుగడ అంతరించి పోతుందన్న జ్ఞానం ఇక్కడి అధికారులకు లేకుండా పోయింది. తేనెటీగల పెంపకానికి రైతులకు, నిరుద్యోగులకు తక్షణమే తర్ఫీదు ఇచ్చి పెద్ద ఎత్తున తేనె సేకరణ కేంద్రాలు, మంచి దిగుబడి ఇచ్చే కెమికల్ ఫార్మింగ్ తగ్గించే విధంగా రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయానికి పెద్ద ఎత్తున పెంపొందించాలి. తేనెటీగల పెంపకం తో ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. తేనెటీగలు పరపరాగ సంపర్కం చేస్తాయి. దీంతో పైరులో ఫలదీకరణ జరిగి అధిక దిగుబడులు వస్తాయి. గృహ వైద్యానికి తేనె దివ్యౌషధంగా ఉపయోగపడుతుంది. ఇందుకు భారీ పెట్టుబడులు అవసరం లేదు. నిర్వహణకు ఎక్కువ శ్రమించాల్సిన అవసరం లేదు. తేనె పరిశ్రమ వ్యవసాయ పనులకు అడ్డురాదు. విరామ సమయంలో చేసుకోవచ్చు. సొంత భూమి ఉండాల్సిన అవసరం లేదు. పెంచే ప్రదేశం చుట్టూ పూలు పండ్ల తోటలు ఉంటే చాలు. తేనెటీగల పెంపకం పై ఆసక్తి ఉన్న వారికి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ట్రైనింగ్ ఇవ్వాల్సిన అధికారులు అది మా పరిధిలోకి రాదు మీరు ఎంటమాలజీ అధికారిని సంప్రదించండి లేకపోతే స్థానిక హార్టికల్చర్ అధికారిని సంప్రదించండి. రెండు సంవత్సరాల నెలల క్రితం సమర్పించిన దస్త్రాలకు అతీగతీ లేదు. ఈ సంవత్సరానికి మీకు రాయితీ రాదు మీరు మళ్ళీ మూడు నెలల తరువాత కలవండి అని సెలవిస్తున్నారు. ఇక సంవత్సరం పొడువునా ఉండే నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం చిన్నకారు రైతులకు ఒక్కరూ లబ్దిపొందలేదు. ఈ పథకం ఎవరు అధికారంలో ఉంటే వారికి కోటాను కోట్ల రూపాయలు రాజకీయనాయకులకు దళారులకు భోజ్యంగా రూపుదిద్దుకుంది. జిల్లాల్లో ఎవరెవరు లబ్ధి పొందారో బ్యాంకర్లు తెలియజేస్తే పథకం ఎంత లోపభూయిష్టంగా ఉందో తెలుస్తుంది. కరువు జిల్లాల్లో శీతలీకరణ గిడ్డంగులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైనారు. నాబార్డు ద్వారా సన్నకారు రైతుల సంక్షేమాన్ని పూర్తిగా తుంగలో తొక్కారు. జిల్లా కేంద్రంలో నాబార్డ్ ఆఫీసు ఎక్కడుందో తెలుసుకోవడం సామాన్య రైతులకు తీరని వృథ గా మారింది. ఐదు లక్షలు బ్యాంకు లోన్ కోసం మూడు సంవత్సరాలు ఐటి రిటర్న్ , కోలాటరల్ సెక్యూరిటీ, లీగల్ ఒపీనియన్ అన్నీ సిద్ధం చేసుకుని లంచం ఇస్తే పని జరుగుతుంది. సప్లై చైన్ మేనేజ్మెంట్ అధ్వాన్నంగా ఉంది. మార్కెట్ల లో దళారులదే పైచేయి. ఒక పక్క మార్కెట్ లో బంగారం ధర దగదగలాడుతోంది. మరోవైపు ఆ బంగారం ధరతో పోటీపడి ఉల్లి ధర ఘాటెక్కుతోంది. అయితే అందుకు భిన్నంగా టమాట, మిర్చీ రైతుల పరిస్థితి మాత్రం దయనీయంగా తయారైంది. ఆరుగాలం కష్టపడి పండించిన టమాటా మిర్చీ ధర రాక దిగాలు పడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.రాష్ట్రంలో పలు మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో ఈసారి టమాట పంట ఎక్కువ దిగుబడి ఉంది. అయితే ప్రస్తుతం టమాట రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది. మార్కెట్టుకు తీసుకువచ్చిన టమాటా ధర కిలో రెండు రూపాయలకు పడిపోవడంతో అక్కడక్కడ రైతులు రోడ్డుపై పారబోసి, పశువులకు మేతగా వేసి నిరసన వ్యక్తం చేశారు. రవాణా ఖర్చు విపరీతంగా పెరగడంతో సుదూర ప్రాంతాలల్లో మార్కెట్ కు సరుకు తరలించ లేక పోతున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ధరల స్థిరీకరణ అనేది లేదు, మూడు సంవత్సరాలుగా వ్యవసాయ పనులు రెట్టింపు అయ్యాయి. ఎంతో ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు ప్రారంభించిన కిసాన్ రైలు ఫోటో మ్యూజియంలో పెట్టుకోడానికి పనికొచ్చింది తప్ప ఏ ఒక్క రైతుకు పది పైసలు ఉపయోగం లేదని సూక్ష్మంగా గ్రహించారు. కోల్డ్ స్టోరేజి యూనిట్లు , ప్యాకింగ్ యూనిట్లు, వేర్ హౌస్ లు ఉత్పత్తి కులాలకు చెందిన రైతులకు ఒక్కటీ లేదు. జిల్లాలో మోతుబారి రైతులకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి ఇచ్చారు తప్ప రైతుల సంక్షేమం పట్టలేదు. మిల్లెట్లు సమతుల్య పోషకాహారం యొక్క గొప్ప మూలం అని, సహజ వ్యవసాయ విధానాలకు అనుగుణంగా తక్కువ నీరు అవసరం. మిల్లెట్స్ పండించడం రైతులకు, సమాజానికి అలాగే వాతావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది . వాస్తవానికి తృణ ధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు, ఓరిస్సా, చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్లలో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేది. పది సంవత్సరాల క్రిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణ ధాన్యాలు పండించే వారు, ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరిమితమయింది. ఫార్మర్స్ ఇంట్రెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారు. దేశంలో రెండు విడతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్ కార్డు ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న రైతులకు ఎంతమేరకు ఉపయోగపడుతుందో తెలుస్తూనే ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్షా చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో సేంద్రియ కర్బనం పూర్తిగా తగ్గింది. ప్రభుత్వం తక్షణమే మార్కెట్ వ్యవస్థను గాడిలో పెట్టి సన్నకారు రైతులు తాము పండించిన పంట నిల్వచేసుకోవడానికి సోలార్ కోల్డ్ స్టోరేజ్, వేర్ హౌస్ నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. దళారులు బ్రోకర్ల నుంచి రైతులు నష్టపోకుండా సరుకు ఎక్కడికి రవాణా అవుతున్నది, వేలం పాటల్లో ఎవరు పాల్గొంటున్నారు, బ్రోకర్ కమిషన్ ఎంత ? ధర ఎవరు నిర్ణయిస్తున్నారు? తరుగు ఎంత తీస్తున్నారు? అర్థం పర్థం లేని అన్ లోడింగ్ చార్జీలు డబుల్ సూట్ తో రైతులు దిగాలు పడుతున్నారు. జాడే బీలేని పశుపోషణ పాల వెల్లువ పథకాలు రూపుదిద్దాలి.

# కల్తీ లడ్డు వ్యవహారానికి రాజకీయ రంగు

ఏదైతే జరుగకూడదు అని మనమంతా అనుకున్నామో అదే జరిగింది.నిత్యం ఆ తిరుమల తిరుపతి వెంకన్న దర్శనార్థమై లక్షలాది మంది భక్తులు వివిధ రాష్ట్రాల నుండి అలసటను సైతం లెక్కచేయక ఎన్నో వ్యయ ప్రయాసనోలార్చి మరీ తరలి వస్తూ వుంటారు అనే విషయం మనందరికీ విధితమే. దీంతో అయా భక్తులు ప్రతి రోజు కూడా ఎంతో భక్తి భావంతో ఆ ఏడుకొండల స్వామికి సమర్పించే అనేక రకాల విలువైన ఆభరణాలు,కానుకలు,వస్తువులు,ఇబ్బడి ముబ్బడిగా డబ్బును హుండీలా రూపేనో మరే ఇతరాత్ర మార్గాలలోనో (టీటీడీ) తిరుమల తిరుపతి దేవస్థానం వారికి కోట్లాది రూపాయల ఆదాయం సమకురుతూనే ఉంటుంది. అంతేకాదు ప్రపంచంలోనే,విశ్వ వ్యాప్తంగా కూడా అత్యధిక సంఖ్యలో భక్తులు సందర్శించే క్షేత్రాలలో ఒకటిగా వెలుగొందుతున్న ఈ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎందుకనో అప్పుడప్పుడు కొన్ని అపశృతులు,కొన్ని చేదు ఘటనలు సంభవిస్తుండటం మూలాన ఆ మహిమాన్విత క్షేత్ర పవిత్రత కాస్తంత దెబ్బతింటుండటం ఎంతైనా అత్యంత బాధాకరమైన విషయం.అదేమాదిరి గతంలో సైతం ఈ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎంతో విలువైన స్వామి వారి అభరణాలు మాయం అయిన వార్త ఒకటి వెలుగులోకి వచ్చిన విషయం మనందరికీ తెలిసిన విషయమే.అయితే ఈ మారు మాత్రం ఏకంగా నిత్యం లక్షలాది మంది వెంకన్న భక్తులు వారి వారి దర్శనం ముగిసిన తర్వాత తమతో పాటు కొనుగోలు చేసి మరీ తీసుకువెళ్లే తిరుమల తిరుపతి దేవస్థానం వారు తయారు చేయించే లడ్డులోనే కల్తీ జరిగిందనే ఓ అత్యంత ఏ మాత్రం జీర్ణించుకోలేని చేదు వార్త ఒకటి గత కొన్ని రోజులుగా అయా పత్రికలలో,అయా మీడియా ఛానెళ్లలో హల్ చల్ చేస్తుండటం ఎంతైనా ఓ దురదృష్టకరమైన,దిగ్భ్రాంతికరమైన విషయం.ఈ విషయంలో ఒక్కసారి మనం రాజకీయాలను కాస్త పక్కకు పెట్టి ఆలోచిస్తే ఆ లడ్డు తయారీలో జంతువుల కొవ్వుతో కూడిన నెయ్యిని వాడుతున్నారనే ఓక దుర్వార్త గత కొన్ని రోజులుగా బాగా ప్రచారంలోకి రావడంతో ఒక్కసారిగా కోట్లాది మంది వెంకన్న భక్తుల మనోభావాలు బాగా,తీవ్రంగా గాయపడ్డాయి అనే మాట సత్య దూరం కాదు.అంతేకాదు లడ్డు నాణ్యత సైతం తగ్గిందనే వార్త ఒకటి బయటకు గుప్పు మనడంతో మరొమారు టీటీడీ దేవస్థానం యొక్క పరువు, ప్రతిష్టలకు కాస్తంతా భంగం వాటిల్లినట్లయింది. అయితే ఇలాంటి అనారోగ్యకరమైన,ప్రతికూలమైన పరిస్థితులు తిరుమల తిరుపతి దేవస్థానంలో తలెత్తడంతో వాటి దిద్దుబాటుకు తక్షణమే ఉపక్రమించాల్సింది పోయి వాటిని కూడా తమ స్వలాభం కోసం వాడుకునేందుకు ప్రయత్నించడం అనేది ఏ పార్టీ వారికి కూడా అంతా మంచి సంప్రదాయం కానే కాదు. ఏదిఏమైన నిత్యం ఎక్కడో సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ఈ తిరుమల తిరుపతి దేవస్థానానికి తండోప తండాలుగా తరలివచ్చి మరీ ఏడుకొండలవాడ వెంకటరమణ,అనాధరక్షక, అపద్బాంధవ,దీనజనవల్లభుడా గోవిందా గోవిందా అని గోవిందనామ స్మరణ చేస్తూ ఆ దేవదేవుని సన్నిధిలో,ఆ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని సమక్షంలో ఎనలేని భక్తి భావంతో మునిగితేలియాడుతూ వుంటారు,సేద తీరుతుంటారు అనే మాట అక్షర సత్యం.ఒక్కసారి ఆ వెంకన్న దర్శనం చేసుకుంటే చాలు తమ జీవితాలు ధన్యం అయినట్లుగా వారు భావిస్తూ వుంటారు. అలాంటి అత్యంత పవిత్రమైన గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రం అయిన తిరుమల తిరుపతి దేవస్థానంలో దురదృష్టవశాత్తు తరచుగా ఇలాంటి మాయని మచ్చ లాంటి ఘటనలు జరుగుతుండటం ఎంతైనా శోచనీయం,క్షమార్కం కానీ విషయం.ఏమైనా ప్రస్తుతం అధికారంలో వున్న రాష్ట్ర ప్రభుత్వం వారు,మిగతా అన్ని ప్రతిపక్ష పార్టీలు సైతం దయచేసి తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారానికి ఏ మాత్రం రాజకీయ రంగు పులుమకుండా ఈ తిరుపతి లడ్డు లో కల్తీ నెయ్యి వాడేలా పరిస్థితులను కల్పించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా వారిపై తక్షణమే కఠిన చర్యలు మన పోలీస్, న్యాయ శాఖ వారు తీసుకునేలా తీవ్ర ఒత్తిడిని తీసుకురావాలి.లేకపోతే కోట్లాది మంది భక్తుల అగ్రవేశాలకు,ఆగ్రహానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు గురికావాల్సి వస్తుంది. అన్నింటికి మించి దేశవ్యాప్తంగానే కాదు, విశ్వ వ్యాప్తంగా కూడా ఓ గొప్ప మహిమాన్విత క్షేత్రంగా భాసిల్లుతున్న ఈ తిరుమల తిరుపతి దేవస్థానంలో మరోమారు ఇలాంటి మకిలీ అంటిన,మాయని మచ్చతో కూడిన ఘటనలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన గురుతర బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం వారిపై,టీటీడీ దేవస్థానం వారిపై,దేవాదాయ శాఖ మంత్రివర్యులపై, దేవాదాయ శాఖ అధికారుల భుజస్కందాలపై ఎంతైనా వుంది.ఏడుకొండలవాడ వెంకటరమణ, వడ్డీకాసులవాడ గోవిందా గోవిందా!

బుగ్గన మధుసూదనరెడ్డి 9000369660

# బిజినెస్



## భారీ లాభాల్లో ముగిసిన మార్కెట్ సూచీలు

**సెన్సెక్స్ 666, నిఫ్టీ 211 పాయింట్లు చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్గా ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత పుంజుకున్నాయి. ఆటో, మెటల్స్ స్టాక్స్ మద్దతుతో సూచీలు రాణించాయి.

నిఫ్టీ, సెన్సెక్స్ తాజా జీవనకాల గరిష్ఠాలను నమోదు చేశాయి. నిఫ్టీ 26,100, సెన్సెక్స్ 85,800 ఎగువన ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 85,167.56 పాయింట్ల వద్ద (85,169.87) ఫ్లాట్గా ప్రారంభమైంది. కొనుగోళ్ల మద్దతుతో లాభాల బాటపట్టింది. ఇంట్రాడేలో 85,106.74 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ..

తర్వాత 85,930.43 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని నమోదుచేసింది. చివరికి 666.25 పాయింట్ల లాభంతో 85,836.12 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 26,250.90 పాయింట్లతో సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. చివరకు 211.90 పాయింట్ల లాభంతో 26,216.05 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.65 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మూడు షేర్లు మినహా అన్నీ లాభాల్లో ముగిశాయి. మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, జేఎస్డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ఫైనాన్స్, సన్ఫార్మా, నెస్లే ఇండియా, హెచ్యూఎల్, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి. ఎల్అండ్టీ, ఎన్టీపీసీ, హెచ్డీఎఫ్సీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.36 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2,692.10 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.

## థామ్సన్ అందిస్తున్న అత్యుత్తమ డిస్కౌంట్లు



హైదరాబాద్ : ఫ్రెంచ్ వినియోగదారుల ఉపకరణాల బ్రాండ్ థామ్సన్ 27 సెప్టెంబర్, 2024 నుండి ప్రారంభమయ్యే ఫ్లిప్కార్ట్ బిగ్ బిలియన్ డే సేల్ సందర్భంగా స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషీన్లు & స్పీకర్లపై సంవత్సరంలో అతిపెద్ద డీల్సును ప్రకటించింది. ఈ సేల్ 26 సెప్టెంబర్ 2024న ముందస్తు యాక్సెస్తో ప్రారంభమవుతుంది. కస్టమర్లు తమ థామ్సన్ ఆండ్రాయిడ్ టీవి లలో ప్రత్యేకంగా సోనీ లివ్ , జీ 5 మరియు 27 ఇతర ఒరిజినల్ యాప్లకు 3-నెలల ఓటిటి ప్లే సబ్స్క్రిప్షన్ను ఉచితంగా అందుకుంటారు. అతి తక్కువగా రూ. 5,999/ ప్రారంభమయ్యే థామ్సన్ , ప్రతి విభాగంలో అత్యంత సరసమైన ఉత్పత్తులను అందిస్తూ కొన్ని అసమానమైన ఆఫర్లను అందించడానికి సిద్ధంగా ఉంది. థామ్సన్ టాప్ లోడ్ ఫుల్లీ ఆటోమేటిక్ వాషింగ్ మెషిన్ మోడల్లు ఆకర్షణీయమైన మెరూన్ కలర్లో అత్యంత సరసమైన ధర రూ. 12,999కి విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఆల్ఫాబీట్25 మరియు ఆల్ఫాబీట్60 అనే రెండు ఫ్లాగ్షిప్ సౌండ్బార్లతో తమ కొత్త కేటగిరీ ఆడియోను విడుదల చేసినట్లు వెల్లడించింది. వచ్చే ఐదు నెలల్లో 20కి పైగా మోడళ్లను విడుదల చేసేందుకు థామ్సన్ సన్నాహాలు చేస్తోంది. రెండు కొత్త సౌండ్ బార్లు బిబిడి కోసం వరుసగా రూ. 1499 & రూ. 3599 ప్రత్యేక ధరలో లభిస్తాయి.

## వివో వి 40ఈ వచ్చేసింది





న్యూఢిల్లీ వివో, వినూత్న గ్లోబల్ స్మార్ట్ఫోన్ బ్రాండ్, వి40 సిరీస్కి సరికొత్త జోడింపును ప్రారంభించింది.అన్ని కొత్త వివో వి 40ఈ , 5500 మెగాహెడ్జెస్ బ్యాటరీ విభాగంలో భారతదేశపు అత్యంత సన్నని స్మార్ట్ఫోన్. విలాసవంతమైన డిజైన్ను కలిగి ఉంటుంది. మరియు అత్యుత్తమ-తరగతి లక్షణాలతో ప్యాక్ చేయబడింది. వివో వి 40ఈ దాని విభాగంలో ఒక అద్భుతమైన ఆఫర్. సెగ్మెంట్ లీడింగ్ పోర్ట్రెయిట్ అనుభవాన్ని అందించే వి-సిరీస్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, వి 40ఈ వివో యొక్క ప్రత్యేకమైన స్టూడియో క్వాలిటీ ఆరా లైట్ మరియు మెరుగైన ఏఐ పోర్ట్రెయిట్ సూట్ ద్వారా మరింత శక్తివంతం చేయబడిన ప్రముఖ పోర్ట్రెయిట్ సామర్థ్యాలతో సమర్థవంతమైన డ్యూయల్ కెమెరా సెటప్ను అందిస్తుంది. రాయల్ మరియు ఆధునిక సౌందర్యంతో ప్రేరణ పొందిన వివో వి 40ఈ రెండు రంగుల వేరియంట్లలో లభిస్తుంది. రాయల్ బ్రాంజ్ మరియు మింట్ గ్రీన్. దీని ధర 8 జిబి128 బిజి వేరియంట్కురూ 28,999 (పన్నులతో సహా) మరియు 8 జిబి256 జిబి వేరియంట్ కోసం రూ 30,999 (పన్నులతో కలిపి) ఉంటుంది. వినియోగదారులు ఈరోజు నుండి స్మార్ట్ఫోన్ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు మరియు అక్టోబర్ 2, 2024 నుండి వివో ఇండియా ఇ-స్టోర్, ఫ్లిప్కార్ట్ మరియు అన్ని భాగస్వామి రిటైల్ స్టోర్లలో స్మార్ట్ఫోన్ను కొనుగోలు చేయవచ్చు.

## దుబాయ్లో ఉత్తమ డెజర్ట్ ప్రదేశాలు



తియ్యందనాలు ఇష్టపడే వారికోసం దుబాయ్ లోని తీపి రుచుల అస్వాదన ఇష్టమైన వ్యాపకం. ఆనందకరమైన రుచులు మరియు మరపురాని అనుభవాలను ఇది అందిస్తుంది. ఇక్కడ నగరం యొక్క అత్యుత్తమ డెజర్ట్ క్యూరేటెడ్ జాబితా ఉంది. లొవె వద్ద చాక్లెట్ సన్ఫ్చేక్ : దుబాయ్లోని అల్ బరారీలో ఉన్న లోవ్, వినూత్నమైన వంటకాలకు ప్రసిద్ధి చెందింది. కాఫీ గ్రైండ్ కారామెల్ మరియు హనీ క్రంచ్తో వారి చాక్లెట్ సన్ఫ్చేక్ , రిచ్ చాక్లెట్ మరియు బిట్టర్స్వీట్ కాఫీ కారామెల్ యొక్క మిశ్రమాన్ని అందిస్తుంది. స్కాలిని దుబాయ్ వద్ద టిరామిసు : జుమేరా బీచ్లోని ఫోర్ సీజన్స్ రిసార్ట్ దుబాయ్లో ఉన్న స్కాలిని , ఆహ్లాదకరమైన ఇటాలియన్ వాతావరణంలో అద్భుతమైన టిరామిసును అందిస్తుంది. ప్రతి స్పూన్ ప్రామాణికమైన అనుభవానికి వాగ్దానం చేసే అధిక-నాణ్యత పదార్థాలతో, ఖచ్చితమైన లేయర్డ్ ఫ్లేవర్ల సింఫనీగా ఉంటుంది. మాసిమోస్ గెలాటో : మాసిమో యొక్క గెలాటో ఇటాలియన్ కళాత్మక సంప్రదాయం యొక్క అసలైన రుచిని అందిస్తుంది. సహజ పదార్థాలతో ప్రతిరోజూ తాజాగా తయారు చేయబడుతుంది. డార్క్ చాక్లెట్ వంటి శాకాహార ఎంపికలు కూడా అందుబాటులో ఉన్నాయి. షాంఘై మీ వద్ద చైనీస్ ఫార్చ్యూన్ కుకీ : తూర్పు ఆసియా కలినరీ సంప్రదాయాలను గౌరవిస్తూ షాంఘై మాయి ఆర్ట్ డెకో సొబగులను అందిస్తుంది.బొంబాయి బంగ్లా వద్ద కొబ్బరి రసమలై : సాంప్రదాయ మరియు ఆధునిక కలయికతో కూడిన బాంబే బంగ్లా, కుంకుమపువ్వు పాలపై , అద్భుతమైన కొబ్బరి రస్మలైని అందిస్తోంది. ఈ డెజర్ట్ భారతీయ వంటల వారసత్వాన్ని సమకాలీన నైపుణ్యంతో మిళితం చేస్తుంది. అల్ సమాది స్వీట్స్ వద్ద బుకాజ్ : సాంప్రదాయ అరబిక్ డెజర్ట్లకు ప్రసిద్ధి చెందిన డీరాలోని అల్ సమాది స్వీట్స్ 1970ల నుండి విందులను అందిస్తోంది. మీరు మధ్యప్రాచ్యంలోని ప్రామాణికమైన రుచి కోసం వారి ఐకానిక్ హలావెట్ ఎల్-జిబ్ని ప్రయత్నించవచ్చు.

## ఇనార్బిట్ మాల్స్లో డెస్టినేషన్ గేమ్ పలాసియో



హైదరాబాద్ : షాపింగ్ సెంటర్ స్పేస్లో అగ్రగామిగా ఉండటంతో పాటుగా హైదరాబాద్ యొక్క అత్యుత్తమ 'బ్రిడ్జ్ టు లగ్జరీ' ప్రాంగణంగా వెలుగొందుతున్న ఇనార్బిట్ మాల్స్, ది గేమ్ పలాసియో ను వైభవంగా ప్రారంభించినందుకు సంతోషంగా వుంది. దాదాపు 26,146 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్ యొక్క లెవల్ 5లో ఏర్పాటు చేయబడిన ఈ అత్యాధునిక వినోద కేంద్రం హైదరాబాద్లో ఈ తరహా గేమింగ్ సెంటర్ లలో మొట్టమొదటిదిగా గుర్తించబడింది మరియు నగరంలో విశ్రాంతి మరియు వినోదాన్ని పునర్నిర్వచించటానికి హామీ ఇస్తుంది. ఇనార్బిట్ మాల్స్ లీజింగ్, మార్కెటింగ్ & కార్పొరేట్ కమ్యూనికేషన్, ఎస్ వి పి & హెడ్ రోహిత్ గోపాలని మాట్లాడుతూ, "ది గేమ్ పలాసియో ద్వారా భారతదేశంలోని అత్యుత్తమ ఆర్కేడ్ అనుభవాలలో ఒకదాన్ని హైదరాబాద్కు తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉంది, ఈ తరహా వినోదం ఈ ప్రాంతంలో ఇదే మొదటిది! ఈ ప్రారంభం మా అభిమానులకు కొత్త అనుభవాలను తీసుకురావాలనే మా నిరంతర ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అనుభవాలను ఒకే చోట అందించటం ద్వారా విశ్రాంతిలో కొత్త శకాన్ని సూచిస్తుంది" అని అన్నారు.స్నో వరల్డ్ ఎంటర్టైన్మెంట్ వ్యవస్థాపకుడు ప్రసూక్ జైన్ మాట్లాడుతూ, "మా 7వ గేమ్ పలాసియోను ప్రారంభించడం , ఒక ప్రధాన వినోద గమ్యస్థానాన్ని రూపొందించాలనే మా ప్రయత్నం లో ఒక మైలురాయిని సూచిస్తుంది. అతిథులకు విలాసవంతమైన మరియు ఉల్లాసకరమైన గేమింగ్ అనుభవాన్ని అందించడం, ప్రపంచ స్థాయి సేవను మిళితం చేయడం, అత్యాధునిక సాంకేతికత మరియు సాటిలేని ఆతిథ్యాన్ని అందించడం మా లక్ష్యం. అడ్వెంచర్ మరియు డైనింగ్ సజావుగా కలిసే ప్రదేశానికి ప్రతి ఒక్కరినీ స్వాగతించడానికి మేము సంతోషిస్తున్నాము" అని అన్నారు.

## సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ లాంచ్



హైదరాబాద్ : జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సా.ఎ 6:00 ప్రారంభం ఆరంభం కానుంది. తెలుగు రాష్ట్రాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. ఈ ఆదివారం గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్తో సరిగమప సీజన్ 16 ప్రారంభం కానుంది. ఈ లాంచ్ ఎపిసోడ్లో మూడు జట్లను సపోర్ట్ చేసేందుకు ముగ్గురు ప్రముఖ సింగర్స్ హాజరు కానున్నారు. విలేజ్ వోకల్స్ను పెంచల్ దాస్, సిటీ క్లాసిక్స్ ను చిన్మయి సపోర్ట్ చేస్తుండగా మెట్రో మెలోడీస్ ను కేదన్ శర్మ సపోర్ట్ చేయనున్నారు. ఈ గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్కి ప్రముఖ గాయకుడు విజయ్ యేసుదాస్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, హైదరాబాదీ పాపులర్ రాపర్ కేదన్ శర్మ తన అద్భుతమైన పెర్ఫార్మెన్స్తో అందరినీ ఉర్రూతలూగించారు. జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ - అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్ మాదిరి గానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీగా యకులను ప్రోత్సహించడమే మా లక్ష్యం అన్నారు.

## సృజనాత్మకత ప్రదర్శించిన వుయ్ వర్క్ ఇండియా



హైదరాబాద్ : ప్రముఖ ఫ్లెక్సిబుల్ వర్క్ స్పేస్ ప్రొవైడర్లలో ఒకటైన వుయ్ వర్క్ ఇండియా తన సుస్థిరత సదస్సు రెండో ఎడిషన్ ను హైదరాబాద్ లోని క్రిషే ఎమరాల్డ్ లో నిర్వహించింది. ప్రారంభ ఎడిషన్ విజయవంతమైన తరువాత, ఈ సంవత్సరం శిఖరాగ్ర సమావేశం ఇంధన నిర్వహణలో సహకారం, సృజనాత్మక పరిష్కారాలపై నొక్కిచెప్పింది, ఇది భారతదేశాన్ని సుస్థిర భవిష్యత్తు వైపు నడిపిస్తుంది. సుస్థిర పద్ధతులను ప్రేరేపించడానికి రూపొందించిన అధిక-ప్రభావవంతమైన చర్చలు, కీలకోపన్యాసాలు, వర్క్షాప్ల ద్వారా ఇంధన సామర్థ్యం, సుస్థిరతను పెంపొందించడానికి కార్యాచరణ వ్యూహాలను ప్రధానంగా చర్చించిన ఈ సదస్సులో పారిశ్రామిక వేత్తలు, విద్యావేత్తలు, ఆవిష్కర్తలు పాల్గొన్నారు. వుయ్వర్క్ ఇండియా సీఈఓ కరణ్ విర్వానీ మాట్లాడుతూ, "రియల్ ఎస్టేట్ రంగం చూపించే గణనీయమైన పర్యావరణ ప్రభావాన్ని గుర్తించి, క్రియాశీల మార్పుకు ఉత్ప్రేరకంగా మారడానికి మేము ముందడుగు వేశాం. సుస్థిరత అనేది వుయ్వర్క్ ఇండియాలో కేవలం కీవర్డ్ మాత్రమే కాదు... ఒక బ్రాండ్ గా, వ్యక్తులుగా మనం ఎవరనే దానిలో ఇది అంతర్భాగం. వుయ్వర్క్ ఇండియాలో, ఇంధన వినియోగాన్ని తగ్గించే దిశగా వేసే ప్రతి అడుగూ ఆరోగ్యకరమైన భూమిని, మరింత స్థితిస్థాపక వ్యాపారాలను సృష్టించే దిశగా ఒక ముందడుగు అని మేము విశ్వసిస్తున్నాము. తెలివైన, హరిత పద్ధతులను అవలంబించడం ద్వారా, మేము మా సొంత కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడమే కాకుండా, సుస్థిరతను వృద్ధి వ్యూహంలో ప్రధాన భాగంగా చేయడానికి మా సంస్థలు, ఎస్ఎంబీల కమ్యూనిటీని ప్రోత్సహిస్తున్నాము. కొత్త ఆలోచనలను ప్రేరేపించడం. కార్యాచరణ పరిష్కారాలను నడపడం, జీరో-కార్బన్ భవిష్యత్తు వైపు అర్థవంతమైన పురోగతిని సృష్టించే శాశ్వత ప్రభావాన్ని సృష్టించడం మా లక్ష్యం" అని తెలిపారు.

## క్లౌడ్నైన్ హాస్పిటల్లో వర్క్షాప్లు



బెంగళూరు : భారతదేశంలోని ప్రముఖ బర్నింగ్ సెంటర్ మరియు ప్రముఖ తల్లి మరియు శిశు సంరక్షణా ఆసుపత్రి క్లౌడ్నైన్ ఇటీవల ప్రసూతి శాస్త్రం, నియోనాటల్ కేర్ మరియు పిండం వైద్యంలో సున్నా దోషాలను నిర్ధారించడానికి అధునాతన లైఫ్ సపోర్ట్ని ప్రభావవంతమైన అనుకరణ వర్క్షాప్లను నిర్వహించింది. ఈ వర్క్షాప్లు వారి వార్షిక "కూల్ టాపిక్స్ ఇన్ పెరినాటాలజీ" సమావేశంలో భాగంగా ఉన్నాయి. ప్రసూతి వైద్యులు, నియోనాటాలజిస్టు, మత్తుమందు నిపుణులు, పిండం వైద్య నిపుణులు మరియు క్లౌడ్నైన్ లోపల మరియు వెలుపల ఉన్న సంతానోత్పత్తి నిపుణులు తల్లి మరియు బిడ్డ ఇద్దరికీ ఉత్తమ ఫలితాలను సాధించడానికి సేవలను మెరుగుపరచడానికి మరియు సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడానికి వ్యూహాలను చర్చించడానికి మరియు చర్చించడానికి సమావేశమయ్యారు. కాన్ఫరెన్స్ మొదటి రోజు, లేబర్ మేనేజ్మెంట్, నార్మల్ డెలివరీలు మరియు ఊహించని సమస్యలు, సి-సెక్షన్ టెక్నిక్స్ మరియు ఫీటల్ మెడిసిన్ విధానాలపై దృష్టి సారించి 11 వర్క్షాప్లు జరిగాయి. ఈ సెషన్లు వైద్యుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి మరియు నిజ-సమయ దృశ్యాల ద్వారా శిక్షణను మెరుగుపరచడానికి ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. రోజువారీ అభ్యాసంలో క్లిష్టమైన పరిస్థితులను నిర్వహించడానికి వారి సంసిద్ధతను ప్రయోగాత్మక శిక్షణ గణనీయంగా మెరుగుపరిచిందని దేశవ్యాప్తంగా పాల్గొనేవారు నివేదించారు. ఈ వర్క్షాప్లు దేశవ్యాప్తంగా వైద్యులు మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం తెరిచి ఉన్నాయి, ప్రజారోగ్య ధోరణులకు అనుగుణంగా మరియు మెరుగైన ప్రసూతి మరియు నవజాత సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం. వైద్యుల నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా, ఈ కార్యక్రమాలు ప్రసూతి మరియు నవజాత శిశువుల అనారోగ్యం మరియు మరణాల రేటును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి, సున్నా లోపాలను సాధించడానికి ప్రయత్నిస్తాయి.

## బిఎంసిసిలో వాటా పెంచుకున్నకోరమాండల్ ఇంటర్నేషనల్



కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ , భారతదేశపు అగ్రి సొల్యూషన్స్ కంపెనీ, సెనెగల్లోని బావోబాబ్ మైనింగ్ అండ్ కెమికల్స్ కార్పొరేషన్లో అదనపు ఈక్విటీ వాటాను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. పరిమితం చేయబడింది. కోరమాండల్ బిఎంసిసి లో అదనంగా 8.82% ఈక్విటీ వాటాను కొనుగోలు చేస్తుంది, దాని మొత్తం వాటాను 53.8%కి తీసుకువెళుతుంది. కోరమాండల్ బిఎంసిసి లో USD 3.84 మిలియన్లు (రూ 32 కోర్లు) పెట్టుబడి పెడుతుంది, దీనితో పాటుగా ఇన్ఫ్యూషన్ విస్తరణ ప్రాజెక్టుకు మరియు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి. 6.5 మిలియన్ల యుఎస్ డాలర్లు (రు 54 కోట్లు) లోన్ పెట్టుబడి గురించి కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ & సిఈఓ, ఎస్ శంకరసుబ్రమణియన్ మాట్లాడుతూ, "భారతదేశం తన రాక్ అవసరాలలో ఎక్కువ భాగం దిగుమతి చేసుకోవడంతో, రాక్ ఫాస్ఫేట్ గనులలో పెట్టుబడి దాని ఫాస్ఫేట్ ఎరువుల కోసం దీర్ఘకాలిక సరఫరా భద్రతను పొందడం చాలా కీలకం. ఉత్పత్తి. సెనెగల్ రాక్ ప్రస్తుతం కోరమాండల్ యొక్క విశాఖపట్నం యూనిట్లో ఇతర రాతి వనరులతో మిళితం చేయబడుతోంది, తద్వారా మాకు కార్యాచరణ సౌలభ్యాన్ని అందిస్తుంది. గత రెండు సంవత్సరాలుగా, ఇన్ఫ్యూషన్ విస్తరణ ప్రాజెక్టుకు మరియు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి. వద్ద రాక్ ఉత్పత్తిని ఆప్టిమైజ్ చేయడానికి మేము అనేక కార్యక్రమాలు చేపట్టాము మరియు కంపెనీ కాకినాడ యూనిట్లో రాబోయే ఫాస్ఫారిక్ యాసిడ్ ప్లాంట్కు రాక్ ఫాస్ఫేట్ను సురక్షితం చేయడంలో పెరిగిన నిర్గమాంశ మద్దతునిస్తుంది అన్నారు.

## అక్రమ వ్యాపారానికి కఠిన శిక్షలు తప్పవు



న్యూఢిల్లీ : చట్టవిరుద్ధంగా నిమగ్నమై ఉన్న వ్యక్తుల సంబంధాన్ని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని వాణిజ్యం మరియు కార్యకలాపాలు. భారత ప్రభుత్వంలోని ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి & రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్ బిట్టు నొక్కి చెప్పారు. ఎఫ్ఐసిసిఐ - సిఏఎస్సిపిడిఈ 10వ ఎడిషన్ - ' మాస్క్రాడ్ 2024'లో ఆయన ప్రసంగిస్తూ, మన ఆర్థిక వృద్ధిని నాశనం చేసే దుర్మార్గపు అంశాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని అధిగమించడానికి వివిధ ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల మధ్య సమన్వయం కీలకమని మిస్టర్ బిట్టు నొక్కి చెప్పారు. "కలిసి, మేము బలమైన కార్యక్రమాలతో ఈ బెదిరింపులను ఎదుర్కోవడానికి ప్రపంచ సహకారాన్ని పెంపొందించుకుని, స్థితిస్థాపక ఆర్థిక వ్యవస్థలను నిర్మిస్తాము. కలిసి భారత్ భవిష్యత్తును కాపాడుకుందాం" అన్నారాయన. ఫిక్కీ క్యాస్కేడ్ నివేదికలోని అభిప్రాయాలు మరియు అభిప్రాయాలు చట్టవిరుద్ధమైన వ్యాపార కార్యకలాపాలపై భారీగా దిగివచ్చేందుకు ప్రభుత్వానికి సహాయపడతాయని పేర్కొన్నారు. "శిక్ష తప్పనిసరి, మరియు నేరస్థుల మనస్సులలో భయాన్ని కలిగించడం చాలా ముఖ్యం, వారు అక్రమ వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమైతే వారికి కఠినమైన జరిమానాలు ఉంటాయి," పేర్కొన్నారు. ఎఫ్ఐసిసిఐ మాస్క్రాడ్ '- ఛైర్మన్ . అనిల్ రాజ్పుత్ మాట్లాడుతూ, "చట్టబద్ధమైన మరియు అక్రమ ఆటగాళ్లకు ప్రధాన దృష్టి సమూహంగా వినియోగదారులు ఉన్నారు మరియు కొనసాగుతారు. నేటి సాంకేతికత-ఆధిపత్య భూభాగంలో, కృత్రిమ మేధస్సు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది మరియు ప్రస్తుతం మేము మా వ్యాపారాలు మరియు సమాజంపై ఈ సాంకేతికత యొక్క సానుకూల ప్రభావాన్ని చూస్తున్నాము. ఏది ఏమైనప్పటికీ, పోకిరీ ఎలిమెంట్లు రంగంలోకి దిగి, పరిశ్రమకు మరియు సమాజానికి అపరిమితమైన విపత్తుగా మారే సవాలును సృష్టించే సమయం చాలా దూరంలో లేదు. ప్రస్తుత కాలంలో విధాన రూపకల్పన ఈ విషయంపై ఉన్న పరిస్థితులకు మరింత అనుగుణంగా ఉంది మరియు చట్టవిరుద్ధమైన వాణిజ్యానికి వ్యతిరేకంగా బలమైన రక్షణను పెంచినందుకు నేను అమలు చేసే సంస్థలను కూడా అభినందించాలి. అన్నారు.

## ఏ డబ్ల్యూ ఎస్ ఇండియా ' వికసిత్ భారత్ 2047'



న్యూ డిల్లీ : యమజాన్ వెబ్ సర్వీసెస్( ఏ డబ్ల్యూ ఎస్) ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు జాతీయ ఆరోగ్య అధికారత్వాన్ని( ఎన్ హెచ్ ఏ) , గవర్నమెంట్ ఈ- మార్కెట్ ప్లేస్ ( జి ఈ ఎం) మరియు పబ్లిక్ విభాగం యొక్క బ్యాంక్ ల సంఘమాన్ని(పి ఎస్ బి ఏ) ని ప్రకటించింది మరియు అది ఏ డబ్ల్యూ ఎస్ టెక్నాలజీ ని వినూత్నంగా, కొత్తగా మరియు సంరక్షణ పరిష్కారాలను అందించింది మరియు భారత దేశాన్ని డిజిటల్ మార్పిడి ప్రయాణానికి అందిపుచ్చుకుంది. ఓపెన్ డిజిటల్ ఆరోగ్య వ్యవస్థ కి ఎన్ హెచ్ ఏ మిషన్ మద్దతు ఇస్తూ సృష్టిస్తుంది మరియు మద్దతు ఇస్తుంది. ఎన్ హెచ్ ఏ ఏ డబ్ల్యూ ఎస్ మీద నిర్మిస్తూ ఆరోగ్య సంరక్షణ ని ప్రజాధరణ-స్కేల్ ని ఏర్పరుస్తుంది. న్యూఢిల్లీలో జరిగిన ఏడబ్ల్యూ ఎస్ ఎంపవర్ ఇండియా కార్యక్రమంలో భారతదేశంలోని ప్రభుత్వ రంగ వినియోగదారులకు మద్దతు ఇచ్చే ఈ ఉదాహరణలను ఎడబ్ల్యుఎస్ పంచుకుంది. స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన సంస్థగా మార్చాలన్న భారత ప్రభుత్వ దార్శనికతకు ప్రాతినిధ్యం వహించే విక్సిత్ భారత్ 2047 ఈ ఏడాది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. "మా యొక్క చాలా మంది వినియోగదారులు చిన్న స్టార్ట్ అప్ ల నుంచి పెద్ద సంస్థల వరకు వారి క్లౌడ్ పెట్టుబడులను పెంచి వ్యర్థాన్ని తగ్గించాలి అని అనుకుంటున్నారు. ఇది ఇండియా లో చాలా క్లిష్టమైనది. ఇక్కడ మన్నికైన, మెరుగైన డిజిటల్ వ్యవస్థలను నిర్మించడం మరియు 1.4 బిలియన్ల మందికి అందించడం ఒక సవాలు వంటిది." అని యమజాన డాట్ కామ్ యొక్క ముఖ్యమైన టెక్నాలజీ అధికారి డాక్టర్ వర్నర్ వొగెల్స్ ఒక ముఖ్యమైన సన్నివేశాన్ని ప్రస్తావిస్తూ అన్నారు. "పొదుపు ఆర్కిటెక్ట్ విధానం ఖర్చు-అవగాహన, స్థిరమైన మరియు ఆధునిక నిర్మాణాలను నిర్మించడానికి ప్రధాన సూత్రాలను అందిస్తుంది, అడ్డంకులను ఆవిష్కరణకు ఉత్ప్రేరకాలుగా మారుస్తుంది. తక్షణ సవాళ్లను పరిష్కరించడమే కాకుండా సుస్థిర, దీర్ఘకాలిక వృద్ధికి పునాది వేసే సృజనాత్మక పరిష్కారాలను సృష్టించడం ద్వారా భారతదేశంలోని బిల్డర్లు మరియు సంస్థలు ఈ సూత్రాలను స్వీకరించడానికి ఎలా సిద్ధంగా ఉన్నాయో నేను స్ఫూర్తి పొందాను.," అని యమజాన డాట్ కామ్ యొక్క ముఖ్యమైన టెక్నాలజీ అధికారి డాక్టర్ వర్నర్ వొగెల్స్ అన్నారు.

## హిందుస్థాన్ జింక్ మారథాన్ కోసం
## ఉదయపూర్ సిద్ధం



అత్యంత అందమైన మారథాన్గా మరియు ప్రపంచంలోని అత్యంత అందమైన మారథాన్లలో ఒకటిగా గుర్తింపు పొందింది, హిందుస్థాన్ జింక్ చేత వేదాంత జింక్ సిటీ హాఫ్ మారథాన్, ఐకానిక్ ఉదయపూర్ ఫీల్డ్ క్లబ్లోని ప్రారంభ రేఖకు ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది పాల్గొనేవారిని ఆకర్షించడానికి సిద్ధంగా ఉంది. 29 సెప్టెంబర్ 2024 ఆదివారం . లక్షలాది నగదు రివార్డులు మరియు వోచర్లతో కూడిన ప్రైజ్ పూల్తో, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం గంభీరమైన ఆరావళి కొండ మధ్య ప్రశాంతమైన ఫతే సాగర్ సరస్సు చుట్టూ తిరిగే అద్భుతమైన మార్గంలో ఎలైట్ రన్నర్లతో పాటు వేలాది మంది మారథాన్ ఔత్సాహికులను ఒకచోట చేర్చేందుకు ఏర్పాటు చేయబడింది. పరిధులు. హిందుస్థాన్ జింక్ ఉత్పత్తి చేసిన అత్యుత్తమ జింక్తో తయారు చేయబడిన విలక్షణమైన పతకంతో పరుగును ముగించేటటువంటి నగరం యొక్క అద్భుతమైన అందాలను అనుభవించే ఏకైక అవకాశం ఫినిషర్లకు ఉంటుంది. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ సిఈఓ అరుణ్ మిశ్రా సమక్షంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ పతకాన్ని ఆవిష్కరించారుబీ డాక్టర్ మనోజ్ సోని, ఏబిసిఆర్ వ్యవస్థాపకుడుబీ ఉమేష్ మన్వానీ, గౌరవ కార్యదర్శి ఫీల్డ్ క్లబ్ ఉదయపూర్ మరియు హిందుస్థాన్ జింక్ యొక్క ఇతర ప్రముఖులు. హాజరయ్యారు. ప్రారంభ మారథాన్లో శ్రీ కృష్ణ ప్రకాష్, ఐపిఎస్, మహారాష్ట్ర పోలీస్ చీఫ్ (ఫోర్స్ వన్) రేస్ అంబాసిడర్గా ఉంటారు. ఉదయపూర్ ఫీల్డ్ క్లబ్ గౌరవ కార్యదర్శి శ్రీ ఉమేష్ మన్వానీ మారథాన్ యొక్క ఔచిత్యాన్ని నొక్కిచెప్పారు, "మారథాన్ ఈ నగరం యొక్క గొప్ప వారసత్వం యొక్క శోభను పెంచుతుంది. మారథాన్కు వేదిక భాగస్వామిగా, రన్నర్లందరికీ భద్రత కల్పించడం మరియు వారికి జీవితకాల అనుభవాన్ని అందించడం మా ప్రధాన ప్రాధాన్యత.

## గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్తో
## సీఐఐ ఐజిబిసి ఒప్పందం




ఐజిబిసి , గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్ మరియు సంబంధిత సేవల కోసం భారతదేశం ప్రధాన సంస్థ, మరియు కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) స్థిరమైన అభివృద్ధిపై సహకరించడానికి మరియు కలిసి పనిచేయడానికి అవగాహన ఒప్పందంపై మళ్లీ సంతకం చేశాయి. బిల్డర్లు మరియు రియల్ ఎస్టేట్ డెవలపర్లను ప్రోత్సహించే ప్రాజెక్టు గ్రీన్ టెక్నాలజీలను అవలంబిస్తాయి. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో క్రెడాయ్ యొక్క నాట్కాన్ 2024లో 23 సెప్టెంబర్ 2024న జరిగిన వేడుకలో అవగాహన ఒప్పందంపై సంతకం చేయబడింది. ఎంఓయు పై సిఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నేషనల్ వైస్ ఛైర్మన్ సి శేఖర్ రెడ్డి మరియు కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) అధ్యక్షుడు బొమన్ ఆర్ ఇరానీ సంతకాలు చేశారు. ఈ సంతకంలో ఆసియా పసిఫిక్ నెట్వర్క్-వరల్డ్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ చైర్ జెఫ్ వోట్మాన్ మరియు జిబిసి ఆస్ట్రేలియా యొక్క సహకార మరియు మెంబర్షిప్ హెడ్బీ శేఖర్ జి. పటేల్, ప్రెసిడెంట్ ఎలెక్ట్, క్రెడాయ్బీ హిమాన్షు షా, డైరెక్టర్, ఐజిబిసిబీ మరియు సందీప్ వుల్లికంటి, సీనియర్ కౌన్సెలర్, ఐజిబిసి. తదితరులు పాల్గొన్నారు. ఎంఒయుపై సంతకం చేసిన సందర్భంగా సిఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నేషనల్ వైస్ ఛైర్మన్ సి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "క్రెడాయ్తో అవగాహన ఒప్పందం ఒక ముఖ్యమైన ఘట్టం, ఈ భాగస్వామ్యం భారతదేశం ప్రపంచ నాయకులలో ఒకటిగా మారడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. 2025 నాటికి స్థిరమైన నిర్మిత వాతావరణంలో. గ్రీన్ మరియు నెట్ జీరో కాన్సెప్టపై అవగాహన పెంచడానికి మరియు వారి రాబోయే ప్రాజెక్ట కోసం తగిన ఐజిబిసి గ్రీన్ మరియు నెట్ జీరో రేటింగ్ సిస్టమ్లను అనుసరించడానికి మేము భారతదేశం అంతటా క్రెడాయ్ సభ్యులతో కలిసి పని చేస్తాము అన్నారు.

## యూనివర్శిటీ ఆఫ్ ఆక్లాండ్ ఇండియా
## హై అచీవర్స్ 20 వేల డాలర్ల స్కాలర్షిప్




యూనివర్శిటీ ఆఫ్ ఆక్లాండ్ యూనివర్శిటీ యొక్క ఇండియా హై అచీవర్స్ స్కాలర్షిప్ 2025 ఇన్టేక్ కోసం లైవ్ అని ప్రకటించింది.అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు, పిజి డిప్ లేదా మాస్టర్స్ ప్రోగ్రామ్లో చేరే భారతీయ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు కోసం 20,000 వేల డాలర్లు వరకు ఈ స్కాలర్షిప్ అందుబాటులో ఉంది. స్కాలర్షిప్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం వైపాపా టౌమాత రౌ, ఆక్లాండ్ విశ్వవిద్యాలయంలో ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ అండర్ గ్రాడ్యుయేట్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేట్ అధ్యయనంలోకొత్త అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడం కోసం క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2025 ప్రకారం ఆక్లాండ్ విశ్వవిద్యాలయం 65వ స్థానంలో ఉంది.

## "సుగమ్ రిన్ భుగ్తాన్ యోజన ప్రారంభించిన ఐడీబీఐ

ఐడీబీఐ బ్యాంక్ "సుగమ్ రిన్ భుగ్తాన్ యోజన ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. ఇది మార్చి 31, 2021 వరకు రిటైల్ నికర నిరర్థక ఆస్తుల ను ఒన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా దాని రికవరీ ప్రయత్నాలను పెంచేందుకు, రుణగ్రహీత ప్రిన్సిపల్ రూ.0.10 కోట్ల కన్నా ఎక్కువ మరియు రూ.10 కోట్ల వరకు (అర్హత ప్రమాణాలకు లోబడి) ఉంటుంది. కష్టాల్లో ఉన్న రుణగ్రహీతలకు పునరుద్ధరించబడిన అవకాశాన్ని అందించేందుకు మరియు చట్టపరమైన చిక్కులను నివారించేందుకు, వారి బకాయిలను తీర్చేందుకు సిద్ధంగా ఉన్న నిబంధనలకు అనుగుణంగా ఈ పథకం సహకారాన్ని అందిస్తుంది. పథకానికి సంబంధించిన సంక్షిప్త సమాచారం వెబ్సైట్లో అందుబాటులో ఉంది.

## అమెజాన్ -పై జామ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఎకో-హ్యాకథాన్

పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEFCC), భారత ప్రభుత్వం, మరియు పై జామ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఎకో-హ్యాకథాన్ను ప్రారంభించినట్లు Amazon.in ఈ రోజు ప్రకటించింది. గౌరవనీయ ప్రధానమంత్రి 'లైఫ్' క్యాంపెయి న్తో సమలేఖనం చేయబడిన ఈ హ్యాకథాన్, సాంకేతి కత మరియు సృజనాత్మకత ద్వారా పర్యావరణ సమస్యలను పరిష్క రించే వారిగా విద్యార్థులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టు కుంది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, జమ్మూ & కాశ్మీర్, గుజరాత్, ఛత్తీస్గఢ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర మరియు కర్ణాటక తో సహా 14 రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలలలో ఉద్యన భ్యసిస్తున్న 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు పాఠశాల విద్యార్థులు పాల్గొనేందుకు ఆహ్వానించబడ్డారు. భారత ప్రభుత్వ పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మరియు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల మంత్రి కృతి వర్ధన్ సింగ్ మాట్లాడుతూ "ఈ ఎకో క్రియేటివిటీ మరియు ఇన్నోవేషన్ హ్యాకథాన్ మన గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'లైఫ్' క్యాంపెయిన్ కింద చేపట్టిన పర్యావరణ విద్యా కార్యక్రమం. పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి యువ మనస్సులలో అభిరుచిని రేకెత్తించడం మా లక్ష్యం.ఇంట్లో, వారి పరిసరాల్లో లేదా ప్రపంచ స్థాయిలో పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి మేము సృజనాత్మక పరిష్కారాలను ప్రోత్సహిస్తాము.

# ఉగ్రవాదులు ఆయుధాలు వదిలి చర్చలకు రండి



శ్రీనగర్: దేశ విదేశాల్లో ఎక్కడెక్కడో దాక్కున్న ఉగ్రవాదులు తమ ఆయుధాలు వదిలి చర్చలకు రావాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి పిలుపునిచ్చారు. దేశంలో హింసకు అవకాశం ఇవ్వబోమని.. బెట్టు చేస్తే.. పోలీసులు, సైన్యం బలగాల చేతిలో చస్తారని టెర్రరిస్టులకు అమిత్ షా హెచ్చరికలు చేశారు. జమ్మూ కాశ్మీర్ నుంచి కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంచలన ప్రకటన చేశారు. ఉగ్రవాదులతో శాంతికి సిద్ధంగా ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటించారు. ఆయుధాలు వదులుకుని, ప్రభుత్వంతో చర్చలకు ముందుకు రావాలని లేదా భద్రతా బలగాల చేతిలో చావడానికి సిద్ధంగా ఉండాలని అమిత్ షా గురువారం కోరారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రతిపక్ష పార్టీలు ఉగ్రవాదులతో చర్చలు కోరుకుంటున్నాయని, చర్చించాలంటే ముందు ఆయుధాలు వదులుకోండని, ఈశాన్య రాష్ట్రాల్లో 10000మంది లొంగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. జమ్మూ కాశ్మీర్ కథువా జిల్లాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఆయన ఈ రోజు పాల్గొన్నారు. తీవ్రవాదంతో నష్టపోయిన జమ్మూకాశ్మీర్లో అట్టడుగు స్థాయి నుంచి బీజేపీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిందని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ), కాంగ్రెస్లు 40 ఏళ్లుగా ఉగ్రవాదానికి రక్షణ కల్పించారని, మేము టెర్రరిజాన్ని అంతం చేసి, జమ్మూ కాశ్మీర్లో అభివృద్ధికి ద్వారాలు తెరిచామని చెప్పారు. ఉగ్రవాదాన్ని అంతం చేసే వరకు విశ్రమించబోయేది లేని చెప్పారు.



### సైన్స్ ఆవిష్కరణలు, టెక్నాలజీ అభివృద్ధికే కాదు..

## ప్రతి పౌరుడి ఆకాంక్షలు నెరవేర్చేలా ఉండాలి

- 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను ఆవిష్కరించిన ప్రధాని మోడీ
- వాన రాకను పక్కాగా చెప్పే అర్కా, అరుణిక
- ఇకపై మరింత కచ్చితత్వంతో వాతావరణ సూచనలు
- ఎక్కడ ఎంత వాన పడుతుందో గంటల ముందే పక్కాగా వెల్లడించే అవకాశం

ఢిల్లీ: దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ.130 కోట్లతో పుణె, ఢిల్లీ, కోల్కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్ల ను నుంచి ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హై-పెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని.. దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.

**కంప్యూటర్ల సామర్థ్యం 3 రెట్లు పెంపు:**: వాతావరణ సూచనలను మరింత కచ్చితత్వంతో జారీ చేసేందుకు మార్గం సుగమమైంది. ఎక్కడ ఎంత వాన పడుతుందో గంటల ముందే పక్కాగా వెల్లడించొచ్చు. వాతావరణ మోడల్స్ను విశ్లేషించేందుకు ఇప్పుడు వినియోగిస్తున్న సూపర్ కంప్యూటర్ల సామర్థ్యాన్ని భారత్ ఏకంగా మూడు రెట్లకు పెంచింది. ప్రస్తుతం పుణెలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ (ఐఐటీఎం)లో, నోయిడాలోని నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్కాస్ట్ (ఎన్సీఎంఆర్డబ్ల్యూఎఫ్)లో వాతావరణ పరిశీలనకు వినియోగిస్తున్న సూపర్ కంప్యూటర్ల సామర్థ్యం 6.8 పెటాఫ్లాప్స్. రూ.850 కోట్ల వ్యయంతో ఈ రెండింటి సామర్థ్యాన్ని 22 పెటాఫ్లాప్స్కు పెంచారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సూపర్ కంప్యూటర్లు 12 కి.మీ. గ్రిడ్ పరిమాణంలో ఉపగ్రహ చిత్రాలను విశ్లేషిస్తున్నాయి. దీంతో అప్పటికప్పుడు మారిపోయే వాతావరణ పరిస్థితుల్ని కచ్చితంగా అంచనా వేయడంలో కొన్నిసార్లు లెక్కలు తప్పుతున్నాయి. గ్రిడ్ సైజు 6 కి.మీ. తగ్గించగలిగితే ఎక్కడ కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందో కచ్చితత్వంతో చెప్పేందుకు అవకాశం ఉంటుంది. సూపర్ కంప్యూటర్ల సామర్థ్యం 22 పెటాఫ్లాప్స్కు పెరగడం వల్ల ఇది సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

**వాతావరణ మార్పులపైనా పనిచేస్తుంది:** హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్(హెచ్పీసీ) వ్యవస్థను ప్రారంభించిన అనంతరం రెండు నెలల్లో పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి వస్తుందని హెచ్పీసీ, ఐఐటీఎం, పుణె ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యచంద్రరావు వెల్లడించారు.

పుణెలోని సూపర్ కంప్యూటర్(అర్కా) వాతావరణ మోడల్స్నే కాదు.. వాతావరణ మార్పులపైనా పనిచేస్తుంది. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ సాంకేతికతలను ఉపయోగించుకునేలా అభివృద్ధి చేశారు. వాతావరణ సూచనలు, ముఖ్యంగా ఇటీవల కాలంలో పెరిగిన అసాధారణ వాతావరణ పరిస్థితుల గురించి ముందే పక్కాగా హెచ్చరికలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఎన్నికల్లో కమలా హారిస్‌దే గెలుపు

- 11వ సారి అమెరికన్ బ్రహ్మం జోస్యం
- 10సార్లు వాస్తవరూపం దాల్చిన నోస్ట్రాడమస్ అలెన్ లిచ్ట్ మాన్ అంచనాలు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రముఖ రచయిత, చరిత్రకారుడు, పోల్ నోస్ట్రాడమస్ అలెన్ లిచ్మాన్ తన అంచనాలను వెలువరించారు. మొత్తం డైనమిక్స్ డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్కు అనుకూలంగా వెళుతున్నాయని ఆయన ధీమాగా చెప్పారు. తమది ఇకపై శ్వేత జాతీయుల దేశం కాదని పేర్కొన్న లిచ్మన్.. యూఎస్లో మారుతున్న జనాభా రాబోయే ఎన్నికలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని కూడా ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ అగ్రరాజ్యం అధ్యక్ష పీఠం ఎవరు దక్కించుకుంటారనేది ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. అమెరికా ఎన్నికల ఫలితాలపై పలువురు రాజకీయ పండితులు, సర్వేయర్లు, సైఫాలజిస్టులు తమ అంచనాలను వెల్లడిస్తున్నారు. తాజాగా అమెరికా రచయిత, చరిత్రకారుడు, పోల్ నోస్ట్రాడమస్ అలెన్ లిచ్మాన్ తన అంచనాలను వెలువరించారు. మొత్తం డైనమిక్స్ డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్కు అనుకూలంగా వెళుతున్నాయని ఆయన ధీమాగా చెప్పారు.అలెన్ లిచ్మాన్ టైమ్స్ నౌతో ఎక్స్క్లూజివ్గా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత 10 ఎన్నికల్లో తొమ్మిది సార్లు సరైన అంచనాలు వేసిన అలెన్ లిచ్మాన్ను అమెరికన్ బ్రహ్మం గారు అనేలా చేశాయి. కచ్చితమైన అంచనాలు వేయడంలో పేరుగాంచిన ఆయన ప్రకటన ఇప్పటికే పలువురిలో చర్చనీయాంశమైంది. తాను ఇప్పటివరకు వేసిన 10 అంచనాలు కూడా వాస్తవ రూపం దాల్చాయని (2000లో అల్ గోర్ వర్సెస్ జార్జ్ డబ్ల్యూ బుష్ మధ్య జరిగిన పోటీని మినహాయించి.. దీనిని సుప్రీం కోర్టు నిర్ణయించింది) అలెన్ లిచ్మాన్ చెప్పారు. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోల్ స్టార్లు ఫలితాన్ని తప్పుగా అంచనా వేశానని.. తాను మాత్రం డోనాల్డ్ ట్రంప్ విజయం సాధిస్తారని సరైన అంచనాను విడుదల చేశానని చెప్పారు. ఉక్రెయిన్ను జయించకుండా వ్లాదిమిర్ పుతిన్ను అడ్డుకున్న పశ్చిమ దేశాల సంకీర్ణాన్ని జో బైడెన్ మాత్రమే ఏర్పాటు చేశారని.. ఆయన ఉక్రెయిన్ 2.5 సంవత్సరాలు జీవించేలా చేశాడని అన్నారు. కమలా హారిస్ 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలవడానికి సిద్ధంగా ఉన్నారని అంచనా వేశారు. "మేము కొత్త.. పాత్ బ్రేకింగ్ ప్రెసిడెంట్ను కలిగి ఉండబోతున్నాం" అని చెప్పారు. ఇక, కమలా హారిస్ అమెరికా అధ్యక్షురాలిగా ఎన్నికైతే.. ఆ పదవిని చేపట్టిన మొదటి ఆసియా అమెరికన్, నల్లజాతి మహిళగా నిలవనున్నారు.1984 నుండి దాదాపు ప్రతి అధ్యక్ష ఎన్నికలను తన "13 కీస్" మోడల్ని ఉపయోగించి విజయవంతంగా అంచనా వేసినట్టుగా అలెన్ లిచ్మాన్ చెప్పారు. అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఆరు లేదా అతంకంటే ఎక్కువ కీస్ ఉన్నాయంటే.. ఆపార్టీ ఓడిపోతుందని భావిస్తామని చెప్పారు. ఈ కీస్ ద్వారా రాజకీయ, ఆర్థిక వాతావరణం ఎలా ఉందనేది అంచనా వేస్తామని తెలిపారు. తన అంచనాలు చరిత్ర ఆధారంగా ఉంటాయని అలెన్ లిచ్మాన్ చెప్పారు. అయితే హారిస్ విజయానికి సులభమైన మార్గం ఉంటుందని అలెన్ లిచ్మాన్ సూచించలేదు. నేషనల్ పోల్స్ ఇప్పటికే ఎన్నికల్లో కచ్చితమైన ఫలితంపై అంచనాకు రాలేకపోతున్నాయి. అయితే అలెన్ లిచ్మాన్ కూడా ఈ అనిశ్చితిని అంగీకరించారు. అయితే అతని నమూనా బలం విశ్వాసం వ్యక్తం చేశారు. తమది ఇకపై శ్వేత జాతీయుల దేశం కాదని పేర్కొన్న లిచ్మన్.. యూఎస్లో మారుతున్న జనాభా రాబోయే ఎన్నికలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఇక, అలెన్ లిచ్మాన్ విషయానికి వస్తే.. ఆయన 1947 ఏప్రిల్ 4న న్యూయార్క్లోని బ్రూక్లిన్లో జన్మించారు. లిచ్మాన్ 1967లో బ్రాందీస్ విశ్వవిద్యాలయం నుంచి హిస్టరీలో బీఏ పట్టా పొందారు. 1973లో హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ పూర్తి చేశారు. 1973 నుంచి అమెరికన్ యూనివర్సిటీలో ప్రొఫెసర్గా ఉన్నారు. లిచ్మాన్ 1981లో సోవియట్ భూకంప శాస్త్రవేత్త వ్లాదిమిర్ కీలిస్-బోరోక్తో కలిసి 'కీస్ టు ది వైట్ హౌస్' మోడల్ను అభివృద్ధి చేశారు.

## విచ్ఛిన్నకర శక్తులకు కాంగ్రెస్ ప్రోత్సాహం

- అర్బన్ నక్సల్స్ కు అధికార ప్రతినిధిగా మారింది
- జాతీయవాదాన్ని కూడా మరచిపోయింది
- వామపక్ష పార్టీలకు దిశా నిర్దేశం లేదు
- ఒడిశాలో బీజేపీ చీఫ్ నడ్డా



భువనేశ్వర్: కాంగ్రెస్ పార్టీపై బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్ర విమర్శలు గుప్పించారు. అర్బన్ నక్సల్స్కు కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా మారిందని విమర్శించారు. దేశంలో విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఒడిశాలో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జమ్మూ కశ్మీర్లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోసం వాదించే వారితో కాంగ్రెస్ జతకట్టిందని, జాతీయవాదాన్ని మరచిపోయిందని మండిపడ్డారు. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని మహాత్మా గాంధీ సూచించారని, కానీ ఆ సిఫార్సును జవహర్లాల్ నెహ్రూ పట్టించుకోలేదని తెలిపారు.

వామపక్ష పార్టీలకు దిశానిర్దేశం లేదని కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో తరచూ అంతర్గత పోరుకు పాల్పడుతున్నారన్నారు. ఢిల్లీలో కేవలం ఫొటో అవకాశాల కోసం మాత్రమే ఏకమయ్యారని ఎద్దేవా చేశారు. ట్రిపుల్ తలాక్ విధానాన్ని రద్దు చేయకుండా, ముస్లిం మహిళల ప్రాథమిక హక్కులను కాంగ్రెస్ పార్టీ హరించిందన్నారు. మహిళా సాధికారతకు ప్రధాని మోడీ చేసిన కృషిని ప్రశంసించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణంపై కాంగ్రెస్ నేతలు రాహుల్, ప్రియాంక గాంధీలు చేసిన విమర్శలపై నడ్డా స్పందిస్తూ..భారత్ ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, బొమ్మలు, మొబైల్లను ఎగుమతి చేయడంలో అగ్రస్థానంలో ఉందన్నారు. గాంధీలకు ఆర్థిక సమస్యలపై అవగాహన లేదని ఫైర్ అయ్యారు.

## ప్రతి మహిళకూ గృహహింస చట్టం వర్తిస్తుంది

- మతం, సామాజిక నేపథ్యంతో సంబంధం లేదు
- గృహహింస చట్టం ప్రతి మహిళ హక్కులను పరిరక్షిస్తుంది
- సుప్రీంకోర్టు ధర్మాసనం



ఢిల్లీః మతం, సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి మహిళకూ గృహహింస చట్టం వర్తిస్తుందని సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ నేతృత్వంలోని ధర్మాసనం 2005లో చేసిన గృహహింస చట్టం ప్రతి మహిళ హక్కులను పరిరక్షిస్తుందని స్పష్టం చేసింది. భరణం, పరిహారానికి సంబంధించిన కేసులో కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన అప్పీల్పై కోర్టు తీర్పును వెలురించింది. చట్టంలోని సెక్షన్ 12 కింద సదరు మహిళ పిటిషన్ దాఖలు చేసింది. అంతకుముందు 2015 ఫిబ్రవరిలో మేజిస్ట్రేట్ కోర్టు మహిళకు నెలకు రూ.12వేలు, రూ.లక్ష పరిహారం చెల్లించాలని ఆమె భర్తను ఆదేశించింది.2015 నాటి ఉత్తర్వులపై మహిళ భర్త అప్పీల్ దాఖలు చేశారు. చట్టంలోని సెక్షన్ 25 కింద ఆర్డర్ను మార్చాలని మహిళ భర్త మేజిస్ట్రేట్కు విజ్ఞప్తి చేయగా.. దాన్ని తిరస్కరించింది. దాంతో అతను అప్పీల్ కోర్టుకు వెళ్లగా అంగీకరించింది. ఇద్దరూ సాక్ష్యాలను సమర్పించాలని ఇరువర్గాలను ఆదేశించింది. దీంతో మహిళ హైకోర్టుకు వెళ్లగా పిటిషన్ను తిరస్కరించింది. భర్త దాఖలు చేసిన పిటిషన్ను పరిశీలించాల్సిందిగా మేజిస్ట్రేట్ని ఆదేశించింది. చట్టంలోని నిబంధనల ప్రకారం ఇచ్చిన ఆర్డర్లో మార్పు, సవరణలతో పాటు రద్దు చేయాలని కోరవచ్చని స్పష్టంగా ఉందని చెప్పింది. ఈ సందర్భంగా సెక్షన్ 25ని ప్రస్తావించింది. పరిస్థితుల్లో మార్పులు వచ్చిన సమయంలోనే అది సాధ్యమవుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## మండలిలో భారత్ కు ఫ్రాన్స్ మద్దతు

### భద్రతా మండలి మరింత విస్తరించాలని కోరిన ఫ్రాన్



న్యూయార్క్: ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మరింత మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో ఫ్రాన్స్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. మారుతున్న కాలానికనుగుణంగా భద్రతా మండలి మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని.. భారత్ వంటి దేశాలకు కచ్చితంగా స్థానం కల్పించాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభాలను పరిష్కరించడం ఐరాసకు తీవ్ర సవాలుగా మారిందని వార్తలు వినిపిస్తున్న వేళ ఫ్రాన్స్ ఈ విధంగా వ్యాఖ్యానించింది. "భద్రతా మండలి విస్తరణకు ఫ్రాన్స్ అనుకూలం. భారత్, జర్మనీ, జపాన్, బ్రెజిల్లకూ శాశ్వత సభ్యత్వం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి" అని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ పేర్కొన్నారు. ఐరాస సర్వసభ్య సమావేశాల్లో ప్రసంగించిన ఆయన.. యూఎన్ఎస్సీ సమర్థతను పునరుద్ధరించడానికి కేవలం ఈ మార్పులు సరిపోవన్నారు. యూఎన్ఎస్సీ అవలంబిస్తున్న విధానాల్లో మార్పులు రావాల్సి ఉందని ఫ్రాన్ అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు. సామూహిక నేరాల కేసుల్లో వీటో అధికారాలకు పరిమితులు, శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన వ్యూహాలపై దృష్టి పెట్టడం వంటి మార్పులు రావాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టేందుకు సమయం ఆసన్నమైందని మెక్రాన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉన్న విషయం తెలిసిందే.



# కర్ణాటకలో సీబీఐ విచారణకి చెక్

- సీబీఐకి సమ్మతిని విత్ డ్రా చేసుకున్న కర్ణాటక ప్రభుత్వం
- ముడా స్కామ్ వేళ కేబినెట్ కీలక నిర్ణయం
- సీఎం సిద్ధరామయ్యపై విచారణకు ఆదేశించిన కోర్టు
- సీబీఐతో దర్యాప్తు చేయాలని బీజేపీ డిమాండ్
- బీజేపీ డిమాండ్ నేపథ్యంలో కేబినెట్ కీలక నిర్ణయం

బెంగళూరు: ముడా ల్యాండ్ స్కాం నేపథ్యంలో కన్నడ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఈ కేసులో సీఎం సిద్ధరామయ్యపై విచారణకు కర్ణాటక హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సంచలనంగా మారింది. ఈ కేసులో సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఆయనపై కేసు నమోదు చేయాలని పోలీసుల్ని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో దీనిపై సీబీఐ విచారణ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. దీంతో పాటు సిద్ధరామయ్య పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేస్తోంది. మరోవైపు తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, సీబీఐతో దర్యాప్తు చేయాలనే డిమాండ్ వస్తున్న నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటకలో సీబీఐ దర్యాప్తు అనుమతి ఇస్తూ గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ని ఉపసంహరించుకోవాలని కర్ణాటక క్యాబినెట్ గురువారం నిర్ణయం తీసుకుంది. సీఎం సిద్ధరామయ్యకు ఈ కేసులో ఉచ్చుబిగిస్తున్న సమయంలో ఈ నిర్ణయం వచ్చింది. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం, రాష్ట్రంలో నేర పరిశోధనలను స్వేచ్ఛగా నిర్వహించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థకు ప్రభుత్వం గతంలో అనుమతి ఇచ్చింది. అవినీతి నిరోధక చట్టం కింద ముఖ్యమంత్రిపై దర్యాప్తు ప్రారంభించే అవకాశం ఉన్న సిద్ధరామయ్యకు వ్యతిరేకంగా సీబీఐ విచారణను నిరోధించడానికి క్యాబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. సీబీఐ ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద పనిచేస్తుంది, ఇది ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగంగా పేర్కొనబడుతుంది. ఫలితంగా సీబీఐ వేరే రాష్ట్రాల్లో పరిశోధన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ సమ్మతి అవసరం. సీబీఐ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం తన సమ్మతిని ఉపసంహరించుకోంటుందని మంత్రి హెచ్కే పాటిల్ చెప్పారు.

**విలేకరులపై సీఎం అసహనం:** రాజీనామా చేయాలని భాజపా, జేడీఎస్ డిమాండ్ చేస్తూ.. నిరసనలు తెలుపుతున్నాయి. దీనిపై స్పందించాలని సీఎంను మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. దాంతో సహనం కోల్పోయిన ఆయన, మైక్ను పక్కకు తోసేశారు. "అవసరమైతే నేనే పిలిచి మాట్లాడుతాగా" అంటూ కాస్త సీరియస్గా మాట్లాడారు. 'ముడా' స్థలాల కేటాయింపుల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుటుంబసభ్యులు లబ్ధి పొందటం, అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు దాఖలాలతో సామాజిక కార్యకర్త టి.జె.అబ్రహం గవర్నర్కు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు స్నేహమయి కృష్ణ, ప్రదీప్కుమార్ ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదుల మేరకు ఆగస్టు 16న సీఎంను విచారించాలంటూ గవర్నర్ ఆదేశించారు. సీఎం హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది.ఇదిలాఉంటే.. ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేసి, విచారణను ఎదుర్కొనడం తప్పనిసరని భాజపా అధ్యక్షుడు బీవై విజయేంద్ర జోస్యం చెప్పారు. ఆయన ఎంత మొండిగా వ్యవహరించినా, పీఠాన్ని వీడవలసిందేనని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. మరోవైపు తాను విచారణకు భయపడటం లేదని సీఎం అన్నారు.

## శివసేన ఎంపీ సంజయ్ రౌత్ కు షాక్

- పరువునష్టం కేసులో 15 రోజుల జైలు శిక్ష
- రూ.25 వేల జరిమానా కూడా విధింపు
- బీజేపీ మాజీ ఎంపీ సోమయ్య భార్య దాఖలు చేసిన కేసులో ముంబై కోర్టు తీర్పు
- సెక్షన్ 500 కింద సంజయ్ రౌత్ ను దోషిగా నిర్ధారించిన ముంబై కోర్టు



ముంబైః బీజేపీ మాజీ ఎంపీ కిరీట్ సోమయ్య భార్య మేధా సోమయ్య దాఖలు చేసిన పరువు నష్టం కేసులో ముంబై కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో శివసేన (యూబీటీ) నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ కు జైలు శిక్ష విధించింది. సెక్షన్ 500 కింద సంజయ్ రౌత్ను దోషిగా నిర్ధారించిన ముంబై కోర్టు ఆయనకు 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది. అంతేకాదు, రూ.25 వేల జరిమానా కూడా వేసింది.

కిరీట్ సోమయ్య కుటుంబ సభ్యులు ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తున్నారు. అయితే, ముంబై శివారులోని మీరా భయందర్ మున్సిపల్ కార్పొరేషన్లో రూ.100 కోట్ల టాయిలెట్ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ శివసేనకు చెందిన సామ్నా పత్రికలో వరుస కథనాలు వచ్చాయి. అంతకు ముందు కూడా సోమయ్య కుటుంబీకులు నడిపిస్తోన్న స్వచ్ఛంద సంస్థకు ఇందులో భాగస్వామ్యం ఉందని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ క్రమంలోనే మేధా సోమయ్య 2022 ఏప్రిల్లో సంజయ్ రౌత్పై పరువు నష్టం దావా వేశారు. ఎలాంటి ఆధారాలూ లేకుండా టాయిలెట్ స్కామ్ పేరుతో శివసేనకు చెందిన సామ్నా పత్రికలో వస్తోన్న కథనాలు తన పరువుకు నష్టం కలిగించేవిలా ఉన్నాయని అందులో పేర్కొన్నారు. తన పరువుకు నష్టం కలిగించినందుకు క్షమాపణలు చెప్పడంతోపాటు వ్యక్తిగతంగా తనకు భంగం కలిగించే కథనాలను ప్రచురించకుండా ఆదేశాలు ఇవ్వాలని తన పిటిషన్ ద్వారా కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్ను విచారించిన ముంబై కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది.

వాస్తవానికి, రూ.100 కోట్ల టాయిలెట్ స్కాంలో మేధా ప్రమేయం ఉందని రౌత్ ఆరోపించారు. మేధా రౌత్ ఆరోపణలను పూర్తిగా తోసిపుచ్చారు. రౌత్ తనపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, అవమానకరమైనవి అంటూ కోర్టును ఆశ్రయించారు.

విషయం 2022 సంవత్సరానికి సంబంధించినది. ములుంద్లోని టాయిలెట్ స్కాంలో మేధా సోమయ్య ప్రమేయం ఉందని సంజయ్ రౌత్ ఆరోపించారు. దీని తర్వాత, కిరీట్ సోమయ్య ఈ ఆరోపణకు రుజువు ఇవ్వమని సంజయ్ రౌత్ను సవాలు చేశారు. కానీ సంజయ్ రౌత్ ఎటువంటి ఆధారాలు ఇవ్వకపోవడంతో, మేధా సోమయ్య సంజయ్ రౌత్పై రూ.100 కోట్ల పరువు నష్టం కేసు వేశారు. ఆ ఆరోపణలను పునరుద్ఘాటిస్తూ మరుసటి రోజు ఏప్రిల్ 16న రౌత్ ఎలక్ట్రానిక్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారని సోమయ్య ఆరోపించారు. తన వాదనలకు మద్దతుగా రౌత్ ఇంటర్వ్యూ వీడియో క్లిప్పు కోర్టుకు సమర్పించారు. సోమయ్య ఆరోపణలను ప్రధాన వార్తా ఛానళ్లు విస్తృతంగా ప్రసారం చేశాయన్నారు. మా పరువు తీసే ప్రయత్నం జరిగిందని కోర్టుకు నివేదించారు. దీనిపై కోర్టు తీర్పుపై సంజయ్ రౌత్ స్పందించారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తానని, అయితే వారు అలాంటి ఆదేశాలను జారీ చేశారని నమ్మలేకపోతున్నానని శివసేన ఎంపీ సంజయ్ అన్నారు.

### ఓట్లు బదిలీ జరగకపోవడం వల్లే

## లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోయాం

- ఎన్సీపీతో పొత్తు పెట్టుకోవడం ఓటర్లకు నచ్చలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఇది పునరావృతం కాదు
- డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు
- అసెంబ్లీ సీట్లలో పోటీ గురించి 80 శాతం చర్చలు ముగిశాయిః దేవేంద్ర ఫడ్నవీస్



ముంబై: 2024 లోక్సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో బీజేపీ ఘోర వైఫల్యంపై డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ నుంచి ఓట్ల బదిలీ జరగకపోవడమే కారణమని గురువారం అన్నారు. ఎన్సీపీతో పొత్తు పెట్టుకోవడం బీజేపీ ప్రధాన ఓటర్లు "కోర్ వోటర్ బేస్"కి నచ్చలేదని అన్నారు. అయితే, 80 శాతం మంది మాత్రం ఇప్పుడు అలాంటి రాజకీయాల్లో రాజీ అవసమని ఎన్నికల ద్వారా ఒప్పుకున్నారని ఆయన అన్నారు. బీజేపీ, ఎన్సీపీ(అజిత్ పవార్), శివసేన(ఏక్నాథ్ షిండే) అధికార కూటమి మొత్తం మహారాష్ట్రలోని 48 లోక్సభ స్థానాల్లో కేవలం 17 స్థానాలను మాత్రమే గెలుచుకుంటి. 2019లో సొంతగా 23 ఎంపీ స్థానాలను సాధించిన బీజేపీ ఈ సారి 9 స్థానాలకే పరిమితమైంది. గత కొన్ని సార్వత్రిక ఎన్నికల్లో 2024 ఎన్నికల్లో చెత్త ప్రదర్శన చేశామని, మేము 28 స్థానాల్లో పోటీ చేస్తే, చాలా తక్కువ సీట్లు వచ్చాయని అన్నారు. మేము 3 శాతం కంటే తక్కువ ఓట్ల తేడాతో 12 సీట్లను కోల్పోవాల్సి వచ్చిందని చెప్పారు. 3000 -6000 తేడాలో ఓడిపోయామని అన్నారు. ఈ ఎన్నికల్లో షిండే 07, అజిత్ పవార్ 01 సీట్లనను గెలుచుకున్నాయి. రాష్ట్ర ఎన్నికల్లో ఇది పునరావృతం కాదని స్పష్టం చేశారు. శివసేన తన ఓట్లను బీజేపీకి బదిలీ చేయడం సులభం, ఎందుకంటే రెండు పార్టీలు చాలా ఏళ్లుగా పొత్తులో ఉన్నాయని, మేం ఎప్పుడూ ఎన్సీపీకి వ్యతిరేకంగా పోటీ చేశామని, అందువల్ల ఆ ఓట్లను బదిలీ చేయడం కష్టమైందని అన్నారు. కానీ ఇప్పుడు రెండు పార్టీల ఓటర్ల బేస్ స్థిరపడిందని ఫడ్నవీస్ చెప్పారు. తమ కూటమి అవశ్యకతను కార్యకర్తలకు చెప్పి ఒప్పించామని, మా ఓటర్లలో కనీసం 80 శాతం మంది ఇప్పుడు ఎన్సీపీతో పొత్తును ఒప్పుకున్నారని అన్నారు. రాష్ట్రంలో 288 అసెంబ్లీ సీట్లలో పోటీ గురించి 80 శాతం చర్చలు ముగిశాయని అన్నారు. నవంబర్ నెలలో మహారాష్ట్ర ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

## పథకం ప్రకారం హసీనాను దించేశారు



వాషింగ్టన్: రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్ ను నిప్పుల కుంపటిగా మార్చడంతో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆమెను దించేయడం ప్లాన్ ప్రకారం జరిగిన కుట్రే అని ఆ దేశ తాత్కాలిక సారథి, నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా పర్యటనలో భాగంగా ఆయన ఈ విధంగా స్పందించారు. క్లింటన్ గ్లోబల్ ఇనిషియేటివ్ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆ సమయంలో అక్కడ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ఉన్నారు. యూనస్ మాట్లాడుతూ.. విద్యార్థి నాయకులు బంగ్లాదేశ్కు కొత్త రూపు తీసుకువచ్చారని కొనియాడారు. హసీనాను పదవి నుంచి దింపే కుట్రవెనక ఎవరున్నారో బయటకు రాలేదు కానీ.. మహఫుజ్ అబ్దుల్లా పాత్ర ఉండొచ్చంటూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇదంతా యాదృచ్ఛికంగా జరిగింది కాదని, ఒక ప్రణాళిక ప్రకారం జరిగిందని అన్నారు. ఇదిలా ఉంటే.. హసీనాను దించే కుట్రలో విదేశీ హస్తం ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అందులో అమెరికా పేరు కూడా వినిపించింది. పదవి నుంచి దిగిపోవడానికి ముందు మేలో హసీనా చేసిన ప్రకటన కూడా అందుకు కారణమైంది.

## కెనడా ప్రధానిపై వీగిన అవిశ్వాసం



టొరంటో : కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడోకు బిగ్ రిలీఫ్ దొరికింది. ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ముందస్తు ఎన్నికలను డిమాండ్ చేస్తూ.. కన్జర్వేటివ్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టగా లిబరల్ పార్టీకి అనుకూలంగా 211 మంది ఓటేయగా.. మరో 120 మంది ప్రతిపక్షానికి సపోర్ట్ ఇచ్చారు. దీంతో ట్రూడో అవిశ్వాస తీర్మానంలో గెలిచారు. 338 సభ్యులున్న కెనడియన్ హౌస్ ఆఫ్ కామన్స్లో ప్రస్తుతం లిబరల్స్కు 154 మంది ఉండగా.. కన్జర్వేటివ్ పార్టీకి 119, ఎన్డీపీకి 24, బ్లాక్ క్యూబెకోయిస్ పార్టీకి మరో 34 సీట్లు ఉన్నాయి. నో కాన్ఫిడెన్స్ మోషన్లో గెలిచిన అనంతరం ప్రభుత్వ వ్యవహారాల ఇన్ చార్జ్ కరీనా గౌల్డ్ మాట్లాడుతూ..దేశానికి మంచి రోజు.. ఎందుకంటే కెనడియన్లు ఎన్నికలను కోరుకుంటున్నారని నేను భావించడం లేదన్నారు. అవిశ్వాస తీర్మానం నుంచి ట్రూడో తప్పించుకున్నప్పటికీ..ఆయన ముందున్న మార్గం అంత ఈజీగా కనిపించడం లేదు. ముందస్తు ఎన్నికలు జరపాలని ప్రతిపక్ష పార్టీ కోరుతుంది.

# ఉపఎన్నికలు వచ్చినా పోటీకి సై: కడియం శ్రీహరి



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్‌ఘనపూర్‌కు ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని అన్నారు. ఏకంగా శాసనసభ పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని వ్యాఖ్యలు చేశారు. ఇప్పట్లో ఉప ఎన్నిక రావని... వచ్చినా ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్‌లో ఎన్నికలు వస్తే... బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. కోర్టులపై, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందన్నారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే ఉమ్మడి జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలు చేశారని.. ఇది అడిగినందుకే తనకు రెండోసారి మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు. కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బంధి అయిందని కడియం శ్రీహరి విమర్శలు గుప్పించారు. కాగా రాష్ట్రంలో ఉపఎన్నికలు రాబోతున్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదేపదే చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కీలక అసెంబ్లీ స్థానం స్టేషన్‌ఘనపూర్‌కు త్వరలో ఉపఎన్నిక వస్తుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఆ ఎన్నికల్లో తాటికొండ రాజయ్య విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం సాధించింది. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి పోటీచేసి విజయం సాధించారు. కానీ 2024 పార్లమెంట్ ఎన్నికల సమయానికి కడియం పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కడియం శ్రీహరికి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఆపరేషన్ 'మూసీ' జోరు



- ఆక్రమణలు తొలగించిన వెంటనే సుందరీకరణ పనులపై ప్రభుత్వం
- దృష్టి మూసీ నిర్వాసితుల గుర్తింపు కోసం కొనసాగుతున్న సర్వే
- పునరావాసం కోసం పేదల వివరాల సేకరించే పనిలో పడ్డ అధికారులు

తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: ఆపరేషన్ మూసీ పనులు జోరందుకున్నాయి. మూసీ ప్రక్షాళనపై రాష్ట్ర సర్కార్ స్పీడ్ పెంచింది. మూసీ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించిన వెంటనే సుందరీకరణ పనులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా మూసీ నిర్వాసితుల గుర్తింపు కోసం సర్వే కొనసాగుతోంది. పునరావాసం కోసం పేదల వివరాల సేకరించే పనిలో పడ్డారు అధికారులు. పునరావాసం తర్వాతే ఇళ్ళు కూల్చివేయాలని సర్కార్ నిర్ణయించింది. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. మూసీ నదిని ఆక్రమణ నుంచి విడిపించేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది. మూసి రివర్ బెడ్లో 2,166 ఇళ్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే అత్యధికంగా హైదరాబాద్ జిల్లా పరిధిలో ఆక్రమణలను అధికారులు గుర్తించారు. మరోవైపు మూసీ నివాసితుల ప్రాంతాల్లో ఉదయం నుంచి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మూసీ బాధితుల వివరాలు సేకరించడానికి అధికారులు రంగంలోకి దిగగా.. నివాసులు అడ్డుకుంటున్నారు. గురువారం ఉదయం మూసీ రివర్ బెడ్లో 25 ప్రత్యేక సర్వే బృందాలు చేరుకున్నాయి. ఒక్కో టీమ్లో తహసీల్దార్తో పాటు ఐదుగురు ఆఫీసర్లు ఉన్నారు. రివర్ బెడ్లో మొత్తం 2,166 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఎఫ్టీఎల్ నిర్మాణాలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు.. బఫర్ జోన్లో నిర్మాణాలకు ఇళ్ళతో పాటు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే పలు ప్రాంతాల్లో సర్వే కోసం వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకుంటున్నారు. దీంతో మూసీ నివాసితుల సర్వే అధికారులకు సవాల్గా మారింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను అధికారులు మార్క్ చేస్తున్నారు. మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఇదే విషయమైన బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణలో భాగంగా మూసీలో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన దాదాపు 1,600 నిర్మాణాలను సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు. దాదాపు 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లను మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్లో నివసిస్తున్న కుటుంబాల పునరావాసానికై రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని దాన కిషోర్ తెలిపారు. రివర్ బెడ్లో ఉన్న నిర్మాణాలకు సంబంధించి పునరావాస కార్యాచరణకై సంబంధిత జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి పునరావసం కల్పించిన తర్వాతనే ఈ నిర్మాణాల తొలగింపు కార్యక్రమం ప్రారంభమవుతోందని దాన కిషోర్ వెల్లడించారు

# తెలంగాణలో మరో రెండురోజులు వానలు

- కొన్ని చోట్ల తేలికపాటి, మరికొన్ని చోట్ల భారీ వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ కేంద్రం



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది

# మన అందరికీ చాకలి ఐలమ్మ స్ఫూర్తి

- మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్రప్రతినిదిః మన అందరికీ చాకలి ఐలమ్మ స్పూర్తి అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. రవీంద్ర భారతిలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. వీరితో పాటు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, బస్వరాజు సారయ్య, బీసీ కమిషన్ చైర్మన్ జీ.నిరంజన్, బీసీ కమిషన్ కమిషన్ సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ బాల మాయాదేవి, చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టారు.. అది జీవో రూపంలో కేబినెట్ ఆమోదించిందన్నారు. యూనివర్సిటీ పేరుకు పెడితే తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎందుకు ధర్నా చేస్తున్నారు.. యూనివర్సిటీకి పేరు పెట్టినందుకా%ొ%? వారి మనవరాలు శ్వేతమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలు ఇచ్చినందుకా%ొ%? అని ఆయన ప్రశ్నించారు. జాతి ఐక్యత ప్రభుత్వానికి తెలియాలి అంటే రవీంద్ర భారతి దద్దరిల్లాలన్నారు. రాబోయే సంవత్సరం కార్యక్రమం తీసుకోవాలని, 10 సంవత్సరాలుగా బీసీల కోసం ఎందుకు పోలేదు%ొ% ఈరోజు చెన్నైకి ఎందుకు పోయారు.. ఫంక్షన్ లకి పోయారా అని ఆయన అన్నారు. అంతేకాకుండా..'పార్లమెంట్ లో కుల గణన తీర్మానం చేసి పెడతం. తెలంగాణలో కుల గణన కోసం తీర్మానం చేసి నిధులు మంజూరు చేసుకున్నాం. బీసీ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. చెన్నై పోతున్న బీఆర్ఎస్ నేతలు 10 సంవత్సరాలు ఏం చేశారు.. రాష్ట్రంలో బలహీన వర్గాలకు సంబంధించి అన్ని కార్యక్రమాలు చేపడతాం.. బలహీన వర్గాలకు సంబంధించి మనం తిన్న తినకపోయినా మన పిల్లలను చదివించాలి. మన కుల వృత్తులు మోడరేషన్ అయినాయి.. పిల్లలు మంచిగా చదివితేనే మన జాతికి భవిష్యత్.. చదువు విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయద్దు.. ఆనాడు భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాటం జరిగితే అణచివేయబడ్డారు.. మొన్నటి చరిత్రలో నీళ్ళు నిధులు నియామకాలు కోసం అనేక పోరాటాలు జరిగాయి. ఆనాడు నిజాం నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకం.. సర్దార్ సర్వాయి పాపన్న,కొండ లక్ష్మణ్ బాపూజీ ,కొమురం భీమ్ ఇలా అందరూ మన వర్గాల కోసం మన హక్కుల కోసం పోరాడిన వాళ్ళే.. మన అందరికీ చాకలి ఐలమ్మ స్ఫూర్తి .. జయంతి లోపు ఐక్యంగా మనం కలిసి పోరాడదాం. వేదిక ద్వారా తెలంగాణ రాష్ట్రంలో నా బడుగు బలహీన వర్గాల సంఘాలకు ఉద్యమకారులకు కోరుతున్న కుల గణన తీర్మానం , నిధుల కేటాయింపు ,బీసీ కమిషన్ ఏర్పాటు ,కమిటీ ఏర్పాటు అన్ని జరిగాయి. కుల గణన జరిగి తీరుతుంది. ఎక్కడ కూడా బీసీ లకు అన్యాయం చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం కి లేదు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో బలహీన వర్గాల ఫెడరేషన్ లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా కార్యాచరణ తీసుకుంటాం.. భవిష్యత్ లో రాజకీయ, ఆర్థిక ,సామాజిక ఐక్యత తో ముందుకు రావాలి..' అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు

# ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో పెట్టండి

- అధికారులకు సర్కార్ ఆదేశం



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: ప్రభుత్వం ఫైనల్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని సర్కార్ ఆదేశించింది. అక్టోబర్ 7వ తేదీ లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటు చేయాలని తెలిపింది. జిల్లా కలెక్టర్లు, డివిజన్, మండల అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఫోటో నమూనాను కూడా విడుదల చేస్తూ.. ప్రభుత్వం కార్యాలయాల్లో సీఎం పెట్టాలని తెలిపింది. ఇప్పటికే కొందరు నాయకులు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేదనే వాదనపై ప్రభుత్వం స్పందించింది. దీంతో వచ్చే నెల 7వ తేదీ వరకు గడువు ఇస్తూ ఆదేశించింది. అన్ని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 7వ తేదీ వరకు సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అన్ని ప్రభుత్వం కార్యాలయాల్లో ఉండాలని తెలిపింది. కొత్త ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తి అయిన ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అన్ని ప్రభుత్వ కార్యాయాల్లో సీఎం ఫోటోను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ.. అక్టోబర్ 7వరకు గడువు ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, డివిజన్, మండల అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది

# శిక్ష తప్పదు

- రిటైర్ అయినా రికవరీ చేయిస్తా
- అధికారులను హెచ్చరించిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మాదిరి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులపై సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇప్పుడు అహంకారంతో అడ్డగోలుగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులకు శిక్ష తప్పదు.. రిటైర్ అయినా రికవరీ చేయించే బాధ్యత తానే తీసుకుంటానని కేటీఆర్ హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల్లా, కార్యకర్తల మాదిరి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్న చిన్న పల్లెలను గ్రామపంచాయతీలుగా మార్చి 54 కొత్త రేషన్ దుకాణాలు ఏర్పాటు చేశాం. ఆ రేషన్ దుకాణాలను స్థానికంగా ఉండే పొదుపు సంఘాలకు అప్పజెప్పాం. తద్వారా వారికి కొంత ఆదాయం వస్తదని అప్పజెప్పాం. మరి నువ్వేం చేశావు. ఇక్కడున్న కాంగ్రెస్ నాయకుడు తానే రాజు, తానే మంత్రి అన్నట్టు.. నేనే ప్రభుత్వాన్ని నడుపుతున్న అన్నట్టు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు అధికారులు వంతపాడుతూ ఆగమాగం అవుతున్నారు. మొన్న ఏపీలో ఏం జరిగిందో చూడండి.. ఆలిండియా సర్వీస్ ఆఫీసర్లు కూడా సస్పెండ్ అయ్యారు. చట్టం ప్రకారం కాకుండా ఇష్టమొచ్చినట్టు చేస్తాం అంటే తప్పకుండా ఫలితం అనుభవిస్తారు. ఆలిండియా సర్వీసు ఆఫీసర్లు, పోలీసులు, ఆర్డీవోలు, కలెక్టర్లు ఎవరైనా ఫలితం అనుభవిస్తారు. చట్టం ప్రకారం, ఒళ్లు దగ్గర పెట్టుకోని పని చేయండి. ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే ఊరుకోం. మరో నాలుగేండ్లలో మళ్లీ కేసీఆర్ తిరిగి వస్తరు.. మీ సంగతి తప్పకుండా చూస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు. కలెక్టర్, ఆర్డీవోను అడుగుతున్నా.. 54 రేషన్ దుకాణాలకు 480 మంది దరఖాస్తు చేసుకున్నారు. పారదర్శకత పాటించకుండా లక్షల రూపాయలకు ఆ పోస్టులను అమ్ముకున్నారని కాంగ్రెస్ నాయకులే ప్రెస్‌మీట్లు పెట్టి ఆరోపిస్తున్నారు. అర్హత ఉన్న బాధితులేమో వాటర్ ట్యాంక్‌లు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్‌ను, స్థానిక మంత్రులను ఈ విషయంలో సూటిగా అడుగుతున్నా.. రాతపరీక్ష పెట్టామని అంటున్నారు కదా.. మెరిట్ లిస్ట్ బయటపెట్టండి.. వెంటనే జాబితా ప్రకటించండి. పీజీలు, డిగ్రీలు చదువుకున్నోళ్లకు మార్కులు రావట. పదో తరగతి పాసైన వారికి మార్కులు వస్తాయట.. కాంగ్రెస్ కండువా కప్పుకుంటే, లక్షలు సమర్పించుకుంటే మార్కులు వస్తాయట. ఇంత దిక్కుమాలిన రాజకీయాలు చేస్తారా..? లక్షల రూపాయలకు పోస్టులను అమ్ముకుంటారా..? మళ్లీ మా టైం వస్తది.. తప్పకుండా అధికారులకు శిక్ష పడుతది. రిటైర్ అయినా రికవరీ చేయిస్తాం.. అతి చేసే వారికి మిత్తితో సహా చెల్లిస్తాం. రేషన్ దుకాణాల బాధితుల తరపున హైకోర్టును ఆశ్రయిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

# నిమ్స్ వైద్యులు కృషి అభినందనీయం

- ఆసుపత్రిలో చిన్నారుల గుండె అపరేషన్ ల వార్డును పరిశీలించిన
- బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిమ్స్ వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ అన్నారు. నిమ్స్ లో గత నాలుగు రోజులుగా ప్రముఖ బ్రిటన్ వైద్యులు దన్నపనేని రమణ, నిమ్స్ కార్డియో థోరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు సారథ్యంలో చిన్నారులకు గుండె ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన గురువారం నిమ్స్ మిలినియమ్ బ్లాక్ లోని పీడియాట్రిక్ గుండె విభాగాన్ని పరిశీలించారు. ఇక్కడ చిన్నారులకు అందుతున్న వైద్యం పట్ల అరా తీశారు. స్వంత గడ్డకు సేవ చేస్తున్నారని రమణ ను ప్రశంసించారు. పుట్టుక తోనే గుండె సమస్యలతో బాధ పడుతున్న చిన్నారుల బంగారు భవిషత్తు కోసం ప్రభుత్వ సహకారంతో ఉచితంగా వైద్యం అందించి వారికీ కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని దింట్లో బ్రిటన్ వైద్యులు పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రముఖ బ్రిటన్ వైద్యులు వి. రమణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలనుండి తెలంగాణా ప్రభుత్వ మరియు నిమ్స్ గుండె విభాగాదిపతి అమరేశ్వర్ రావు సహకారంతో గుండె ఆపరేషన్ లు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. గుండె జబ్బులతో చాలా మంది చిన్నారులను ఇక్కడికి ఈ రాష్టం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా వస్తున్నారని తెలియజేశారు.

## అక్రిడేషన్ కార్డుల గడువు
# మరో 3 నెలలు పొడిగింపు




తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు

# త్వరలో తెలంగాణలో మరో ఎన్నిక

- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల పోటాపోటీ
- కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ పై పార్టీల నజర్




తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః గత ఏడాది నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు.. ఆపై మే నెలలో లోక్ సభ ఎన్నికలు.. ఓ ఎమ్మెల్సీ, అసెంబ్లీ ఉప ఎన్నికలు.. ఇలా దాదాపు సుదీర్ఘ సమయం ఎన్నికల కోలాహలం నెలకొంది తెలంగాణ. ఇంకా స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, పంచాయతీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే, వీటి మధ్యనే మరో ఎన్నిక కూడా వస్తోంది. అక్కడ పోటీ తీవ్రంగా ఉంది. కారణం.. గత ఏడాది అధికారం చేతులు మారడం. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి సిటింగ్ స్థానం కావడం. మూడు పార్టీలకూ ప్రతిష్ఠాత్మకం తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మూడూ గట్టిగా తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మరికొన్ని రోజుల్లో జరగనున్న ఎన్నిక ఆసక్తి రేపుతోంది. కానీ, ఇదేమీ లోక్ సభ, శాసన సభ ఎన్నిక కాదు.. చట్టసభ అయిన శాసన మండలి స్థానం. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక. దీని టికెట్ కోసం పార్టీల్లోనే నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇదంతా కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ గురించి. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 40 అసెంబ్లీ సీట్లున్నాయి. కరీంనగర్ ఎమ్మెల్సీ సీటు కాంగ్రెస్ సిటింగ్ స్థానం. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడిపోకూడదని భావిస్తోంది. ఇక బీఆర్ఎస్ కు ఉత్తర తెలంగాణ ఆయువుపట్టు. అలాంటిచోట ఎమ్మెల్సీ కూడా ఓడితే పెద్ద దెబ్బనే. గెలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై పట్టభద్రుల్లో వ్యతిరేకత ఉందని ప్రచారం చేయొచ్చు. మరోవైపు బీజేపీకి చెందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహించేది కరీంనగర్ నుంచే. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ లలో ఆ పార్టీ ఎంపీలే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై యువతలో మంచి అభిప్రాయం ఉందని చాటేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలో గెలవడం చాలా కీలకం. నాలుగు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంకా నోటిఫికేషన్ కూడా రాలేదు. కానీ, ఇప్పటినుంచే ప్రచారం మొదలైంది. తమ అభ్యర్థిత్వాన్ని బలపరచాలంటూ గ్రాడ్యుయేట్లను కోరుతున్నారు వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు పార్టీ నుంచి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతకాలం పార్టీలను అంటీముట్టనట్లుగా ఉన్న నాయకులు కూడా పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పార్టీలతో సంబంధం లేనివారూ రంగంలోకి దిగనుండడంతో ఎమ్మెల్సీ ఎన్నిక పార్టీలు-సామాన్యులు అన్నట్లుగా మారింది. కాంగ్రెస్‌లో పెరిగిన పోటీ ఇది కాంగ్రెస్ సీటు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గెలుచుకున్న సీటును అధికారంలోకి వచ్చాక చేజార్చుకుంటే రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుంది. ఇక తమ కంచుకోటలో తిరిగి సత్తా చాటాలని బీఆర్ఎస్ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఓసారి స్వామిగౌడ్ గెలవగా, 2019 మార్చిలో జరిగిన ఎన్నికల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజయం సాధించారు. జీవన్ రెడ్డితో పాటు ఇప్పుడు వెలిచాల రాజేందర్ రావు, మేనేని రోహితరావు, ప్రణవ్ బాబు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నరేందర్ రెడ్డి సొంతంగా అయినా పోటీకి సిద్ధంగా ఉన్నారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయకుడికి కాంగ్రెస్ టికెట్ నిరాకరిస్తుందా? మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో ఆయనను ఎంపీగానూ పోటీకి నిలిపింది. జీవన్ రెడ్డి పోటీ చేస్తారా లేదా అన్నది కూడా ఆసక్తికరమే. బీఆర్ఎస్ నుంచి యాదగిరి శేఖర్ రావు గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కూడా పోటీలో ఉన్నారు. 4 ఎంపీలు.. ఒక ఎమ్మెల్సీ.. నాలుగు ఉమ్మడి జిల్లా కేంద్రాల ఎంపీలూ బీజేపీ వారే. అందుకని ఆ పార్టీ నుంచి పోటీ తీవ్రంగా కనిపిస్తోంది. పొలసాని సుగుణాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాణి రుద్రమ, జగిత్యాల జిల్లా నుంచి మాజీ మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి.ఎన్ రావు కూడా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల కాక పెరిగేనాటికి పరిస్థితులు ఇంకా మారవచ్చు. ఒక పార్టీ నుంచి టికెట్ రానివారు రెబల్ గా బరిలోకి దిగొచ్చు? చివరకు ఏం జరుగుతుందో చూడాలి

# పదిరాష్ట్రాలలో పెసా యాక్ట్ అమలు

- మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః పది రాష్ట్రాల్లో పెసా యాక్ట్ అమలులో ఉందని మంత్రి సీతక్క తెలిపారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పెసా యాక్ట్ నేషనల్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ తరుపున మంత్రి సీతక్క పాల్గొన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రులు, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ట్రైబల్ శాఖ అధికారులు, పెసా యాక్ట్ కోర్డినేటర్లు, ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పదిరాష్ట్రాలలో పెసా యాక్ట్ అమలులో ఉందని, పెసా యాక్ట్ అమలులో తెలంగాణలో ఉన్న సమస్యలను ఈ సమావేశం దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. పెసా యాక్ట్ ఉన్న గ్రామాల్లో గ్రామ సభల ద్వారా తీర్మానాలతో అనుమతులు తీసుకోవచ్చు, గ్రామసభల తీర్మాణమే అత్యున్నతమైనదనీ పెసా యాక్ట్ చెప్తుందని, రోడ్లు, మంచినీటి వ్యవస్థ, స్కూల్స్, విద్యుత్, హెల్త్ సెంటర్లు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణాలకు అటవీ చట్టాలు ఆటంకం కలిగిస్తున్నాయన్నారు మంత్రి సీతక్క. అనుమతులు లభించేలా అటవీ అధికారులకు సూచన చేయాలని సూచించామన్నారు. కేంద్రం నుంచి నిధులు వచ్చిన వాటిని వినియోగించుకోవడంలో అటవీ అధికారుల తీరుతో గ్రౌండ్ చేయలేకపోతున్నాం, అటవీ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం లేదు. కేంద్రం ఇచ్చిన నిధులు కూడా ఏండ్ల కొద్దీ మురిగిపోతున్నాయని, గ్రామ సభ ద్వారా గ్రామాలకు ఏం అవసరమో వాటికి అనుమతులు వచ్చేలా చూడాలని కోరామని ఆమె తెలిపారు. అంతేకాకుండా..'అటవీ ప్రాంత గ్రామాల అభివృద్ధికి గ్రామ సభలకు అధికారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసాం. హైడ్రాకు స్వయం ప్రతిపత్తి ఇచ్చాము. వరదలతో నష్టపోయిన ప్రాంతాల దగ్గర కూడా ఇలాంటి వ్యవస్థ కావాలనే డిమాండ్ వస్తుంది. మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం ప్రజల నుంచి హైడ్రా లాంటి వ్యవస్థల కోసం డిమాండ్ వస్తుంది. కబ్జాదారులు కొంతమంది పేదలను ముందుపెట్టి వారి అక్రమ నిర్మాణాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. చెరువులను కాపాడాలి, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే చర్యల్లో భాగంగానే హైడ్రా కూల్చివేతలు. అందరూ సహకరించాలి. కూల్చివేతలతో నిజమైన పేదవాళ్ళకు నష్టం కలగకుండా చూడాలని, వారిని ఆదుకునే దిశగా సీఎం ను కలిసి సానుకూల నిర్ణయం దిశగా ప్రయత్నం చేస్తా.' అని మంత్రి సీతక్క అన్నారు



# మన్మోహన్ సింగ్ @ 92

## ప్రధానిగా పదేళ్లు, రాజ్యసభలో 33 సంవత్సరాలు

## 'చరిత్ర దయతో తనను అంచనా వేస్తుందన్న విశ్వాసమే' బలం

**కాంగ్రెస్ కురువృద్ధుడు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. ఆర్థిక వ్యవస్థలో అనేక సాహసోపేతమైన సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్1991 అక్టోబరులో మొదటిసారిగా అస్సాం నుండి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తరువాత 1995, 2001, 2007, 2013లో ఐదు సార్లు అక్కడినుంచే రాజ్యసభకు ఎన్నికవుతూ వచ్చారు. 1991 నుండి 1996 వరకు నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేశారు . 2004 నుండి 2014 వరకు రెండు పర్యాయలు దేశ ప్రధానిగా సేవలందించారు. 1998 నుండి 2004 వరకు, బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. 1999లో దక్షిణ ఢిల్లీ నుంచి లోక్సభకు పోటీ చేసినా గెలవలేకపోయారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**



భారతదేశంలో ఇంకా జీవించి ఉన్న ఇద్దరు మాజీ ప్రధానమంత్రుల్లో వయసులో, ఇంకా అనేక విషయాల్లో పెద్ద, గొప్పవారని దేశ ప్రజలు గౌరవించే నేత డాక్టర్ మన్మోహన్సింగ్. ( 1932 సెప్టెంబర్ 26న ప్రస్తుతం పాకిస్తాన్లో భాగమైన పంజాబ్ ప్రావిన్స్లో పుట్టారు డాక్టర్ సింగ్. కాంగ్రెస్ ప్రధానమంత్రుల్లో పండిత నెహ్రూ, ఇందిరాగాంధీ తర్వాత వరుసగా పది సంవత్సరాలు పదవిలో కొనసాగిన మూడో నాయకుడు ఆయన. సిక్కు మత పదో, చివరి మానవ గురువు గురు గోబింద్సింగ్ ఆదేశానుశారం పేరు చివర సింగ్ మాత్రమే ఉండాలన్న నియమాన్ని, సిక్కు ధర్మంలోకి రాక ముందు ఉన్న హిందువుల ఇంటి పేర్లు వారి కులాలు, ప్రాంతాలను సూచించేలా ఉంటాయి. కాబట్టి సింగ్తోనే పేరు ముగియాలనే సూత్రాన్ని మన్మోహన్ పాటించారు. ఆయన సోదరులు తమ ఇంటిపేరు లేదా కుటుంబ నామం 'కోహ్లీ'ని తమ పేర్ల చివర పెట్టు కున్నాగాని డాక్టర్ సాబ్ ఆ పనిచేయలేదు. ముగ్గురు ఆడపిల్లల తండ్రి అయిన మన్మోహన్ జీ అల్లుళ్లలో ఇద్దరు హిందువులు, ఒకరు అమెరికాకు చెందిన శ్వేత జాతి క్రైస్తవుడు. కోహ్లీ అనే ఇంటి పేరు ఉన్నవారు ఖత్రీలు (క్షత్రియులు) అనే విషయం సూచిస్తుంది. భారత్, పాకిస్తాన్లోని పంజాబీల్లో ముస్లింలు కొందరు, హిందువులు దాదాపు అందరు, సిక్కులు కొందరు కోహ్లీ అనే ఇంటిపేరుతో నమోదయి ఉంటున్నారు.

సోషలిస్టు భావాలున్న ప్రముఖ పంజాబీ నేత, ఉమ్మడి ఏపీ గవర్నర్, మాజీ ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్ అధికార రికార్డుల్లో తన పేరును కె.కృష్ణకాంత్గా నమోదు చేయిం చుకున్నారు. ఆయన కుటుంబనామం కూడా కోహ్లీయే. ఈ మధ్య పాకిస్తాన్ పంజాబ్లో ఇస్లాం తీసుకోవడానికి ముందున్న హిందూ ఇంటిపేరును తమ పేరు చివర పెట్టుకోవడం ముస్లింలకు ఫ్యాషన్గా లేదా ఆనవాయితీగా మారిపోయింది. పాకిస్తాన్ మాజీ ఆర్మీ చీఫ్ ఖమర్ జావేద్ బాజ్వా ఇంటిపేరు బాజ్వా ఇప్పుడు మూడు మతాల (హిందూ, ముస్లిం, సిక్కు పంజాబీల్లో) పంజాబీల్లో కనిపిస్తుంది.

### యాక్సిడెంటల్ కాదు వాంఛనీయ ప్రధాని మన్మోహన్ సింగ్

మళ్లీ భారత జాతీయ కాంగ్రెస్ చివరి ప్రధాని లేదా బతికి ఉన్న చివరి మాజీ ప్రధాని డా.మన్మోహన్ జీ విషయానికి వస్తే ...ఆర్థిక మంత్రిగా ఐదేళ్లు, ప్రధానిగా పదేళ్లు ఏకబిగిన పదవీబాధ్యతలు నిర్వర్తించిన ఈ ఆర్థికవేత్త వరుసగా 27 సంవత్సరాల తొమిదిన్నర నెలలు (1991 అక్టోబర్ 1 నుంచి 2019 జూన్ 14 వరకూ) అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా కొనసాగడం విశేషం. ఆయన రాజ్యసభ సభ్యత్వం ముగిసేనాటికి అస్సాం అసెంబ్లీలో కాంగ్రెస్ బలం బాగా తగ్గిపోయిన కారణంగా రెండు నెలల విరామం తర్వాత మన్మోహన్ సింగ్ను పార్టీ నాయకురాలు సోనియాగాంధీ రాజస్తాన్ నుంచి 2019 అక్టోబర్లో రాజ్యసభకు ఎన్నికయ్యేలా చేశారు.

అలా ఆయన 2024 ఏప్రిల్ 3 వరకూ భారత పార్లమెంటు ఎగువసభలో తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం కొనసాగించారు. 33 సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడిగా ఆయనది వినూత్న రికార్డు. మన్మోహన్ హయాంలో నాలుగేళ్లు (2004 మే నుంచి 2008 ఆగస్ట్) ప్రధానమంత్రి మీడియా సలహాదారుగా పనిచేసిన ఆర్థికవేత్త సంజయ్ బారు ( తెలుగు ఐఏఎస్ అధికారి బీపీఆర్ విఠల్ కొడుకు) 2014 పార్లమెంటు ఎన్నికల ముందు ఏదో కొత్త విషయం కనుగొన్నట్టు డాక్టర్ సింగ్పై 'ది యాక్సిడెంటల్ ప్రైమ్మినిస్టర్' అనే వివాదాస్పద పుస్తకం రాశారు.

### లొంగి, అణగిమణిగి

డాక్టర్ సింగ్ ప్రధాని పీఠంపై ఉండగా పెత్తనమంతా సోనియా గాంధీ దేనని, ఆమెకు లొంగి, అణగిమణిగి మన్మోహన్ పనిచేశారని సంజయ్ బారు ఈ గ్రంథంలో రాశారు. అయితే, అంతకు ముందు తనకు అత్యంత ఇష్టుడు, తోటి ఆర్థికవేత్త అయిన తెలుగు బ్రాహ్మణ మేధావి సంజయ్ బారు అలా రాయడాన్ని మన్మోహన్ నొచ్చుకోవడంతోపాటు అందులోని అంశాలను ఖండించారు. ఆయన ప్రధానిగా ఉండగా ఈ పుస్తకం విడుదల కావడంతో ప్రధానమంత్రి కార్యాలయం కూడా ఈ పుస్తకంలోని విషయాలు సత్యదూరమని వివరణ ఇచ్చింది.

### ఆర్థిక విధానాలు, ఇతర కీలక విధానాల విషయంలో

ఆర్థిక విధానాలు, ఇతర కీలక విధానాల విషయంలో కూడా కాంగ్రెస్ అధ్యక్షురాలిదే చివరి మాటే అవుతుందన్న ముందస్తు అంచనా నిజమని తేలింది. డాక్టర్ సింగ్ ప్రధానిగా ప్రమాణం చేసిన మొదటి రోజు నుంచే కేబినెట్ ఏర్పాటు నుంచి అన్ని నియామకాల విషయంలో సోనియా మాట ప్రకారమే అంతా జరిగిందని వేరే చెప్పాల్సిన పనిలేదు. సక్రమ మార్గంలో నడవని అశ్వనీకుమార్, పవన్కుమార్ బన్సల్ వంటి కాంగ్రెస్ పార్టీకి చెందిన కేబినెట్ మంత్రులను తనకు ఇష్టం లేకున్నా డాక్టర్ సింగ్ వారితో రాజీనామా చేయించారు. అశ్వనీకుమార్, కపిల్ సిబ్బల్ వంటి పంజాబీ నేపథ్యం ఉన్న నేతలంటే ఆయనకు కాస్త 'మెత్తని దృష్టి' ఉందనే విమర్శలను ఆయన ఎదుర్కొన్నారు.విమర్శలను తిప్పికొట్టి ఈ ఆర్డినెన్సును సమర్థిస్తూ వివరణ ఇవ్వడానికి కొత్తగా అప్పుడే నియమితుడైన కాంగ్రెస్ ముఖ్య మీడియా మేనేజర్ అజయ్ మాకెన్ ఢిల్లీ ప్రెస్ క్లబ్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతుండగా రాహుల్ హఠాత్తుగా అక్కడికి ఒక రోజున ఊడిపడ్డారు. అజయ్ ప్రసంగాన్ని అర్ధంతరంగా ఆపించి, ఆర్డినెన్స్ కాపీని రాహుల్ ముక్కలుముక్కలుగా చింపి కిందపడేశారు. ఒక్క ఉదుటున పార్టీ వైఖరిని తలకిందులుగా మార్చి, చింపి పారేయాల్సిన ఆర్డినెన్స్ ఇది అంటూ సమావేశం ముగించారు. ఈ ఘటన జరిగినప్పుడు అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని సింగ్కు అక్కడి మీడియా ముందు ఇబ్బందికర పరిస్థితిని సృష్టించింది.

తన సర్కారు జారీచేయించి, సమర్థించిన ఈ ఆర్డినెన్స్ ప్రతిని తన పార్టీ అగ్రనేత రాహుల్ చింపివేయడం ప్రధానికి దిగ్భ్రాంతి కలిగించింది. ఒక దశలో అక్కడి నుంచే మన్మోహన్ తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపుదామనుకున్నారనే రీతిలో వదంతులు వ్యాపించాయి. అయితే, సోనియా తన సొంత కారణాలతో 2004 మే నెలలో ప్రధాని పదవి వద్దనుకున్నప్పుడు తనను నమ్మి ఆ పదవి ఇవ్వడమేగాక అందులో పదేళ్లు కొనసాగడానికి అనుమతించిన కారణంగా నెహ్రూ%-%గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా ఇరుకున పడేయకూడదనే మన్మోహన్లోని కృతజ్ఞతాభావమే ఆ పనిచేయకుండా నివారించింది.

### అవినీతి కుంభకోణాలు, ఆరోపణలు

అలాగే, పది సంవత్సరాల పాలనలో అంచనాకు మించిన అవినీతి కుంభకోణాలు, ఆరోపణలు వెలుగు చూడడంతో (అవన్నీ తర్వాత కోర్టుల్లో రుజువుకాకపోవడం వేరే విషయం) 'దోపిడీ దొంగలకు అత్యంత నిజాయితీపరుడైన నాయకుడు డా.సింగ్' అనే ఎత్తిపొడుపు ప్రచారం జరిగినా ఆయన తట్టుకుని నిలబడ్డారు. చివరికి, ప్రధానమంత్రిగా తన పదవీకాలంలో జరిగిన పరిణామాలను, తన పాత్రను భవిష్యత్తులో ' చరిత్ర సక్రమంగా, దయతో అంచనావేసి, తీర్పు ఇస్తుందని (హిస్టరీ విల్ బీ కైండ్ టూ మీ)' అని మన్మోహన్ సింగ్ ఎంతో బాధతో, ఆత్మ విశ్వాసంతో ప్రకటించాల్సి వచ్చింది.

2016 నవంబర్లో బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన పెద్ద కరెన్సీ నోట్ల రద్దు నిర్ణయం, అమలు చేసిన తీరు ప్రఖ్యాత ఆర్థికవేత్త కూడా అయిన డా.సింగ్ను కలచివేసింది. రాజ్యసభలో నోట్ల రద్దు నిర్ణయంపై చర్చజరుగుతున్నప్పుడు దాన్ని చీల్చిచెండాడుతూ మాజీ ప్రధాని చేసిన ప్రసంగంలోని కొన్ని వాక్యాలు ఇప్పటికీ దేశ ప్రజలకు గుర్తున్నాయి. నోట్ల రద్దు వల్ల ప్రజలంతా తీవ్ర ఇక్కట్ల పాలవుతారని చెబుతూ, " దీర్ఘకాలంలో పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) రద్దు నిర్ణయం ప్రజలకు మేలు చేస్తుందని చెబుతున్నవారందరూ, 'దీర్ఘకాలంలో మనమంతా మ-రణిస్తాం' అనే వాస్తవాన్ని ఎప్పుడో చెప్పిన సూక్తిని గుర్తుచేసుకోవాలి," అని మన్మోహన్ సింగ్ గట్టిగా వాదించారు.

అలాగే తాను రాజ్యసభలో మాజీ ప్రధాని హోదాలో సభ్యుడిగా ఉన్న రోజుల్లో ప్రధాని నరేంద్రమోదీ ఆయనను అవినీతి విషయంలో ఉదాసీన వైఖరి అవలంబించిన ప్రధానిగా చూపించడానికి ప్రయత్నిస్తూ, " బాత్రూములో రెయిన్ కోట్ ధరించి స్నానం ఎలా చేయాలో డాక్టర్ సాబ్ (డాక్టర్ మన్మోహన్ సింగ్ అనే అర్థంతో) నుంచి మనం నేర్చుకావాలి," అన్న మోదీ మాటలు సభలో, దేశంలో హాస్యాన్ని పండించినాగాని మన్మోహన్ సింగ్ను మాత్రం అంతగా కదిలించలేకపోయాయి. ఇండియా వంటి పెద్ద దేశంలో ప్రధానులు, ముఖ్యమంత్రులు తమ మంత్రివర్గ సహచరుల అవినీతి గురించి తెలిసి కూడా కొన్ని ప్రత్యేక రాజకీయ పరిస్థితుల్లో కొంత కాలం దాన్ని సహించడం అనేది అన్ని పార్టీలకు అలవాటేననే స్పృహ డాక్టర్ సింగ్కు ఉంది.

స్వయంగా సత్పురుషుడు, నిజాయితీపరుడు అయిన మన్మోహన్ సింగ్ తాను పదవిలో ఉండగా, తర్వాత అధికారం కోల్పోయాక కూడా ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. కాని, అదే సమయంలో ఆయన ఇతర పార్టీల నాయకుల నుంచి పొందిన గౌరవ మర్యాదలు ఏ కాంగ్రెస్ మాజీ ప్రధానికి లభించలేదనేది వాస్తవం. 1984 అక్టోబర్ 31న ప్రధాని ఇందిరాగాంధీని ఇద్దరు సిక్కులు కాల్చిచంపారనే సాకుతో సిక్కులపై రాజధాని ఢిల్లీలో దాడులు, ఊచకోత సాగిన సమయంలో నగరంలోనే ఉన్న మన్మోహన్ సింగ్ తన కుమార్తె ఇంట్లో తలదాచుకుని తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న విషయాన్ని ఏనాడూ ఎక్కడా చెప్పకపోవడం మాజీ ప్రధాని మనోబలానికి, సచ్ఛీలతకూ అద్దంపడుతోంది.

ప్రతి విషయాన్ని రాజకీయ ప్రయోజనం కోసం వాడుకునే బడాబడా రాజకీయనేతలున్న దేశంలో మన్మోహన్ సింగ్ వంటి నేత మళ్లీ కనిపిస్తారా? అంటే అనుమానమే. తొలి కాంగ్రెసేతర భారత ప్రధానిగా చరిత్రకెక్కిన మొదటి గుజరాతీ ప్రధాని మొరార్జీ దేశాయి నూరేళ్లు నిండడానికి దాదాపు పది మాసాల ముందు కన్నుమూశారు. డాక్టర్ సింగ్ మరో 8 ఏళ్లలో మొరార్జీ రికార్డును బ్రేక్ చేసి వందో పుట్టినరోజు జరుపుకోవాలని కోరుకుందాం.

– సత్యగోపాల్, హైదరాబాద్



### ఆర్డినెన్స్ కాపీని చింపిపారేసినా...

యూపీఏ-1 పాలనా కాలంలో సమర్థ రైల్వేమంత్రిగా పేరు తెచ్చుకున్న బిహార్ బడా నేత, ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ పార్లమెంటు సభ్యత్వం కాపాడే లక్ష్యంతోనే నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో 2013 సెప్టెంబర్లో జారీ చేయించారనే ప్రచారం జరిగిన ఆర్డినెన్స్ మన్మోహన్ చివరి హయాంలో పెద్ద దుమారం సృష్టించింది. చట్టసభల సభ్యులైన రాజకీయనాయకులు క్రిమినల్ కేసుల్లో ట్రయల్ కోర్టులో దోషులుగా (రెండేళ్లకు పైగా జైలు శిక్షతో) తేలిన వెంటనే వారి సభ్యత్వం దానంతట అదే రద్దవకుండా నివారించే ఆర్డినెన్స్ ఇది. అది అప్పటికి పార్లమెంటు ఆమోదం పొందలేదు. దేశవ్యాప్తంగా దీనిపై విమర్శలు వెల్లువెత్తగా రాహుల్ గాంధీ చాలా తెలివిగా వ్యవహరించిన తీరు మన్మోహన్ మనస్సును చివుక్కుమనేలా చేసింది.





## ప్రజా క్షేత్రంలో రెజ్లర్ల పోటీ: వినేశ్ ఫొగాట్, కవిత దలాల్

భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, కవిత దలాల్. వీరిద్దరు గతంలో ఒకరికోసం ఒకరు నిలబడ్డారు. కానీ ఇప్పుడు ప్రత్యర్థుల్లా తలబడుతున్నారు. అయితే అది మ్యాట్‌పై కాదు ప్రజా క్షేత్రంలో. హర్యానాలోని జింద్ జిల్లాలోని జులానా నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపడుతున్నారు. కాంగ్రెస్ నుంచి వినేశ్, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి కవిత పోటీ చేస్తున్నారు. గతంలో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ సింగ్‌కు వ్యతిరేకంగా వినేశ్ ఫొగాట్, కవిత దలాల్ కలిసి జంతర్ మంతర్ వద్ద పోరాడారు. వినేశ్ పక్కన కూర్చొని కవిత పూర్తి మద్దతు ఇచ్చింది. కానీ ఇప్పుడు ఎన్నికల్లో ఇద్దరూ పోటీపడుతున్నారు. అయితే దీని గురించి ప్రముఖ జాతీయ మీడియాతో వారిద్దరు మాట్లాడారు. ఓ మహిళగా నేను వినేశ్ ఫొగాట్‌కు మద్దతు ఇస్తానని, ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతానని అందరికి తెలుసు. కానీ ఆ గొడవను వినేశ్ ఫొగాట్, కాంగ్రెస్ రాజకీయం చేశారు. రెజ్లింగ్ రాజకీయంగా మార్చి ఎన్నికలు గెలవాలని చూస్తున్నారు. జులానా ప్రజలు దీన్ని తప్పక గమనిస్తున్నారని, నేను విజయం సాధిస్తానని తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, బీజేపీ కాని ఇక్కడ ప్రజలకు ఏమీ చేయలేదు. కానీ మేం చేస్తాం. ఇక ఓ మహిళగా వినేశ్‌కు మద్దతు ఇస్తా, అలాగే నేను పోరాడి ఆమెను ఓడిస్తా"- కవిత దలాల్ నేను పోటీకి ఎప్పుడూ సిద్ధమే. రెజ్లింగ్‌లో పోటీకి రాకుండా ఎవరినైనా ఆపగలమా? ఇప్పుడు ఆమెను రమ్మందాం. జంతర్ మంతర్ వద్ద ఆమె నాతో కలిసి ఉంది. కానీ ఆమెతో ఇక్కడ పోటీకి సిద్ధంగా ఉన్నాను. ఇక నేను ఐశ్వర్య రాయ్‌ను ఏం కాదు. నా పనిని నేను ఎంచుకున్నాను. నా పనితనం ఫలితాన్ని చూపుతుంది - వినేశ్ ఫొగాట్ జులాన్ నియోజకవర్గంలో జాట్ వర్గం ఎక్కువగా ఉంటుంది.



## ధోనీ విషయంలో సీఎస్‌కే సంచలన నిర్ణయం

### రిటైన్ లిస్ట్ రెడీ!

ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ పాలసీని బీసీసీఐ ఖరారు చేసింది. ఓ ఫ్రాంచైజీ గరిష్టంగా అయిదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చని తెలుస్తోంది. ఆర్‌టీఎమ్ కార్డ్ నిబంధనను ఈసారి కూడా తిరస్కరించిందని సమాచారం. మరికొన్ని గంటల్లో దీనిపై అధికారిక ప్రకటన విడుదల కానుంది. అయితే రూల్స్ దాదాపుగా ఖరారు కావడంతో ఫ్రాంచైజీలు తమ వ్యూహాలకు పదునుపెట్టి చర్యలను వేగవంతం చేస్తున్నాయి. రిటైన్ ప్లేయర్ల జాబితాను ఖరారు చేస్తున్నాయి. అయిదు సార్లు విజేతగా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ తమ లిస్ట్‌ను రెడీ చేసినట్లు తెలుస్తోంది. ఓ ప్రముఖ జాతీయ మీడియా ప్రకారం.. మహేంద్ర సింగ్ ధోనీ విషయంలో సీఎస్కేకు ఇంకా స్పష్టత రాలేదు. ఐపీఎల్ 2025కు తాను అందుబాటులో ఉంటాడా లేదా అనే విషయంపై ధోనీ ఫ్రాంచైజీకి ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. అయితే మరోవైపు సీఎస్కే.. ధోనీ వచ్చే సీజన్‌కు అందుబాటులో ఉన్నా లేకపోయినా తన ప్రణాళికలు మొదలుపెట్టింది. చెపాక్ మైదానానికి సరిపోయే, ప్లేయింగ్ 11లో ఉంటూ సత్తాచాటే వికెట్ కీపర్ కోసం అన్వేషిస్తోంది. రిటైన్ లిస్ట్‌లో ధోనీ కోసం ఓ స్థానాన్ని ఉంచుతూ మరో వికెట్ కీపర్‌ను సిద్ధం చేస్తోంది. రిటైర్మెంట్ ప్రకటించి అయిదేళ్లు పూర్తవ్వడంతో ధోనీని తక్కువ మొత్తానికి రిటైన్ చేసుకోవచ్చని సీఎస్కే భావిస్తోంది. అయితే గరిష్టంగా మరో సీజన్ మాత్రమే ఆడే ధోనీ కోసం ఓ స్లాట్‌ను భర్తీ చేయడం జట్టుపై ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో వేలంలో జట్టును బలంగా నిర్మించుకోవాలని సీఎస్కే భావిస్తోంది. రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, మతీష పతిరనాలను రిటైన్ చేసుకోవాలని నిర్ణయించుకుంది. కనీస ధర రూ.20 లక్షలతో సొంతం చేసుకున్న పతిరనాతో ఇప్పటికే రిటెన్షన్ గురించి ఒప్పందం కుదుర్చుకుంది.

మిగిలిన ఏకైక స్థానంలో వికెట్ కీపర్ అయిన డెవాన్ కాన్వేను తీసుకోవాలని సీఎస్కే భావిస్తోంది. గాయం కారణంగా గత సీజన్‌కు దూరమైన కాన్వేకు.. ఐపీఎల్‌లో ఓపెనర్‌గా మెరుగైన రికార్డు ఉంది. అయితే ఆల్‌రౌండర్లు రచిన్ రవీంద్ర, శివమ్ దూబెలను కూడా జట్టులో కొనసాగించాలని సీఎస్కే ఆలోచిస్తోంది. ధోనీ విషయంలో స్పష్టత వచ్చిన తర్వాత రవీంద్ర, శివమ్ దూబె గురించి ఓ నిర్ణయానికి రానుంది. ధోనీ గత సీజన్‌లో 73 బంతుల్లో 161 పరుగులు చేశాడు. డెత్ ఓవర్లలో మాత్రమే బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీ తన ఐపీఎల్ కెరీర్‌లో బెస్ట్ స్ట్రైక్‌రేటు 220.55తో ముగించాడు. సీఎస్కే రిటైన్ లిస్ట్ (అంచనా): రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, మతీష పతిరనా, డెవాన్ కాన్వే, ఎంఎస్ ధోనీ.

## గంభీర్ మాస్టర్ ప్లాన్



### ● కేఎల్ రాహుల్‌కు స్పెషల్ ట్రైనింగ్

భారత్-బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టుకు రంగం సిద్ధమైంది. కాన్పూర్ వేదికగా రేపటి నుంచి చివరి టెస్టు ప్రారంభం కానుంది. చెపాక్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ 280 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. అదే జోరును కాన్పూర్ టెస్టులోనూ ప్రదర్శించి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని టీమిండియా పట్టుదలతో సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో భారత ఆటగాళ్లు కఠోర సాధన చేస్తున్నారు. నెట్స్‌లో చెమటోడుస్తున్నారు. అయితే కేఎల్ రాహుల్‌కు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రత్యేక శిక్షణ ఇచ్చాడు. తొలి టెస్టులో రాహుల్ 16, 22 (నాటౌట్) పరుగులు చేశాడు. అయితే మొదటి ఇన్నింగ్స్‌లో రాహుల్ స్పిన్ బౌలింగ్‌లో సునాయసంగా వికెట్ సమర్పించుకున్నాడు. మెహది హసన్ మిరాజ్ వేసిన బంతిని సరిగ్గా డిఫెన్స్ చేయడంలో విఫలమై షార్ట్ లెగ్‌లో ఉన్న జకీర్ హసన్‌కు రాహుల్ చిక్కాడు. దీంతో రాహుల్ స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంపై దృష్టి సారించాడు. అయితే నెట్స్‌లో రాహుల్‌ను చూసి గంభీర్ వెంటనే అక్కడకు చేరుకున్నాడు. స్పిన్‌లో తన కాళ్లను మరింత మెరుగ్గా ఉపయోగించాలని రాహుల్‌కు గంభీర్ సూచించాడు. ఆ తర్వాత రాహుల్ క్రీజును వదిలి బయటకు వచ్చి భారీ షాట్లు ఆడాడు. ఆ తర్వాత రాహుల్‌ను తన మణికట్టును ఉపయోగించి సింగిల్స్‌కు షాట్లు ఆడమని చెప్పాడు. దానికి తగ్గట్లుగా రాహుల్ మెరుగ్గా శిక్షణ పూర్తిచేశాడు. లక్నో సూపర్ జెయింట్స్‌లో కెప్టెన్‌గా రాహుల్, మెంటార్ గంభీర్ కలిసి పనిచేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య స్నేహబంధం బలంగా మారింది. ఇటీవల తొలి టెస్టు తుదిజట్టు ఎంపిక గురించి మాట్లాడుతూ రాహుల్ సామర్థ్యంపై గంభీర్ ప్రత్యేకంగా మాట్లాడాడు. రాహుల్‌కు గొప్ప నైపుణ్యం ఉందని, అలాంటి ప్లేయర్ కోసం సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాడు మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ బెంచ్‌పై ఉండాల్సి వస్తుందని గంభీర్ అన్నాడు. కాగా, ఈ సంఘటనలతో కేఎల్ రాహుల్‌పై గంభీర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. రాహుల్‌ను మూడు ఫార్మాట్లలో టీమిండియాలో కీలక ఆటగాడిగా మార్చాలని గంభీర్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాహుల్ వన్డే, టెస్టు జట్టులోనే కొనసాగుతున్నాడు. కాగా, 2014లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన రాహుల్ ఓ దశలో భారత భవిష్యత్ కెప్టెన్‌గా పేరు పొందాడు. ఇప్పుడు గంభీర్ రాకతో రాహుల్ భవిత్యవం మారుతుందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కామిందు మెండిస్ ఆల్‌టైమ్ రికార్డు

● క్రికెట్ చరిత్రలో తొలిసారి!



శ్రీలంక రైజింగ్ స్టార్ కామిందు మెండిస్ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు క్రికెట్ అరంగేట్రంలో వరుసగా ఎనిమిది టెస్టుల్లో 50ం స్కోరు సాధించిన తొలి ఆటగాడిగా చరిత్రకెక్కాడు. గాలె వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఈ ఆల్‌టైమ్ రికార్డు అందుకున్నాడు. అంతకుముందు ఈ రికార్డు పాకిస్థాన్ బ్యాటర్ సౌద్ షకీల్ పేరిట ఉంది. షకీల్ వరుసగా ఏడు టెస్టుల్లో 50ం స్కోరు సాధించాడు. ఈ జాబితాలో కామిందు మెండిస్, షకీల్ తర్వాతి స్థానాల్లో వరుసగా బెర్ట్ సుత్క్లిఫ్ (6), సయిద్ అహ్మద్ (6), బసిల్ బచర్ (6), సునీల్ గవాస్కర్ (6) ఉన్నారు. ఈ ఆటగాళ్లంతా అరంగట్రేం నుంచి టెస్టుల్లో వరుసగా ఆరు సార్లు 50ం స్కోరు సాధించారు. కాగా, దినేశ్ చండిమాల్ (116బీ 208 బంతుల్లో, 16 ఫోర్లు)తో పాటు ఏంజెలో మాథ్యూస్ (78 బ్యాటింగ్‌బీ 166 బంతుల్లో, 6 ఫోర్లు), మెండిస్ (51 బ్యాటింగ్‌బీ 56 బంతుల్లో, 8 ఫోర్లు, 1 సిక్సర్) సత్తాచాటడంతో రెండో టెస్టు తొలి రోజు న్యూజిలాండ్‌పై శ్రీలంక పైచేయి సాధించింది. మొదటి రోజు ఆట ముగిసేసరికి లంక మూడు వికెట్లు కోల్పోయి 306 పరుగులు చేసింది.

అయితే ఆతిథ్య జట్టు లంకకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ పాథుమ్ నిస్సాంక (1బీ 3 బంతుల్లో)ను టిమ్ సౌథి తొలి ఓవర్‌లోనే ఔట్ చేశాడు. అయితే ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన దినేశ్ చండిమాల్.. మరో ఓపెనర్ దిముత్ కరుణరత్నె (46బీ 109 బంతుల్లో, 4 ఫోర్లు)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. వీరిద్దరు రెండో వికెట్‌కు 122 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కురణరత్నె ఔటైనప్పటికీ మాథ్యూస్‌తో కలిసి చండిమాల్ స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు. మూడో వికెట్‌కు 97 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదుచేశాడు. ఈ క్రమంలో శతకం కూడా అందుకున్నాడు. సెంచరీ సాధించిన కాసేపటికే చండిమాల్ పెవిలియన్‌కు చేరాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన మెండిస్ వన్డే తరహాలో బ్యాటింగ్ చేస్తూ అర్ధశతకం సాధించాడు. కామిందు మెండిస్ గత ఎనిమిది టెస్టుల్లో 61 (ఆస్ట్రేలియాపై), 102, 164 (బంగ్లాదేశ్), 92లి (బంగ్లాదేశ్), 113 (ఇంగ్లండ్), 74 (ఇంగ్లండ్), 64 (ఇంగ్లండ్), 114 (న్యూజిలాండ్), 51లి (న్యూజిలాండ్)పై 50ం స్కోరు సాధించాడు.

## రిటైర్మెంట్ ప్రకటించిన షకిబ్ అల్ హసన్



బంగ్లాదేశ్ స్టార్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలుకుతున్నట్లు గురువారం వెల్లడించాడు. భారత్‌తో కాన్పూర్ వేదికగా రేపటి నుంచి రెండో టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షకిబ్ ఈ ప్రకటన చేశాడు. టీ20లతో పాటు వన్డే, టెస్టు ఫార్మాట్ రిటైర్మెంట్ గురించి షకిబ్ కీలక విషయాలు పేర్కొన్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీతో 50 ఓవర్ల ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. ఇక బంగ్లాదేశ్‌లో మీర్‌పూర్ వేదికగా తన ఫైనల్ టెస్టు ఆడాలని భావిస్తున్నట్లు చెప్పాడు. అయితే భద్రతా సమస్యలు తలెత్తితే రేపటి టెస్టు మ్యాచే తన చివరిది కావొచ్చని షకిబ్ పేర్కొన్నాడు. అక్టోబర్ 21 నుంచి స్వదేశంలో దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌ను బంగ్లాదేశ్ ఆడనుంది. అయితే బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. షేక్ హసీనా ప్రభుత్వం రద్దు అవ్వడంతో తన ఎంపీ పదవినీ షకిబ్ కోల్పోయాడు. మరోవైపు షకిబ్‌పై హత్యానేరం కింద కేసు కూడా నమోదైంది. బంగ్లాదేశ్‌లో జరిగిన ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన రుబెల్ అనే యువకుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసులో 28వ నిందితుడిగా షకిబ్ ఉన్నాడు. కాగా, 2007 టీ20 ప్రపంచకప్ నుంచి ఇటీవల జరిగిన 2024 టీ20 వరల్డ్ కప్ వరకు షకిబ్ బంగ్లాదేశ్ తరఫున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు సాధించిన ప్లేయర్‌గా 50 వికెట్లతో రికార్డు నెలకొల్పాడు. "రిటైర్మెంట్ గురించి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు చెప్పాను. చివరి టెస్టు మీర్‌పూర్ వేదికగా ఆడాలని ఉందని తెలిపాను. బోర్డు దీనికి అంగీకరించింది. టెస్టు నిర్వహించడానికి వాళ్లు ప్రయత్నిస్తున్నారు. అయితే అది సాధ్యంకాకపోతే కాన్పూర్ వేదికగా భారత్‌తో జరిగే టెస్టే ఆఖరిది" అని షకిబ్ పేర్కొన్నాడు.

## రోహిత్ గొప్ప కెప్టెన్

ఇటీవల దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా స్టార్ ఓపెనర్ శిఖర్ ధావన్ ఆసక్తికర విషయాలు పేర్కొన్నాడు. ఆటకు వీడ్కోలు పలకడానికి గల కారణాలు వివరించాడు. టీమిండియాలో తిరిగి స్థానం దక్కించుకోవడం కోసం దేశవాళీ క్రికెట్‌లో ఆడే ప్రేరణ లేకపోవడంతో రిటైర్మెంట్ తీసుకున్నానని తెలిపాడు. అంతేగాక గత కొన్నేళ్లు తక్కువగా క్రికెట్ ఆడానని, దీంతో అంతగా ఫామ్‌లో కూడా లేనని ధావన్ అన్నాడు. ఈ నేపథ్యంలో ఆటకు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. "దేశవాళీ క్రికెట్ ఆడాలనుకోలేదు. 18 ఏళ్ల నుంచి ఆడటం ప్రారంభించాను. అయితే ఇప్పుడు అందులో ఆడాలనే ఉత్తేజం నాలో లేదు. గత రెండేళ్లను తిరిగి చూస్తే.. నేను పెద్దగా అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. ఐపీఎల్ మాత్రమే ఆడాను. మొత్తంగా తక్కువ క్రికెట్ ఆడాను. ఇక క్రికెట్ చాలు అనిపించింది. విరామం తీసుకోవాలనిపించింది. నేను ఎక్కువగా క్రికెట్ కూడా ఆడలేదు. దీంతో టచ్ కూడా క్రమంగా కోల్పోతున్నాను. ఐపీఎల్ కోసం రెండు, మూడు నెలలు కష్టపడినట్లుగా ఆటను కొనసాగించడం సాధ్యం కాదనిపించింది. అందుకే రిటైర్మెంట్ తీసుకున్నాను. కెరీర్‌లో సాధించిన దాని పట్ల సంతృప్తితో ఉన్నా, సంతోషంగా ఉన్నా. ప్రపంచకప్ గెలిస్తే బాగుండేది" అని ధావన్ పేర్కొన్నాడు. 38 ఏళ్ల ధావన్ 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20లు ఆడాడు.



## ఆ హీరోయిన్‌తో డేటింగ్ చేశా

### ఆస్ట్రేలియాలో ఆ రాత్రి : యువరాజ్ సింగ్

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఓ పోడ్‌కాస్ట్‌లో పాల్గొన్న యువీ తన వ్యక్తిగత కబుర్లు చెప్పాడు. తాను ఓ హీరోయిన్‌తో డేటింగ్ చేశానని తెలిపాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నప్పుడు ఆ నటితో జరిగిన సంఘటనను సిక్సర్ల వీరుడు వివరించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2007/08 కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన దాని గురించి మాట్లాడాడు. "ఓ హీరోయితో డేటింగ్ చేశాను. ఆమె పేరు చెప్పను. కానీ అప్పుడు ఆమె గొప్ప నటి, అనుభవం ఉన్న యాక్టర్. అయితే ఆమె షూటింగ్ కోసం అడిలైడ్‌కు వచ్చింది. నన్ను కలవొద్దని ఆమెకు చెప్పాను. ఆటపై ఫోకస్ చేయాలనే ఉద్దేశంతో అలా అన్నాను. కానీ ఆమె కాన్‌బెర్రా వరకు నన్ను ఫాలో అయ్యింది. రెండు టెస్టుల్లో నేను పెద్దగా పరుగులు చేయలేదు. దీంతో ఇక్కడ ఏం చేస్తున్నావ్? అన్నట్లుగా అడిగాను. ఆమె 'నీతో సమయం గడపాలని వచ్చా' అని బదులిచ్చింది. ఆ తర్వాత ఆ రోజు రాత్రి ఆమెను కలిశాను. ఇద్దరం కబుర్లు చెప్పుకున్నాం. కెరీర్‌పై దృష్టిసారించాలని ఆమెతో చెప్పాను. ఆ తర్వాత కాన్‌బెర్రా నుంచి అడిలైడ్‌కు బయలుదేరడానికి సిద్ధమయ్యాం. తాను నా సూట్‌కేస్ ప్యాక్ చేసింది. అయితే ఆమె నా షూ కూడా అందులోనే సర్దింది. నేను ఎలా వెళ్లాలని అడిగితే తన పింక్ స్లిప్పర్లు ఇచ్చింది. ఎయిర్‌పోర్ట్ వరకు వాటితోనే ప్రయాణించా. నా బ్యాగ్‌తో వాటిని కవర్ చేయడానికి ట్రై చేశా. అయినా కొందరు చూసి నవ్వారు" అని యువరాజ్ సింగ్ పేర్కొన్నాడు. అప్పట్లో దీపిక పడుకోణెతో యువరాజ్ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. కాగా, 2007 టీ20 ప్రపంచకప్, 2007 వన్డే వరల్డ్ కప్ భారత్ గెలవడంతో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. టీమిండియా తరఫున యువీ 40 టెస్టులు, 304 వన్డేలు, 58 టీ20లు ఆడాడు.

## సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తల్ని ఎందుకు ప్రచారం చేస్తున్నారు?




### ● ఆర్సీబీలోకి పంత్‌ను వద్దని చెప్పిన కోహ్లి!
### ● రిషభ్ ఘాటు రిప్లై

ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ పాలసీని బీసీసీఐ ఖరారు చేసింది. ఓ ఫ్రాంచైజీ గరిష్టంగా అయిదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చని తెలుస్తోంది. ఆర్‌టీఎమ్ కార్డ్ నిబంధనను ఈసారి కూడా తిరస్కరించిందని సమాచారం. మరికొన్ని గంటల్లో దీనిపై అధికారిక ప్రకటన విడుదల కానుంది. అయితే రూల్స్ దాదాపుగా ఖరారు కావడంతో ఆటగాళ్ల బదిలీలు, రిటెన్షన్ గురించి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కొందరు వాస్తవానికి సంబంధం లేకుండా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో తనపై వచ్చిన వదంతుల గురించి ఢిల్లీ క్యాపిటల్స్ రిషభ్ పంత్ ఘాటుగా స్పందించాడు. అసలేం జరిగిందంటే.. తన మేనేజర్ ద్వారా ఈ వారం ప్రారంభంలో ఆర్సీబీని పంత్ సంప్రదించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో కెప్టెన్సీ స్థానం ఖాళీగా ఉండటంతో దాని కోసం ప్రయత్నించాడు. కానీ ఆర్సీబీ మేనేజ్మెంట్ అతన్ని తిరస్కరించింది. ఆర్సీబీలోకి పంత్ రావడాన్ని విరాట్ కోహ్లి వ్యతిరేకించాడు. భారత జట్టులో, ఢిల్లీ క్యాపిటల్స్‌లో తన రాజకీయ వ్యూహాలను చూసి కోహ్లి వద్దన్నాడు- ఆర్సీబీ వర్గాల సమాచారం" అని ఓ ట్విటర్ యూజర్ ట్వీట్ చేశాడు. దీనికి రిషభ్ పంత్ ఘాటుగా సమాధానమిచ్చాడు. "ఇది ఫేక్ న్యూస్. సోషల్ మీడియా వేదికగా ఎందుకు తప్పుడు వార్తల్ని ప్రచారం చేస్తున్నారు? కాస్త సెన్సిబుల్‌గా ఉండండి. ఇది బాగోలేదు. ఎలాంటి కారణం లేకుండా అభద్రత వాతావరణాన్ని సృష్టించవద్దు.

ఇలాంటివి ప్రచారం జరగడం ఇదేం ప్రథమం కాదు, అలా అని చివరిసారి కూడా కాదు. కానీ నేను చెప్పాలనుకుంటున్నాను. సంబంధిత వర్గాల సమాచారాన్ని మరోసారి చెక్ చేయండి "రోజురోజుకు ఇది మరింత దిగజారుతోంది. ఇక మిగిలింది మీ చేతుల్లో ఉంది. ఇది కేవలం మీకు మాత్రమే చెప్పట్లేదు. మీ తరహాలోనే తప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్న అందరికి చెబుతున్నాను" అని రిషభ్ పంత్ రిప్లై ఇచ్చాడు. అయితే దీనికి సదరు ట్విటర్ యూజర్ స్పందిస్తూ.. పంత్ పంజాబ్ కింగ్స్‌కు వెళ్తున్నాడని ఓ పెద్ద జర్నలిస్ట్ పోడ్‌కాస్ట్‌లో చెప్పారు, మీరు ఆయనకు కూడా ఓ రోజు బదులివ్వండి అంటూ రిప్లై ఇచ్చాడు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి
# 25 లక్షల విరాళం



ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇటీవల భారీ వర్షాల వల్ల వరదలు రావడం జరిగింది. ముఖ్యంగా విజయవాడలోని బుడమేరు పొంగడంతో భారీ నష్టం వాటిల్లింది. అయితే వరద బాధితుల సహాయార్థం ఇప్పటికే ఎందరో సినీ మరియు ఇతర రంగాల ప్రముఖులు అండగా నిలిచారు. ఇప్పుడు ఎఫ్ ఎన్ సి సి తరపున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని కలిసి 25 లక్షల విరాళాన్ని ప్రెసిడెంట్ జి ఆదిశేషగిరిరావు, సెక్రెటరీ మోహన్ ముళ్ళపూడి, జాయింట్ సెక్రటరీ పెద్దిరాజు అందజేశారు. ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరిరావు, మాట్లాడుతూ... ప్రకృతి విపత్తులు సంభవించినా ప్రతిసారి ఎఫ్ ఎన్ సి సి క్లబ్ సహాయ కార్యక్రమాలలో ముందు వుంటుంది అని తెలియ చేసారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మోహన్ ముళ్ళపూడి మాట్లాడుతూ : ఆంధ్రప్రదేశ్‌లోగాని తెలంగాణలోగాని ఎలాంటి విపత్తు వచ్చినా ఎఫ్. ఎన్. సి. సి. తరపున సహాయం గతంలో చేసాం ఇప్పుడు, ఎప్పుడు చేయడానికి ముందుంటాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుని కలిసి 25 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డిని కలిసి 25 లక్షలు విరాళం ఇవ్వడం జరిగింది.

# 'పొట్టేల్' ఫెరోషియస్ పోస్టర్



యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోతూ?రి డైరెక్ట్ చేస్తున్న'పొట్టేల్' రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్ హానెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఈ చిత్రంలో అజయ్ ఇంపార్టెంట్, పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. అజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ అతనిని ఫెరోషియస్ అవతార్‌లో చూపిస్తూ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. షర్టు, లుంగీ ధరించి జీపుపై కూర్చొని పవర్ ఫుల్‌గా కనిపించారు అజయ్. అతని సాల్ట్ అండ్ పెప్పర్ లుక్, ఇంటెన్స్ లుక్స్ క్యారెక్టర్ ఎగ్రెసన్‌ని ప్రజెంట్ చేస్తున్నాయి. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ సినిమా దసరా కానుకగా విడుదల కానుంది. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఆకట్టుకునే పోస్టర్‌లు, సూపర్ హిట్ పాటలు, టీజర్‌తో స్ట్రాంగ్ బజ్‌ని సృష్టించింది. చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్.

# "గ్యాంగ్ స్టర్" రిలీజ్ పోస్టర్



చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహా సమర్పణలో చంద్రశేఖర్ రాథోడ్ దర్శకత్వం వహిస్తున్న గ్యాంగ్ స్టర్ సినిమా అక్టోబర్ 25న గ్రాండ్‌గా ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర విడుదల తేదీ పోస్టర్‌ని సాయిమాధవ్‌బుర్ర విడుదల చేశారు. నటుడు అభినవ్ జనక్ మాట్లాడుతూ – రెండు గ్యాంగ్స్ మధ్య వార్ ను మా డైరెక్టర్ చంద్రశేఖర్ ఆకట్టుకునేలా డిజైన్ చేశాడు. ప్రతి సీన్ రిచ్‌గా ఉంటుంది.




# 'గేమ్ చేంజర్'లో సెకండ్ సాంగ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటికే విడుదలైన 'జరగండి జరగండి..' సాంగ్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు సెకండ్ సాంగ్‌గా 'రా మచ్చా మచ్చా..' రాకకు రంగం సిద్ధమైంది. లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలతో ప్రేక్షకులను సంభ్ర మాశ్చర్యాలకు గురిచేసే స్టార్ డైరెక్టర్ శంకర్.. తనదైన స్టైల్లో గేమ్ చేంజర్ సెకండ్ సాంగ్‌ను చిత్రీకరించారు. మ్యూజికల్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో రూపొందిన 'రా మచ్చా మచ్చా..' సాంగ్ ప్రోమోను సెప్టెంబర్ 28న రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 30న పాట రిలీజ్ అవుతుంది. ఇండియన్ సినీ హిస్టరీలో నెవ్వర్ బిఫోర్ అనేలా ఎన్నో గొప్ప సినిమాలు, పాటలను చిత్రీకరించిన స్టార్ డైరెక్టర్ శంకర్ మరోసారి తన మార్క్‌ను గేమ్ చేంజర్‌లో సెకండ్ సాంగ్ చిత్రీకరణలో చూపించబోతున్నారు. ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, జార?ండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు.. ఇందులో భాగమవటం విశేషం. ఈ సాంగ్ చిత్రీకరణకు సంబంధించిన విశేషాల గురించి డైరెక్టర్ శంకర్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ప్రత్యేకంగా మాట్లాడారు. స్టార్ డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ "గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌తో కలిసి గేమ్ చేంజర్ సినిమాకు వర్క్ చేయటం హ్యాపీగా ఉంది. నేను రామ్ చరణ్ కోసం ఓ ఇంట్రడక్షన్ సాంగ్ కావాలని తమన్‌ను అడిగాను. డిఫరెంట్‌గా చేద్దామని ఇద్దరం అనుకున్నాం. చాలా సేపు డిస్కషన్ చేసుకున్నాం. ఒకరి సలహాలను ఒకరు విన్నాం.

# "తల్లి మనసు"
## షూటింగ్ పూర్తి



రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం "తల్లి మనసు". ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రమిది. .పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దీని ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, "సన్నివేశాలకు అనుగుణంగా హైదరాబాద్ లోని వివిధ లొకేషన్స్ లో టాకీ, క్లైమాక్స్, పాటలతో సహా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తి చేశాం. సినిమా ప్రారంభోత్సవం రోజున ఏదైతే సింగిల్ షెడ్యూల్‌లో ఈ చిత్రం చిత్రీకరణను పూర్తి చేస్తామని చెప్పామో...అందుకు తగ్గట్టు సింగిల్ షెడ్యూల్లో షూటింగ్ పూర్తి చేశాం..మంచి కథ, కథనాలు ఈ చిత్రానికి ప్రధాన బలమైతే, అందుకు సరిపోయే ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు మరో బలం. మనసును కట్టి పడేసే అద్భుత చిత్రంగా దీనిని మలిచాం. మా నాన్నగారి పర్యవేక్షణలో దర్శకుడు అద్భుతంగా సినిమాను తీశారు. మేము అనుకున్నట్లే చాలా బాగా వచ్చింది. తొలి ప్రయత్నం లోనే ఒక మంచి సినిమా తీసినందుకు ఆనందంగా ఉంది. షూటింగ్ సకాలంలో పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి" అని చెప్పారు.

## అక్టోబర్ 4న 'మిస్టర్ సెలెబ్రిటీ'





ప్రస్తుతం కొత్త కాన్సెప్టులనే ఆడియెన్స్ ఎక్కువ ఆదరిస్తున్నారు. నవ తరం తీస్తున్న చిత్రాలకు తెలుగు ఆడియెన్స్ ఫిదా అవుతున్నారు. ఈ క్రమంలోనే సుదర్శన్ పరుచూరి 'మిస్టర్ సెలెబ్రిటీ' అనే చిత్రంతో హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్. పాండు రంగారావు నిర్మాతలుగా రాబోతోన్న ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఇది వరకు మిస్టర్ సెలెబ్రిటీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను పరుచూరి గోపాలకృష్ణ రిలీజ్ చేశారు. అక్టోబర్ 4న ఈ చిత్రం రానుందని ప్రకటించారు. అనంతరం పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. 'మా మనవడు పరుచూరి సుదర్శన్ నటించిన మిస్టర్ సెలెబ్రిటీ అక్టోబర్ 4న రాబోతోంది. మమ్మల్ని ఆదరించినట్టుగానే మా మనవడ్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నాను. కొత్త దర్శకుడైనా కూడా సినిమాను బాగా తీశారు. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అక్టోబర్ 4న తప్పకుండా మిస్టర్ సెలెబ్రిటీ సినిమాను చూడండి' అని కోరారు..

## వాయిదా పడిన
# 'రోటి కపడా రొమాన్స్'

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 4న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకరావాలని అనుకున్నారు. అయితే అనివార్య కారణాల వల్ల ఈ చిత్రం విడుదల వాయిదా పడింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. కొన్ని అనివార్య కారణాల వల్ల చిత్ర విడుదలను వాయిదా వేశాం. కొత్త విడుదల తేదిని త్వరలోనే ప్రకటిస్తాం' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఎదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే వుద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం అన్నారు.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044